




ESTD: 1999
www.voodayam.com

# వుదయం

ఖమ్మం | 22-04-2026 బుధవారం | సంపుటి : 13 | సంచిక : 282 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on






# సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్

**భూమి హక్కులకు శాశ్వత భరోసా మంత్రి పొంగులేటి**

**కూసుమంచిలో రెవెన్యూ రివొల్యూషన్**

## సర్వే(ఎల్.పి.ఎం), భూధార్ నెంబర్ల కేటాయింపు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్21 (వుదయం ప్రతినిధి) :** రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని ఆ భూమిపై హక్కు స్పష్టంగా ఉన్నప్పుడే అతని జీవితం భద్రంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ హక్కును సర్వే మ్యాప్‌తో, భూధార్ నెంబర్‌తో శాశ్వతంగా నిర్ధారించినపుడే రైతుకు ధైర్యం, కుటుంబానికి భరోసా, భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను సమూలంగా బలోపేతం చేస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి రూపొందించినఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి నారాయణపేట జిల్లా కొస్గి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధనను భూభారతి చట్టంలో పొందుపరిచామని చెప్పారు. అదే విధంగా ఎవరైనా స్వచ్ఛందంగా వారి ఆస్తులకు సంబంధించిన సర్వే సర్టిఫికేట్ కు కూడా దరఖాస్తు చేసుకొని ధృవీకరించుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కుసుమంచి మండలంలో



సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ చేసి చారిత్రాత్మకమైన అడుగు వేశామని అన్నారు. సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కుసుమంచి మండలంలోని గట్టు సింగారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 156/ఇ/1 లోగల ఒక ఎకరా నాలుగు గుంటల భూమిని నేలకొండపల్లి మండలం ముత్తాపురం గ్రామానికి చెందిన చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయిస్తున్న సందర్భంగా తన భూమి హద్దులతో కూడిన మ్యాప్ ను జతచేసి కూసుమంచి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. దీనికి సంబంధించి (భూకమత పటము1, భూధార్ నెంబర్ 795GCHDCUPJ7H0) ను తహశీల్దార్ కేటాయించారు. ఇదే విధానాన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు. ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నెంబర్ కేటాయించడం ద్వారా యాజమాన్యంపై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా చేస్తోందని భూభారతి పోర్టల్ ద్వారా ఈ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సర్వే విషయంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి అధునాతన రోవర్లను వినియోగిస్తూ కచ్చితత్వంతో సర్వే పూర్తిచేయిస్తున్నామని తెలిపారు.

# డిఎంకె కూటమిదే విజయం

- ఆత్మగౌరవానికి తమిళ ప్రజల మద్దతు
- తెలంగాణలో హామీలన్నీ అమలు చేశాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**తమిళనాడు :** తమిళనాడులో డిఎంకె – కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రావడం ఖాయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి పరిశీలకుడు, మాజీ ఎంపీ మధు యాష్కీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాణిపేట జిల్లా షోలింగర్ నియోజకవర్గంలోనీ కారిక్కల్ , వీరనట్టూర్, అరియూర్, అయిపేడు ప్రాంతాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తమిళ ప్రజలు అభివృద్ధి, లోకికవాదానికే ప్రజల పట్టం కడతారని చెప్పారు. ఆత్మగౌరవానికి తమిళ ప్రజల మద్దతు చెబుతారని ఆకాంక్షించారు. ఎం.కె. స్టాలిన్ నాయకత్వంలోని ప్రభుత్వం భారీ మెజారిటీతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకోబోతోందని భట్టి విక్రమార్క చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. గృహ జ్యోతిలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోనీ



ప్రజా ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. అనుమానం ఉంటే ఎవరైనా వచ్చి పరిశీలించవచ్చని తెలిపారు.రైతు భరోసా కింద రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు వివరించారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు రాజకీయాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తాయని కొనియాడారు. తమిళనాడు అంటే కేవలం ఒక రాష్ట్రం కాదు, అదొక గొప్ప సిద్ధాంతం. పెరియార్, అన్నాదురై, కరుణానిధి వంటి మహనీయులు ఇక్కడ సామాజిక న్యాయానికి బలమైన పునాదులు వేశారని ఆయన పేర్కొన్నారు. లౌకికవాదాన్ని కాపాడటంలో తమిళ ప్రజలు ఎప్పుడూ ముందుంటారని ఆయన ప్రశంసించారు. ఢిల్లీ పీఠంపై ఉన్న పాలకులు తమిళ సంస్కృతిని, భాషను, హక్కులను అణచివేయాలని చూస్తున్నారని భట్టి విమర్శించారు. ఇలాంటి శక్తులను ఎదుర్కోవాలంటే సెక్యులర్ శక్తుల ఐక్యత అనివార్యమని, అందుకే స్టాలిన్ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు.

**విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ఓటు**

రాహుల్ గాంధీ అందిస్తున్న ప్రేమ సందేశం, స్టాలిన్ చేపట్టిన

మిగతా 2లో..

# మోడీ ఉగ్రవాది అని నేను ఎప్పుడూ అనలేదు

**ఆయన పార్టీలను ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాడన్నదే నా ఉద్దేశం**





**ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది.

అన్నాడీఎంకేభాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఆయనకు, భాజపాకు సమానత్వంపై విశ్వాసం లేదన్నారు. కాంగ్రెస్‌డీఎంకే నేతృత్వంలోని కూటమిని మళ్లీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

# ప్రభుత్వ బొగ్గు సంస్థలూ పోటీలో ఉండాలి

- సింగరేణి ఖర్చు తగ్గించుకొని నాణ్యత పెంచుకోవాలి
- బొగ్గుగనుల పనితీరు సమీక్ష్యలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** ఇంధన రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని సూచించారు. మంగళవారం న్యూ ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్చేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్న ఆయన తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి పైనా సమీక్షించారు.నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని సూచించారు. కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.



హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూమి అందుబాటులో లేనందున, సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లుఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి గారిని జూబ్లీ హిల్స్ నివాసం లో మర్యాదపూర్వకం గా కలిసిన తెలంగాణ&ఆంధ్రప్రదేశ్ ఇన్ కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్ బట్టిని,ఇతర ఉన్నతాధికారులు.

# ఎవరేమిటో తేలిపోయింది

- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారం
- జగిత్యాలలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి మాట్లాడారు
- నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యం లేదు : మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ కోసం తపించే కేసీఆర్, చిల్లర మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి గురించి రాష్ట్రంలో అందరికీ తెలిసిపోయింది మాజీ మంత్రి

మిగతా 2లో..

# రాష్ట్ర ఏర్పాటుపై అనవసర ద్వేషాలు

- తెలుగువారి మధ్య స్పర్థలు రగిలించనీయొద్దు
- ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర విభజనపై వివాదాస్పద, అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కూటమి నేతలను అడ్డుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కోరారు. తెలంగాణ ఏర్పాటుపై అనవసర ద్వేషాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదని ఇది మీకు తెలియంది కాదన్నారు. ఏపీలో మీ భాగస్వామ్య పక్షాలైన బీజేపీ నాయకులొకవైపు, జనసేన అధినేతతో పాటు మరోవైపు టీడీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సముచితంగా లేవన్నారు. రాష్ట్ర విభజన ఏదో అనుచితంగా జరిగినట్టు, అసమంజసంగా తెలంగాణ ఏర్పడినట్టు చేస్తున్న అసందర్భపు వ్యాఖ్యలు తెలుగువారి మధ్య అనవసరమైన స్పర్థలు, వైషమ్యాలు, ద్వేషాలు రగిలించేవిగా ఉంటున్నాయన్నారు.

మిగతా 2లో..








# పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అప్పులతో బంగారు తెలంగాణ సాధ్యమా?

- గత పాలనలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల అవినీతి జరిగింది : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):** రాష్ట్రాన్ని ఒకేసారి బంగారు తెలంగాణ చేస్తామని కాంగ్రెస్ ఎప్పుడూ చెప్పలేదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. పదేళ్లలో అప్పులు చేసి వెళ్లి ఒకేసారి బంగారం చేయాలంటే సాధ్యమేనా అని ప్రశ్నించారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో పదేళ్లలో ఒక్క

మిగతా 2లో..

# వెయ్యేండ్లయినా బీఆర్ఎస్ మారదు

- జీవన్ రెడ్డి తెలంగాణకు పచ్చి వ్యతిరేకి
- కేంద్రాన్ని బీఆర్ఎస్ పల్లెత్తు మాట అనలే
- గుంటనక్కతో గుంపు మేస్త్రీ డీల్ మాట్లాడుతున్నడు : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** వెయ్యి ఏండ్లు అయినా బీఆర్ఎస్ పార్టీ మారదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్

మిగతా 2లో..

# రాష్ట్రఏర్పాటుపై అనవసర ద్వేషాలు

మొదటి పేజీ తరువాయి..

ఇది ఎవరికీ మంచిది కాదన్న పొన్నం.. ఏపీలో సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్న కూటమి పెద్దగా మీరు చొరవ తీసుకొని మీ భాగస్వామ్య పక్షాలైన పార్టీ నేతల వ్యాఖ్యల విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. అందులో కీలక అంశాలు ప్రస్తావించారు. ఉమ్మడి ఏపీ సీఎంగా మీరు సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని పాలించారని తెలంగాణ ప్రజల ఆర్తి, ఆకాంక్ష మీకు తెలియంది కాదన్నారు. 2000 తొలి దశకమంతా జరిగిన పోరాటాలకు ఉద్యమాలకు మీరు ప్రత్యక్ష సాక్షి అన్నారు. రాష్ట్ర విభజనలో ప్రతి చర్య చట్టబద్ధం, రాజ్యాంగబద్ధం అని లోకసభ, రాజ్యసభ బిల్లు ఆమోదం పొంది రాష్ట్రపతి ఆమోదంతో గెజిట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఇలా అన్ని పక్షాల ఆమోదంతో జరిగిన రాష్ట్ర విభజన అనంతరం ఎవరి పంథాలో వారు అభివృద్ధి మార్గంలో సాగుతున్నాయి. ఇటువంటి సయమలో రాష్ట్ర విభజనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజనను బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ ప్రత్యేక భేటీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై విషం చిమ్మే విధంగా ఉన్నాయని, ఆంధ్ర ప్రగతికి తెలంగాణ దిష్టి తగిలిందంటూ మీ మరో భాగస్వామి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ మనోభావాల్ని కలతకు గురిచేశాయన్నారు. ఇవి తెలుగు వారి మధ్య వైషమ్యాలు పుట్టించేవే! అలా మాట్లాడటం తప్పని మీ మంత్రివర్గ సహచరునికి చెప్పాలన్నారు. వీటన్నింటికి మూలం ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అనుచిత వ్యాఖ్యలే కారణం అనుకుంటున్నానని పొన్నం వ్యాఖ్యానించారు. 'రాష్ట్ర విభజన ద్వారా తల్లిబిడ్డను విడగొట్టార'ని ఒకమారు, 'బిడ్డను సంరక్షించడానికి తల్లిని చంపార'ని మరొక సందర్భంలో ఆయన అనుచితంగా మాట్లాడారన్నారు. 'ఒక ఓటు రెండు రాష్ట్రాల'ని 1997లోనే తీర్మానం చేసిన పార్టీ బీజేపీ అని బహుశా ప్రధాని మోడీకి తెలియదేమో! మీరు రాజకీయాల్లో ఆయనకన్న సీనియర్ కనుక కూటమి భాగస్వామిగా ప్రధాని నరేంద్ర మోడీకి ఈ విషయం చెప్పాలన్నారు. మరే పార్లమెంటు సభ్యుడూ రాష్ట్ర విభజనపై అనుచిత, అసందర్భ, అన్యాయపు మాటలు మాట్లాడకుండా కట్టడి చేయడంతో పాటు తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై మాట్లాడిన మాటలు లోక్ సభ రికార్డులనుండి తొలగించేలా లోక్‌సభ స్పీకర్‌కు మీరు లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు. రెండు రాష్ట్రాలుగా ఉన్నా తెలుగువారందరం ఐక్యంగా, సామరస్యంతో, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగటం నేటి తక్షణ అవసరం అని ఇందుకు మీ సంపూర్ణ సహకారం కావాలన్నారు.

# ఎవరేమిటో తేలిపోయింది

మొదటి పేజీ తరువాయి..

హరీశ్ రావు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగిత్యాల సభలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి అత్యంత హుందాగా మాట్లాడారని పేర్కొన్నారు. తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో ఇచ్చిన లీకులను హరీష్ రావు కొట్టిపారేశారు. తన ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యం లేదు. ఫిరాయింపుల కేసుపై న్యాయ నిపుణులతో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చినట్లు స్పష్టం చేశారు. అందరి కళ్లముందే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎక్కాను తప్ప దొంగ చాటుగా వెళ్లలేదు అని స్పష్టం చేశారు. నేడు సుప్రీంకోర్టులో 'ఓటుకు నోటు' కేసు విచారణ ఉందని, అందులో బీఆర్ఎస్ ఇంప్లీడ్ అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రహస్య భేటీలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాత్రి రాహుల్ గాంధీని కలిసి, ఉదయం కేంద్ర మంత్రులను, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలను కలవడం రేవంత్ రెడ్డికే వెన్నతో పెట్టిన విద్య అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. పనిలేని వారే తన పర్యటనలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అప్పులతో బంగారు తెలంగాణ సాధ్యమా?

మొదటి పేజీ తరువాయి..

రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. తమ పాలనలో కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చి 3.78 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి తినే బియ్యమే పేదలకు పంపిణీ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 10,160 కోట్లు, సన్నబియ్యం పథకానికి రూ. 5 వేల కోట్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ.6 వేల కోట్లకు పైగా చెల్లించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల అవినీతి జరిగిందని కోమటిరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక కొంత మేర ధాన్యం రికవరీ చేయించామన్నారు. ఈ అంశంలో నల్గొండ జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయన్న మంత్రి.. డైరెక్టర్లు, ఎండీని అరెస్టు చేస్తే ఇటీవలే బెయిల్ వచ్చిందన్నారు. నల్గొండ జిల్లాలోనే రూ. 4 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. బకాయిలు చెల్లించి రెగ్యులర్‌గా నడుపుకోవాలని చెప్పామన్నారు. చర్చల తర్వాత బకాయిలు చెల్లించే విధంగా ఒప్పుకున్నారని చెప్పారు. జిల్లాలో పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు రచించామని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలు తెప్పిస్తామన్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని అన్ని కేంద్రాలకు అవసరమైన లారీలు పెంచాలని అధికారులను ఆదేశించారు. రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపడంతో పాటు ధాన్యం ఎక్కువ వచ్చే గ్రామాలకు ఎక్కువ లారీలు పంపాలన్నారు. రోడ్లపై ధాన్యం పోయకుండా స్కూళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రం పెట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండ జిల్లా పరిధిలో 2.30 లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు.

# డిఎంకె కూటమిదే విజయం

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి నినాదం ఒక్కటయ్యాయని భట్టి పేర్కొన్నారు. తమిళ ప్రజలు వేసే ఓటు కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదని, అది విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా వినిపించే ప్రజాస్వామ్య గొంతుక అని వ్యాఖ్యానించారు. నియంతృత్వాన్ని ఓడించి, విద్వేషం లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, ఇక్కడ కేవలం ప్రేమకు, సమధర్మానికి మాత్రమే చోటు ఉందని నిరూపించాలని ఆయన కోరారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు తాము సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. అదే స్ఫూర్తితో తమిళనాడులో కూడా అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే డీఎంకే‌కాంగ్రెస్ కూటమిని గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

# యుద్ధ ప్రాతిపదికన యాసంగి వరిధాన్య సేకరణ



**నల్లగొండ, ఏప్రిల్21 (వుదయం ప్రతినిధి) :**

నల్లగొండ జిల్లాలో యాసంగి వరి ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి పౌరసరఫరలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కోఆపరేటివ్ తదితర శాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో యాసంగి దాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో లారీలను పంపించి రాత్రి ,పగలు ధాన్యం కొనుగోలు చేసి అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరణ సేకరించాలన్నారు. రానున్న వారం ,పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. నల్గొండ నియోజకవర్గంలోనే 2.49లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు 10వేల మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు. ఇంకా 10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని, రోడ్లపై ఎవరు ధాన్యం పోయరాదని, అవసరం అయితే పాఠశాల భవనాలు, ఫంక్షన్ హాల్ లాంటి చోట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు., ప్రతి కేంద్రంలో ఒక కాంటాను అదనంగా ఉంచాలని, ఎక్కువగా ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు. మంగళవారం నుండే యుద్ధ ప్రాతిపదికన రాత్రి ,పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలన్న మంత్రి.. మిల్లర్లు కూడా జాప్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు. కనగల్, ధర్వేశిపురం తదితరచోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదాములలో ధాన్యం ఉంచేందుకు చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రానున్న వారం, పది రోజుల్లో యాసంగి ధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఆరు మిల్లులు సీజ్ చేయడంతో వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ఏఎంఆర్‌పి లైనింగ్ పూర్తి కావడంతో నీటి సౌకర్యం పెరిగిందనీ దీంతో రైతులందరూ బత్తాయి నిమ్మ తోటలను తీసేసి ధాన్యాన్ని పండిస్తున్నారని మంత్రి తెలిపారు. రానున్న వారం,10 రోజుల్లో 90శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ఔటర్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రత్యేకించి పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామన్న కోమటిరెడ్డి.., ఎస్డిఎఫ్ నిధులతో పాటు, సిసి రోడ్లు, ఇతర పనులు నడుస్తున్నాయని తెలిపారు. అలాగే అన్ని పార్కుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణ నీటిని అందజేస్తామని, అందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రి వెంట నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్టీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉన్నారు.

# వెయ్యేండ్లయినా బీఆర్ఎస్ మారదు

మొదటి పేజీ తరువాయి..



తొవ్వలోనే కాంగ్రెస్ పార్టీ వెళ్తోందన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓటమిపై బీఆర్ఎస్ ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని.. ప్రజలే తప్పు చేశారని ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75ఏండ్ల కురువృద్ధుడిని చేర్చుకుని ఆయనకే 25 ఏండ్లు తగ్గిపోయినయి నవ యువకుడు అంటే తెలంగాణలో ఉన్న యువత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాము ఏర్పాటు చేసే పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. యువత పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. జగిత్యాల సభలో 75 ఏళ్ల కురువృద్ధుడిని చేర్చుకొని రాజకీయ పునరేకీకరణ అంటున్నారని.. రాజకీయ పునరేకీకరణ పేరుతో తెలంగాణ వ్యతిరేక శక్తులను తీసుకువచ్చి తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం చేస్తామని చెప్తున్నారంటే వెయ్యేండ్లు అయినా బీఆర్ఎస్ పార్టీ మారదని తేల్చిచెప్పారు. మేధావులు, విద్యావేత్తలు బీఆర్ఎస్ ఆలోచన విధానం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. జీవన్ రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఉద్యమ నాయకత్వం రెండు సార్లు పదవులకు రాజీనామా చేసినప్పుడు తనకు వైఎస్ నాయకత్వం ఉంటే చాలు తెలంగాణ ఎందుకంటూ ప్రశ్నించిన వ్యక్తి.. ఉద్యమ నాయకత్వంపై రెండు సార్లు ఉప ఎన్నికల్లో పోటీ చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. జగిత్యాల సభలో తెలంగాణ కోసం ఉరిమే ఉత్సాహంతో పోరాడిన ఉద్యమకారుల గురించి ఒక్క మాట మాట్లాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు భిక్షాటన చేసే దుస్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.

జగిత్యాల బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకత్వం పల్లెత్తు మాట కూడా అనకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జాతీయ పార్టీగా చెప్పుకుంటూ లోక్‌సభలో మహిళా బిల్లు వీగిపోవడం, డీలిమిటేషన్ బిల్లు, జనగణనపై ఒక్కమాట మాట్లాడలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆడబిడ్డలకు ఎప్పుడూ గౌరవం ఉండదని, అందుకే మహిళా కోటా బిల్లు వీగిపోయినా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తమ ఓటమికి ప్రజలే కారణమని ఇప్పటికీ బ్లేమ్ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఒకే రోజు భారీ బహిరంగ సభలు పెట్టి తూ కిత్నా అంటే.. అంటే మై కిత్నా అంటూ బలప్రదర్శనకు దిగుతున్నాయి తప్పితే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ఉత్తి కథలు చెప్తే.. కాంగ్రెస్ పార్టీ పిట్టకథలు చెప్పిందన్నారు. పార్టీల సెంట్రిక్ గా కాకుండా ప్రజల సెంట్రిక్ గా రాజకీయ నాయకత్వం ఉండాలని, అందుకే తాము కొత్త రాజకీయ శక్తిగా ఈనెల 25న వస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు ఒక ఆడబిడ్డగా తాను ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ప్రజలంతా తరలివచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య ఉంటే దానిని పరిష్కరించే వరకు పోరాడేందుకు తాము రాజకీయాల్లోకి వస్తున్నామని తెలిపారు.

# కేసీఆర్ తిన్న రూ. లక్ష కోట్లు ఎప్పుడు కక్కిస్తారు?

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :**

ఈ నెల 29న జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడు మాటలే మాట్లాడారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణి లాంటిదన్నారు. పైకి వేర్వేరుగా కనిపిస్తున్నా ఈ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రధాని మోడీ తెలంగాణ వస్తే బీఆర్ఎస్ ఫుల్ పేజీ యాడ్స్ ఇచ్చి బీజేపీ వార్తలు రాకుండా చేసిందన్నారు. ఇప్పుడు అదే విద్యను రేవంత్ రెడ్డి ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ ఒకేరోజు సభలు పెట్టి చెరో సగం పేజీ వార్తలు వచ్చేలాగా డ్రామాలు చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సర్కారు చేసిన రూ. లక్ష కోట్ల అవినీతిని కక్కిస్తాం అని రేవంత్ రెడ్డి రాహుల్ చేత చెప్పిచ్చారని ఇప్పుడు ఎక్కడికిపోయారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక నివేదిక మీద కాకుండా కాళేశ్వరం అనుమతుల నుంచి ఇప్పటి వరకు అన్నింటిపై సీబీఐకి అప్పగించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన కంపెనీ మేనేజ్ చేస్తోందన్నారు, ఈ కంపెనీకే మూసీ పనులు కూడా అప్పగిస్తున్నారని ఆరోపించారు. జగిత్యాల నుంచే తమ జైత్రయాత్ర ప్రారంభం కాబోతోందన్న బీఆర్ఎస్ వ్యాఖ్యలకు రఘునందన్ కౌంటర్ ఇచ్చారు. గతంలో జగిత్యాల జైత్రయాత్ర చేసిన నక్సలైట్లు ఆపై మావోయిస్టులుగా మారి ఇప్పుడు కనుమరుగైపోయారని చెప్పారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిందని జలదృశ్యం నుంచి ఆ పార్టీ అదృశ్యం అవుతున్నదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని కేసీఆర్ బిడ్డ స్వయంగా చెప్పిందని కవితని అప్రూవర్ గా మార్చి వాళ్ళను అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. బూతులు బంజేసి... ప్రజల కోసం పని చేయ్యండని పిలుపునిచ్చారు.

**అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు:**

కేసీఆర్, రేవంత్ పాలన పుణ్యమా అని తెలంగాణలో ఫసల్ బీమా రైతులు అల్లల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్‌లో మూడు మండలాల్లో అకాల వర్షాలకు ఒక్క వడ్ల గింజ మిగల లేదన్నారు. చేగుంట, నార్సింగి, మాసాయిపేట మూడు మండలాలలో ఏడు గ్రామాల రైతులు ఏడుస్తున్నారన్నారు. ఆరు వేల ఎకరాలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ..రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదు అంటారు. అటు కేసీఆర్ సర్కారు..ఇటు రేవంత్ సర్కారుతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని చెప్పారు.

# మహిళా శక్తి పెట్రోల్ బంక్ పరిశీలన



**సంగారెడ్డి, ఏప్రిల్ 21:వుదయం.**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ) ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి మంగళవారం స్థానిక మహిళా శక్తి పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా బంక్‌లో అందిస్తున్న సేవలు, నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించిన ఆమె, టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

అదేవిధంగా రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల వివరాలను పరిశీలించి, అన్ని లావాదేవీలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. పూర్తి స్థాయి రీకన్సిలియేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పరిశుభ్రత, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ కీలకమని జ్యోతి పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి సంస్థపై ఉందని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, బంక్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి, ఏప్రిల్ 21 వుదయం:**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న భరోసా పథకంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో చేనేత కార్మికులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ పాండు గారి చేతుల మీదుగా జిల్లాలోని 31 మంది చేనేత కార్మికులకు తొలి త్రైమాసికానికి సంబంధించిన రూ.97,500 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు హబీబ్ వెంకట రావు, అభివృద్ధి అధికారి లలిత, సహాయ అభివృద్ధి అధికారి ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే జోగిపేట హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వర్కల అశోక్, కార్యాలయ సిబ్బంది షరీఫ్ తో పాటు జోగిపేట, నారాయణఖేడ్ ప్రాంతాలకు చెందిన చేనేత మరియు అనుబంధ కార్మికులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వర్కల అశోక్ మాట్లాడుతూ, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా గౌరవ మంత్రి దామోదర్ రాజనరసింహ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చట్టాలపై అవగాహన అవసరం

**సంగారెడ్డి, ఏప్రిల్ 21 వుదయం :**



సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు, భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

పోక్సో చట్టం ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు.

సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.

గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు.

ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విరాళాలు మరకత శివాలయ అభివృద్ధికే

## ధర్మకర్త వెంకటేశ్వరరావు వీడియో రావు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 21 (వుదయం):**



దాతలు, భక్తులు అందించే విరాళాలు పూర్తిగా శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ అభివృద్ధి కోసమే వినియోగిస్తున్నామని ఆలయ ధర్మకర్త వెంకటేశ్వరరావు వీడియో రావు స్పష్టం చేశారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో ఉన్న 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఆలయ నిర్వహణ పారదర్శకంగా సాగుతుందని, భక్తుల నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 రోజుల క్రితం దేవాదాయ శాఖ అధికారులు ఆలయానికి వచ్చి గత ఐదు సంవత్సరాల లెక్కలు చూపాలని నోటీసులు ఇచ్చి వెళ్లారని తెలిపారు. తాము ఆ లెక్కలు సమీకరించేందుకు మూడు నెలల గడువు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఆలయంలో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని, ప్రతి రూపాయికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో ఉన్నాయని స్పష్టం చేశారు. 1983లో తాను శంకర్‌పల్లికి వచ్చానని, మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పురాతన ఆలయాన్ని గుర్తించి గ్రామస్తులతో కలిసి 2012లో పునర్నిర్మాణం చేపట్టామని వివరించారు. ఆలయం ప్రాచీన వారసత్వంగా నిలవాలంటే అందరి సహకారం అవసరమని అన్నారు.

2018 నుంచి 2023 వరకు చైర్మన్‌గా సదానందం గౌడ్ ఉన్న సమయంలో ఆలయ ఆదాయం తక్కువగా ఉండటంతో అర్చకులకు, ఆలయంలో పనిచేసే వారికి జీతాలు ఇవ్వడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని ధర్మకర్త వాపోయారు. ముఖ్యంగా 2019లో కోవిడ్ సమయంలో భక్తుల రాక లేకపోవడంతో ఆలయ నిర్వహణ మరింత కష్టమైందని తెలిపారు. అయినప్పటికీ గ్రామస్తులు, కమిటీ సభ్యులు కలిసికట్టుగా చందాలు వేసుకొని ప్రతి పౌర్ణమికి అన్నదానం కొనసాగించామని చెప్పారు. 2024 నుంచి భక్తుల సంఖ్య పెరగడంతో దాతలు ఇచ్చే విరాళాల సహకారంతో ప్రతి ఆదివారం, సోమవారం, పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. శివరాత్రి, కార్తీక మాసం వంటి ప్రత్యేక సందర్భాల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ సహకారంతో ఎనిమిది వందల గజాల స్థలం తీసుకొని అన్నదాన సత్రం, వసతి గదులను నిర్మించామని తెలిపారు. గదుల ద్వారా వచ్చే రుసుమును కూడా ఆలయ అభివృద్ధికే వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. స్వామివారి అభిషేకానికి టికెట్లు, అన్నదానానికి రసీదులు భక్తులకు అందిస్తున్నామని తెలిపారు. భక్తుల కోరిక మేరకు లడ్డు, పులిహోర కూడా అందిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, కోశాధికారి జనార్దన్, మాజీ చైర్మన్ సదానందం గౌడ్, మాజీ వైస్ చైర్మన్ హన్మంతు, కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, సాగర్, సుధీర్ గౌడ్, లీలావతి, విట్టలయ్య, అనంతయ్య, వెంకటస్వామి, నవీన్, అర్చకులు సాయి శివ ప్రసాద్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్షేమ వారోత్సవాలు

**వికారాబాద్ ఏప్రిల్ 21 (వుదయం జిల్లా ప్రతినిధి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల లో భాగంగా మంగళవారం జిల్లాలోని 83 ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ హాస్టళ్లల్లో సంభందిత అధికారులు ఘనంగా వివిధ సాంస్కృతిక మరియు క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. కాగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంక్షేమ వారోత్సవాలలో భాగంగా జిల్లా పరిధిలోని బంట్వారం మండల పరిధిలోని కే జి బి వి బాలికల వసతి గృహాన్ని సందర్శించి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, నాటికలు, కవితా పఠనం, డ్రాయింగ్ & పెయింటింగ్, వక్తృత్వ పోటీలు, క్విజ్ తదితర పోటీలు నిర్వహించగ అందరు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు అధికారులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర గౌరవ అతిథులు పాల్గొని విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్య

**దౌల్తాబాద్, ఏప్రిల్ 21 (వుదయం):**



రైతులు పండించిన వడ్లను సమయానికి కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలంటే వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు చెందిన ఐకేపీ ఏపీఎంలు, సీసీలు, సీఏలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు తడవకుండా కవర్లు, తూకం యంత్రాలు, తాగునీటి సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సుగ్రీవ్, ఏపీఎంలు మహిపాల్, యాదగిరి, వ్యవసాయాధికారులు సాయి కిరణ్, నరేష్ పాల్గొన్నారు.

**అధికారుల నిర్లక్ష్య ధోరణి ఆందోళనకరం**

సమావేశం జరుగుతున్న సమయంలో కొంత మంది అధికారులు సెల్‌ఫోన్లలో నిమగ్నమవడం, మరికొంత మంది నిద్రలోకి జారుకోవడం గమనార్హం. రైతుల సమస్యలపై చర్చించే కీలక సమావేశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తోంది.



# గ్రేటర్ హైదరాబాద్



## ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించండి

- బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సూచన

రామచంద్రపురం, ఏప్రిల్ 21 (వుదయం)





రామచంద్రపురం డివిజన్ పరిధిలో బీహెచ్ఈఎల్ భూములకు సంబంధించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యాజమాన్యాన్ని కోరారు. కాలయాపన చేస్తే ప్రజల వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. మంగళవారం బీహెచ్ఈఎల్ ఈడీ శ్రీనివాస్, విజిలెన్స్ ప్రసాద్‌లతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ చర్చి సమీపంలోని బీరప్ప గుడిని పరిశ్రమ భూమిలో ఉందని అధికారులు తొలగించడం అన్యాయమని తెలిపారు. పరిశ్రమ ఏర్పాటుకన్నా ముందే ఆ గుడి అక్కడ ఉన్నదని పేర్కొన్నారు. వెంటనే అదే స్థలంలో పునర్నిర్మాణం చేయకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రాయసముద్రం చెరువు సుందరీకరణ పనులను అడ్డుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజోపయోగ కార్యక్రమాలకు సహకరించాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. చెరువు అభివృద్ధి పనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకులు కల్పించవద్దని స్పష్టం చేశారు. ఈఎస్ఐ సమీపంలోని క్రిస్టియన్ స్మశాన వాటికలో కేవలం బీహెచ్ఈఎల్ ఉద్యోగులకు మాత్రమే అనుమతి ఇస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానికులకు కూడా అంత్యక్రియలకు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే హిందూ స్మశానవాటికలో మౌలిక వసతుల ఏర్పాటుకు అభ్యంతరాలు తెలుపవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## JEE మెయిన్ 2026లో శ్రీ చైతన్య ప్రభంజనం

**ఇద్దరు విద్యార్థులకు వందకు వంద శాతం మార్కులతో ఆలిండియా నంబర్ 1 ర్యాంకులు!**

హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి)



శ్రీ చైతన్య ఇన్ఫినిటీ విద్యా సంస్థలు నేర్చుకొండి JEE మెయిన్ 2026 ఫలితాల్లో ఇద్దరికి 300కి 300 మార్కులతోటి 20042026 ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా 1st ర్యాంకులు శ్రీచైతన్యకే. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు, 100 లోపు, 1000 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే కైవసం చేసుకున్నారు. శ్రీచైతన్య డబల్ రికార్డ్ JEE మెయిన్ 2026 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. ఇద్దరికి 300కి 300 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఇద్దరు ఆలిండియా 1st ర్యాంక్ లు బి.వి.సి. శేఖర్ రెడ్డి (దరఖాస్తు సంఖ్య: 260310787719), మరొక విద్యార్థి 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1st ర్యాంక్ పసల మోహిత్ (అప్ల్ నెం: 260310432915) తో పాటు, ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 8 ర్యాంక్ ఆరుష్ సింఘాల్ (అప్ల్ నెం: 260310004785) 11 ర్యాంక్ యశ్వర్ధన్ (అప్ల్ నెం: 260310789985 DLP/AITS) 15th ర్యాంక్ జె.ఆర్. మణిదీప్ రెడ్డి (దరఖాస్తు సంఖ్య: 260310031278) తో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 3 ర్యాంకులుతో పాటు, 100 లోపు, 1000 లోపు గత సంవత్సరం కంటే అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించి రికార్డ్ సృష్టించింది శ్రీచైతన్య. శ్రీ చైతన్య అకాడమీ AIR 98*, 107*, 396, 826* వంటి టాప్ ర్యాంకులను సాధించింది • శ్రీ చైతన్య అకాడమీ, బెంగళూరు విద్యార్థి నిశాంక్ వ్యాస్ AIR 396 సాధించాడు ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా JEE Mainలో వరుసగా 300/300 మార్కులు సాధిస్తూ హ్యాట్రిక్ రికార్డు సృష్టించడం ఒక్క శ్రీచైతన్యకే సాధ్యమైంది. శ్రీచైతన్య అందించే మైక్రో ఎగ్జామ్స్, దేశంలోని అత్యుత్తమ ఫ్యాకల్టీ మరియు మా అధునాతన లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్ ఈ విజయానికి వెన్నెముకగా నిలిచాయి" అని హర్షం వ్యక్తం చేశారు. శ్రీచైతన్య విజయ ప్రస్థానంలో ఇన్ఫినిటీ లెర్న్ ఆన్లైన్ యాప్ కీలక పాత్ర పోషించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు అత్యున్నత సాంకేతికతతో రూపొందించిన ఈ ప్లాట్‌ఫామ్, విద్యార్థులకు వ్యక్తిగత విశ్లేషణ మరియు మెరుగైన అభ్యాసన అనుభవాన్ని అందిస్తూ వారిని జాతీయ స్థాయి విజేతలుగా తీర్చిదిద్దింది. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, తోడ్పాటునందించిన తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి శ్రీచైతన్య యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

బి.వి.సి. శేఖర్ రెడ్డి
అప్లికేషన్ నెం. 260310787719
ఓపెన్ కేటగిరీ 1వ ర్యాంక్

పసల మోహిత్ యాప్. నెం. 260310432915 ఓపెన్ కేటగిరీ 1వ ర్యాంక్

ఆరుష్ సింఘాల్ దరఖాస్తు నెం. 260310004785
ఓపెన్ కేటగిరీ 8వ ర్యాంక్

యశ్వర్ధన్ యాప్ నెం. 260310789985 డిఎల్‌పి/ఎఐటిఎస్
ఓపెన్ కేటగిరీ 11వ ర్యాంక్

జె.ఆర్. మణిదీప్ రెడ్డి
అప్లికేషన్ నెం. 260310031278
ఓపెన్ కేటగిరీ 15వ ర్యాంకు



## బీరంగూడ అభివృద్ధి చేయండి

**బీరంగూడ అధ్యక్షులు అదెల్లి రవీందర్**

బీరంగూడ (వుదయం) బీరంగూడ డివిజన్ లో స్వశాన వాటిక తక్షణమే అభివృద్ధి చేయాలని శంబుణికుంట అభివృద్ధి చేయాలని శంబుణికుంట నాలా మరియు తూము టక్షణమే నిర్మించాలని గండికుంట అభివృద్ధి చేయాలని బీరంగూడ కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ గారికి కమిటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ 1.బీరంగూడ స్వశాన వాటిక లో రోడ్లు నిర్మించాలని స్నానాల గదులు నిర్మించాలని పూల చెట్లు పెంచాలని సిటి సౌకర్యం కల్పించాలని వినతి సమర్పించారు. 2.శంబుణికుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించాలని ముళ్ళకంచెర్లు శంబుని కుంట లో పడకుండా చూడాలని గుజ్జుపెదెక్కతొలగించాలని పొంజునికుంటాను ఆహ్లాదంగా ఉండే విధంగా బోట్లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని 3.శంబుని కుంట నాలా మరియు తూము తక్షణమే నిర్మించి జయలక్ష్మి మరియు ఇతర కలనీలలోనీరు రాకుండా చూడాలని తక్షణమే పనులు ప్రారంభించాలని వినతి పత్రం సమర్పించారు. 4.గండికుంట తక్షణమే అభివృద్ధి చేసి మల్లికార్జున హిల్స్ మరియు చుట్టూ కాలనీల ప్రజలకు ఆహ్లాదంగా ఉండే విధంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీరంగూడ కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఉపాధ్యక్షులు పిల్లవెలి సత్యనారాయణ సత్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి గుట్టమీది వీరేశం కార్యదర్శి దండు శ్రీనివాస్ కోశాధికారి బలుబ శివ కార్యవర్గ సభ్యులు కొలిచి ప్రభాకర్ బంటు ప్రవీణ్ పెద్ద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో చలివేంద్రం ప్రారంభం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21, (వుదయం ప్రతినిధి )

,ఎండలు మండిపోతున్న వేళ దాహంతో అలమటించే బాటసారుల గొంతు తడపడం కన్నా మిన్నైన సేవ మరొకటి లేదని ప్రగతినగర్ కమాన్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం సాక్షిగా కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ కమ్మ సంఘాల సమైక్య అధ్యక్షులు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. నాడు అన్న ఎన్టీఆర్ చూపిన సేవా మార్గంలో నేడు ప్రజల అవసరాలను గుర్తించి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కమ్మ సేవా సమితి సభ్యులకు ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా సుధీర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వాసు వరగాని, పర్వతిని ఆంజనేయ వర్మ,
కమ్మ సేవా సమితి ప్రతినిధులు,స్థానిక నాయకులుప్రగతినగర్ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ లో ఘనంగా వీర హనుమాన్ స్వామి బ్రహ్మోత్సవాలు

మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 21.



పర్వతాపూర్ లో వీర హనుమాన్ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం కనుల పండగగా అంగరంగ వైభవంగా జరిగాయి,

స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయంలో నవగ్రహ పూజలు,రుద్రాభిషేకం,హనుమంతుని అభిషేకం,నవగ్రహ నామావళి హోమము,మరియుశ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు అన్ని పూజా కార్యక్రమాలు దిగ్విజయంగా ఆలయ నిర్వాహకులు జరిపించి ,తీర్థప్రసాదాలు భక్తులకు అందజేసి గ్రామస్తుల సహాయ సహకారాలతో అన్నప్రసాద కార్యక్రమాలుసుమారు వెయ్యి మందికి పైగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ,ఈ ఆలయం పర్వతపూర్ లో సుమారుగా 83 సంవత్సరాలుగా అందుబాటులో ఉంది, ఈ ఆలయం లో స్వామివారి బ్రహ్మోత్సవాలుకీర్తిశేషులు శ్రీ దుబ్బాక రామస్వామి గౌడ్ పోలీస్ పటేల్ ఆనాటి నుండి మొదలు నేటి వరకు ఘనంగా నిర్వహిస్తూ వచ్చారు, ఈ కార్యక్రమంలో పర్వతాపూర్ గ్రామ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని W స్వామివారిని దర్శించుకున్నారు.

## లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలి

**శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీల వారాంత సమీక్ష సమావేశం**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 21 (వుదయం)




శంకర్‌పల్లి మండల పరిధిలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సెక్రటరీల వారాంత సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు పురోగతి, నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి డీఎల్పీవో, ఎంపీఓ, సూపరింటెండెంట్‌లు, సంబంధిత అధికారులు, సిబ్బంది హాజరై తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను సమర్పించారు. గ్రామస్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీవో సూచించారు.
సమావేశంలో ముఖ్యంగా జీపీపీడీపీ, పీఎఫ్ఎంఎస్ గ్రాంట్ల పురోగతి, ఎంపీఐసీ/జీపీఐసీ ఓటర్ లిస్ట్ మ్యాపింగ్, వ్యక్తిగత లబ్ధిదారుల పథకాల అమలు వంటి కీలక అంశాలపై సమీక్షించారు. కొత్త దరఖాస్తులు, అదనపు చేర్పులు, బేస్‌లైన్ వివరాలను సకాలంలో నమోదు చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని, రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఆస్తుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా సూచించారు.
ఇక 99 రోజుల ప్రణాళికల అమలు పురోగతి, ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల ప్రగతిపై కూడా అధికారులు సమగ్రంగా నివేదికలు సమర్పించారు. సోక్‌పిట్స్ నిర్మాణం, హౌసింగ్ పనులు, కొత్త జాబ్ కార్డుల జారీ, నర్సరీ అభివృద్ధి, ఎంఎండబ్ల్యూఎస్ పనులు తదితర కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి గ్రామ పంచాయతీ తప్పనిసరిగా సాధించాలని తెలిపారు. అధికారులు, సెక్రటరీలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పనులను సమయానికి పూర్తి చేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో ఆదేశించారు.

## మహిళలను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమే

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండాలో మహిళా సమైక్య భవనం ప్రారంభోత్సవం**

షాద్ నగర్ ఏప్రిల్ 21, (వుదయం ప్రతినిధి )






మహిళలకు సముచిత గౌరవాన్ని ఇచ్చి రాజకీయంగా, సామాజికంగా, ఉపాధి పరంగా ప్రోత్సహించేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండా లో స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేన్నైనా మాటల్లో చెప్పదని, చేతల్లో చూపిస్తుందని అన్నారు. మహిళలు ఉపాధి పరంగా ఎదిగేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో విస్తృత కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. మహిళా సంఘాలను ప్రోత్సహించే దిశగా మహిళా సమాఖ్య భవనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి 2023 లోని తీర్మానం ప్రవేశపెట్టడం, కాంగ్రెస్ ఆమోదించడం కూడా జరిగిందని, కానీ అబద్ధాలు చెప్పే బిజెపి ప్రభుత్వం డీ లిమిటేషన్ ను అడ్డంగా పెట్టి మహిళా రిజర్వేషన్లను ముందు పెట్టి రాజకీయ కుట్రకు పూనుకుందని అన్నారు. మహిళలపై ఏ మాత్రం గౌరవం లేని పార్టీ బిజెపి అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను ప్రధాన మంత్రులను, రాష్ట్రపతులను కూడా చేసిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఈ సందర్భంగా స్థానిక నాయకులు పవన్ చౌహన్, సుమన్, ఈశ్వర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బాలరాజు గౌడ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## ఏసీబీ వలలో చిక్కిన నారాయణపేట ఆర్డీఓ రామచందర్ నాయక్

నారాయణపేట ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట రెవెన్యూ డివిజన్, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వలలో చిక్కుకున్నారు.మంగళవారం నారాయణపేట రెవెన్యూ డివిజన్ జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అయిన ఏఓ పత్లవత్ రామచందర్,
ఫిర్యాది అతని నలుగురు స్నేహితుల జనన ధృవీకరణ పత్రాల ఆలస్య నమోదుకు సంబంధించిన ఫైలు ఆమోదం కోసం ఫిర్యాది నుండి రూ.25 మేలు డిమాండ్ చేసి, స్వీకరిస్తుం డగా మహబూబ్‌నగర్ రేంజ్ యూనిట్ ఏసీబీకి పట్టుబ డ్డాడు. ఏఓ సూచన మేరకు అతని స్వాధీనంలో ఉన్న లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.ఏఓ అక్రమ ప్రయోజనం పొందడానికి తన విధిని సక్రమంగా నిజాయితీ లేకుండా నిర్వర్తించాడనీ గుర్తించారు.అందువల్ల ఏఓను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ఎస్పిఈ, ఏసీబీ కేసుల మొదటి అదనపు ప్రత్యేక న్యాయ మూర్తి కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతోందనీ తెలిపారు.కేసు విచారణలో ఉందనీ తెలిపారు.


**CHANGE OF NAME**

I, **Bollam Mallaiah** , Son of Veeraiah Bollam residing at H.no.8-2-674/2/B/4/25- A, Road no.13, Banjara hills , Hyderabad , Telangana do hereby declare that I have changed my name from Bollam Mallaiah to **Bollam Mallaiah Yadav** for all future purposes. Henceforth, I shall be known as Bollam Mallaiah Yadav in all records, documents, and dealings.

**CHANGE OF NAME**

I, **TUMMALA SNIKITHA** D/o. SADANAND REDDY TUMMALA, MBBS, Student, shall henceforth be known as **SNIKITHA TUMMALA**.


## నేడు గ్రామ పంచాయతీ భవనాలకు భూమి పూజ

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండీడ్ నర్సింలు గౌడ్.**

వికారాబాద్ బొంరాస్ పేట ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి)



బొంరాస్ పేట: మండల పరిధిలోని మదన పల్లి తండా,లోతుకుంట తండా, బుర్రి తండా మరియు కట్టు కాల్వ తండా గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేయ నున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండీడ్ నర్సింలు గౌడ్ తెలిపారు. మంగళ వారం ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా "కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ"(కడ ) ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ శేరి రాజేష్‌రెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. కావున ఇట్టి భూమి పూజ కార్య క్రమం లో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటనలు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నం. DRM/Work/BZA/15/2026తేది: 17-04-2026 PUB/080

దిగువ పని కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 15-00 గం.ల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు మరియు ప్రతీ దానిపై తేదీ తెలుపబడినది.

1. టెండర్ నం.: E-15-North-BZA-2026 పని పేరు: SW-I: RJY- రాజమండ్రి వద్ద 50 బెడ్ల పురుషుల బ్యారక్ నిర్మాణం (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.64.25.3.55.010 of 2025-26) SW-II: RJY-ADEN/RJY సబ్ -డివిజన్ పరిధిలో SSE/W/RJY సెక్షన్‌లో RJY వద్ద క్రొత్త పార్శిల్ కార్యాలయం నిర్మాణం (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.25.3.55.003 ఆఫ్ 2025-26) SW-III: BZA-VSKP సెక్షన్ -ADEN/RJY సబ్ డివిజన్ పరిధిలో SSE/W/NDD సెక్షన్‌లో NDD, TDD, NBM & CEL స్టేషన్ల వద్ద ప్రయాణీకుల సదుపాయాలకు అభివృద్ధి పనులు, ప్లాట్‌ఫారమ్ షెల్టర్ గట్టర్ మరమ్మతులు మరియు వర్షపు నీటి పైప్ లైన్ సదుపాయాలకు అభివృద్ధి పనులు మరియు విండ్ టైస్ ఏర్పాటు చేయుట (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.24.3.55.041 ఆఫ్ 2024-25) పూర్తిచేయు కాలము: 09 (తొమ్మిది) నెలలు టెండరు విలువ: (రూ.) 4,71,64,973/- బయానా: (రూ.) 9,43,300/- ముగింపు తేదీ: 08-05-2026

2. టెండర్ నం.: E-09-Bridges-BZA-2026 పని పేరు: BZA డివిజన్ : వెహిక్యులర్ మూవ్‌మెంట్ నుండి డ్యామేజ్ ను నిరోధించేందుకు ESO/స్టాండర్డ్ ప్రకారం హైట్ గేజ్ లను స్థాపించుట ద్వారా రోడ్ ట్రాఫిక్ కోసం ఉపయోగించబడిన బ్రిడ్జ్ స్పాన్‌లో భాగంగా లొకేషన్ల వద్ద వాటర్‌వే బ్రిడ్జీల యొక్క స్టీల్ మరియు PSC గర్డర్ల రక్షణ. పూర్తిచేయు కాలము: 12 (పన్నెండు) నెలలు టెండరు విలువ: (రూ.) 4,81,74,744/- బయానా: (రూ.) 9,63,500/- ముగింపు తేదీ: 08-05-2026

1) పని పేరు పూర్తి వివరాల వంటి టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు, పై పనుల ఇదేతరహా స్వభావం గల అర్హతా ప్రమాణాలు మొదలైనటువంటివి "www.ireps.gov.in" వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ డాక్యుమెంట్‌లలో అందుబాటులో ఉన్నాయి.
2) కాబోయే టెండరుదారులు టెండర్ ముగిసే తేదీకి ముందు ఏదైనా టెండర్ కోసం ఏవైనా మార్పులు/సవరణలను గమనించేందుకు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌ను దర్శించాలని సూచించబడుచున్నారు.
3) టెండర్ నోటీసు డివిజనల్ రైల్వే మేనేజర్ వారి కార్యాలయం (వర్క్స్ ), దమ. రైల్వే విజయవాడ మరియు విజయవాడ డివిజన్ లోని ADEN సబ్ -డివిజన్ కార్యాలయాలలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడుతుంది.
4) ఎటువంటి కారణం తెలియజేయకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది. మా వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించండి. డివిజనల్ రైల్వే మేనేజర్(వర్క్స్) విజయవాడ

ఓపెన్ టెండర్ నోటీస్ నం. B-E29-TRD-TNDR-03-2026-27 తేది: 17-04-2026 PUB/081

దిగువ పని కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుచున్నారు

టెండర్ నం.: B-E29-TRD-TNDR-03/2026-27 పని పేరు: BZA డివిజన్‌లో రిలయబిలిటీ మరియు భద్రత కోసం సైడింగ్ ఐసోలేషన్ మరియు OHE స్ట్రక్చర్ రి-స్పానింగ్ ద్వారా OHE స్థాయి పెంపుదల. సుమారు విలువ: (రూ.) 8,37,62,565.92 పూర్తి చేయు కాలము: 12 నెలలు బిడ్ సెక్యూరిటీ (EMD): (రూ.) 16,75,300.00/- ముగింపు తేదీ: 11-05-2026 టెండర్ ఫారం ధర: లేదు.

పూర్తి వివరాలు మరియు నిబంధనల కోసం మా సైట్ www.ireps.gov.in వద్ద దర్శించండి. గమనిక: తెరుచు తేదీ సెలవు దినము అయినచో, టెండరు తరువాతి పని రోజున తెరవబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ

ఓపెన్ టెండర్ నోటీస్ నం. B-E29-TRD-TNDR-04-2026-27 తేది: 17-04-2026 PUB/082

దిగువ పని కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుచున్నారు

టెండర్ నం.: B-E29-TRD-TNDR-04/2026-27 పని పేరు: BZA డివిజన్: BZA డివిజన్‌లో ఫెన్సింగ్ ప్యానల్స్ మరియు ATD కౌంటర్ వెయిట్స్ పెయింటింగ్‌తో సహా వివిధ OHE స్ట్రక్చర్ల స్టెన్సిలింగ్. సుమారు విలువ: (రూ.) 80,56,500 పూర్తి చేయు కాలము: 12 నెలలు బిడ్ సెక్యూరిటీ (EMD): (రూ.) 1,61,100/- ముగింపు తేదీ: 13-05-2026 టెండర్ ఫారం ధర: లేదు.

పూర్తి వివరాలు మరియు నిబంధనల కోసం మా సైట్ www.ireps.gov.in వద్ద దర్శించండి. గమనిక: తెరుచు తేదీ సెలవు దినము అయినచో, టెండరు తరువాతి పని రోజున తెరవబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ

టెండరు ప్రకటన నం.: G/E.29/Tr./Tender Notice/03/2026-27 PUB/083

దిగువ పని కోసం భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ /ట్రాక్షన్ /గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుచున్నారు

1. టెండర్ నం.: GTL-TRD-29-eTN-04-2026-27 పని పేరు: WD-GTL-MOO-RU సెక్షన్‌లో ABS సిగ్నల్స్ మరియు నంబర్ ప్లేట్స్‌కు ముందు రెట్రో - రిఫ్లెక్టివ్ సిగ్మా బోర్డుల ఏర్పాటు. సుమారు విలువ: (రూ.) 70,93,700/- బయానా: (రూ.) 1,41,900/-

2. టెండర్ నం.: GTL-TRD-29-eTN-05-2026-27 పని పేరు: GTL డివిజన్: (i) కాపలా గల LC గేట్లు LC నం. 19 (VKI-YLK) & LC నం. 21 (CCI-MGB) & LC నం. 125 (ZPL -PSPY) మిడ్ - సెక్షన్ ఇంటర్‌లాకింగ్ ప్రతిపాదన. (ii) కాపలా గల LC గేట్లు (4 నం.లు) [LC-31 (KHT-RCG), LC-34 (RCG-YPD), LC-41 (YPD-RU) & LC-76 (TAT - KBA)] మిడ్ సెక్షన్ ఇంటర్‌లాకింగ్ ప్రతిపాదన మరియు (iii) కాపలా గల LC గేట్లు (3 నం.లు) [LC-6 1(VDD-NDZ), LC-39 (YPD-RU) & LC-31 (MGB-KCM)] మిడ్ సెక్షన్ ఇంటర్‌లాకింగ్ ప్రతిపాదన కోసం యాగ్జిలరీ ట్రాన్స్‌ఫార్మర్ (AT) ఏర్పాటు. సుమారు విలువ: (రూ.) 7308654.00/- బయానా: (రూ.) 1,46,200/-

టెండరు ముగింపు తేదీ & సమయం: (రూ.) 11-05-2026న 15.00 గం.ల వరకు
గమనిక: 1. టెండరుదారులు టెండర్ డాక్యుమెంట్‌ను ఉచితంగా www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం https://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి సవరణ ఏదైనా ఉంటే అది ఆన్‌లైన్‌లో జారీ చేయబడుతుంది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్
A092

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inను దర్శించండి.


### ఘనంగా ఓబీసీ సెల్ కన్వీనర్ షేక్ బిక్కన్ షా

## జన్మదిన వేడుకలు



మేడ్చల్, ఏప్రిల్ 21,(వుదయం ప్రతినిధి )

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్, సీనియర్ నాయకులు షేక్ బిక్కన్ షా జన్మదిన వేడుకలు ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రఫియా బేగం, సీనియర్ నాయకులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), గూడూరు మురళీ కృష్ణ, మద్ది నారాయణ రెడ్డి, ప్రసన్న కుమార్, మేడ శ్రీనివాస్, సురేందర్ యాదవ్, పర్వతిని ఆంజనేయ వర్మ, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్, దాసరి మహేష్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, మందలపు రమేష్, గోలి శ్రీనివాస్, ప్రవీణ్ (లడ్డు ), ఎ.వి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, మహబూబ్, శివ, ప్రగతి నగర్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S. No. 976 of 2026**

**Between:**
**1. RADHIKA RAMESH**
W/o Ramesh Satyam, R/o 6-3-609/1/9,Anand Nagar Colony, Khairatabad, Hyderabad-500004.
**2. RITWIK RAMESH**
S/o Ramesh Satyam, R/o 6-3-609/1/9,Anand Nagar Colony, Khairatabad, Hyderabad-500004.
**3. RAMYA RAMESH**
S/o Ramesh Satyam, R/o 6-3-609/1/9,Anand Nagar Colony, Khairatabad, Hyderabad-500004.
**...Plaintiff**
**AND**
**1. THE TAHSILDAR ,KHAIRATABAD,**
6-3-628/9/1, Anand Nagar Colony, Khairtabad, Hyderabad, Telangana 500004
2. All concerned
**...Defendants**

**NOTICE**

It is hereby informed to all concerned and to the general public that the above-named Plaintiffs have filed O.S. No. 976 of 2026 against you/ all concerned before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad, seeking a declaration of legal status of the Plaintiffs as the Legal Heirs of Late Sri. Ramesh Satyam. The matter is posted on 06-05-2026 at 10 : 30 AM for your appearance before the Hon'ble Court. You are required to appear either in person or through a duly instructed advocate in case you have any claim, objection, or interest in the subject matter. Failure to appear on the said date will result in the case being decided on its merits. Hence, this Public Notice.

**(BY ORDER OF THE COURT)**
**Sd/-**
**SNEHA VARDHANI ( TS/ 774 / 2015)**
**C. AKSHAY KUMAR**
**VANKADARA AKHILA**
**B L N SAI SRIKANTH**
**Advocate**
**Flat No. 202, Krishna Kasturi Arcade, 68/69, Methodist Colony, Kundanbagh, Begumpet, Hyderabad 500016. Ph.No. 91826 87776**

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 998 of 2026**

**Between:**
**1. Sri. Kulkarni Preshith Sharad,**
S/o Sharad Madhavrao Kulkarni
Age: 32, R/o 6-3-1197 Kishore Nikelan Apts Flat No 402 Vaman Naik Lane Saint Francis College,Kundanbagh, Secunderabad, Begumpet, Secunderabad, Hyderabad, Telangana-500016
2. **Sri. Prathyush Kulkarni,**
S/o Sharad Madhavrao Kulkarni Age: 37, R/o 6-3-1199/402, Kundanbagh, St Francis College, Begumpet, Secunderabad, Begumpet, Hyderabad, Secunderabad, Telangana-500016 Rep Through its GPA holder Ms. Prarthana Deshpande D/o Prajakt Kishore Deshpande, R/o 6-3-1197 Flat No. 401 Kishore Niketan, Umangar Colony, Begumpet, Hyderabad-500016
**...Plaintiff**
**AND**
1. **The Tahsildar, Himayath Nagar**
Hyderabad, 500020
2. All concerned
**...Defendants**

**NOTICE**

It is hereby informed to all concerned and to the general public that the above-named Plaintiffs have filed O.S. No. 998 of 2026 against you/ all concerned before the Hon'ble X Junior Civil Judge, City Civil Court, Hyderabad, seeking a declaration of legal status of the Plaintiffs as the Legal Heirs of Late Sharad Madhavrao Kulkarni and Late Smt Nishi Gandha Kulkarni. The matter is posted on 06 -05 -2026 at 10 : 30 AM for your appearance before the Hon'ble Court. You are required to appear either in person or through a duly instructed advocate in case you have any claim, objection, or interest in the subject matter. Failure to appear on the said date will result in the case being decided on its merits. Hence, this Public Notice.

**(BY ORDER OF THE COURT)**
**Sd/-**
**SNEHA VARDHANI (TS/774/2015)**
**C. AKSHAY KUMAR**
**VANKADARA AKHILA**
**Advocates**
**06-03-596/33, Alpha Residency, Venkataramana colony, Khairatabad, Hyderabad 500004. #8309799762**
**asnehavardhani@gmail.com**

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1228 OF 2025**

**Between:**
STATE BANK OF INDIA
**...Plaintiff**
**AND**
LINGAM CHINTAKULA
**...Defendants**

To
LINGAM CHINTAKULA,
S/o C Mallaiah, Aged about 31 Years, Occ: Private Employee, H.No.1-23, Karnalpally Village, Sanga Reddy, Medak District, Telangana-502255.
**AND**
828, B Phase, Awin Colony, Kukatpally, Medchal Malkajgiri, Telanagana-500072.

**NOTICE**

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 29.04.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 29.04.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.

**(BY ORDER OF THE COURT)**
**Sd/-**
**VEERA SHIVA KUMAR**
**ADVOCATE**
**Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333Cell No.9848080428**

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1241 OF 2025**

**Between:**
STATE BANK OF INDIA
**...Plaintiff**
**AND**
GOWDAPALLY SAI KIRAN
**...Defendants**

To
GOWDAPALLY SAI KIRAN,
S/o G Nagabhushanam, 1-3-379 & 347, Talla Basthi, Kawadiguda, Hyderabad, Telanagana-500080.
**AND**
GOWDAPALLY SAI KIRAN,
#513B, 5th Floor, Mimerva Complex, S.D Road, Secunderabad, Telanagana-500003 Employee Id-E00101638

**NOTICE**

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 12.06.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 12.06.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.

**(BY ORDER OF THE COURT)**
**Sd/-**
**VEERA SHIVA KUMAR**
**ADVOCATE**
**Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333**



“ఈసరికి ఇరాన్ ప్రతినిధి వర్గం చర్చలకోసం ఇస్లామాబాద్ లో ఉండాల్సింది. వారు వస్తారోలేదో చూస్తాం రాకపోయినా పర్వాలేదు. చర్చలు విఫలం అయితే వెంటనే సైనిక చర్య ప్రారంభమవుతుంది. లెక్కలేనన్ని బాంబులు పేలుతాయి. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండకూడదని వాషింగ్టన్ డిమాండ్ చేస్తున్నది. ఒప్పందం కుదిరితే అయిల్ ధరలు తగ్గుతాయి. సంభాషణలు ఫలించకపోతే యుద్ధం పెద్దది కావడం ఖాయం. (రెండవ విడత చర్చల కోసం అమెరికా ప్రతినిధులు పాకిస్థాన్ కి వెళ్లినప్పటికీ ఒత్తిళ్ల మధ్య చర్చల్లో పాల్గొలేము అని ప్రకటించి ఇరాన్ ఆగిపోయింది.) ఒప్పందం కుదరకపోతే ఇరాన్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసి తీరుతాం.”

**- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు**

## వే‘మన’ పద్యం

**పరగ రాతిగుండు పగులగొట్టను వచ్చు**
**కొండలన్ని పిండి గొట్టవచ్చు**
**కఠినచిత్తు మనసు కరిగింపగారాదు**
**విశ్వదాభిరామ వినురవేమ.**



## సంపాదకీయం

# పశ్చిమాసియాలో ఇంకా అయోమయమే!

అమెరికా ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం బుధవారం తో ముగిసిపోనున్నది.ఇస్లామాబాద్ లో ప్రారంభమవుతాయనుకున్న రెండో విడత చర్చలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఇరాన్ ప్రజల మద్దతుతో టెహ్రాన్ లో ప్రభుత్వాన్ని మార్పించాలనుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పన్నుగడ ఫలించలేదు. అమెరికా, ఇజ్రాయెల్ లు కలిసి నలభై రోజులపాటు ఇరాన్ పై సైనికంగా విరుచుకుపడ్డాయి. అత్యాధునిక ఆయుధాలు ప్రయోగించాయి.ఇరాన్ ఇంధన, సైనిక, అణు మౌలిక సదుపాయాల కేంద్రాలపై ఇష్టం వచ్చినట్టు దాడులు చేశాయి. వీసమెత్తు కవ్వింపు లేకుండా విరుచుకుపడిన ఈ రెండు దేశాలు యుద్ధ రంగంలోనే ఇరాన్ తోకముడిచి తమకు లొంగి పోతుందని, పశ్చిమాసియాలో తమకు ఎదురంటూ ఉండరని అనుకున్నాయి. ఇరాన్ ఆయిల్ నిల్వలన్నీ తన సొంతం అవుతాయని ట్రంప్ ఆశించాడు.అమెరికా ఇజ్రాయెల్ అంచనాలన్నీ తప్పాయి.యుద్ధం వల్ల కలుగుతున్న నష్టకష్టాలను తట్టుకుంటూనే శత్రుదేశాలకు గట్టి సవాలు విసరగలిగింది. చవగ్గా తయారు చేసిన డ్రోన్లతో ఖరీదయిన అమెరికా ఆయుధ నిల్వలను కొంత మేరకు ఖాళీ చేయించగలిగింది. ఈ నేపథ్యంలో విరామం కోసం కాల్పుల విరమణను ప్రకటించి చర్చల నాటకానికి ట్రంప్ తెర లేపాడు. అణ్వస్త్ర తయారీ కార్యక్రమాన్ని ఇరాన్ తనకు తాను వదులుకునేలా చేయడం లక్ష్యంగా చర్చలు నడిపించడం అందుకు అది ససేమిరా నిరాకరిస్తే భూగోళం మీద లేకుండా దానిని తుడిచిపెడతామని బెదిరించడం, దాని రేవులను దిగ్బంధించి నౌకలను నష్టపరచడం వంటి చర్యలకు అమెరికా పాల్పడుతున్నది. ఇస్లామాబాద్ కు దూతలను పంపిస్తూ యుద్ధం కొద్ది క్షణాల్లో ముగిసిపోనున్నదని ట్రంప్ ప్రకటించాడు. బెదిరింపుల నేపథ్యంలో చర్చలు నిష్ఫలమని బలవంతంగా ఒప్పందం పై సంతకం చేయబోమని ఇరాన్ చెప్పేసింది.నీకే కాదు నాకూ భద్రత అవసరమే, అందులో నేనెందుకు రాజీ పడాలి? అని ఎదురు ప్రశ్నిస్తున్నది. ఇప్పుడు ఏమి జరగనున్నది?మళ్ళీ యుద్ధం, మరింత విధ్వంసం, ఆర్థిక సంక్షోభమేనా?

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ ‘ఉష‘ కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# మహిళలకు దొంగనక్క క్షమాపణలు!!

దేశంలో సరికొత్త నాటక రాజకీయాలు అదీ మరోసారి మహిళల పేరుతో మొదలయ్యాయి.ప్రతిపక్షాల మద్దతు లేకుండా వీగిపోతుందని తెలుసు. వేదగణితం ప్రకారం కూడా మూడింట రెండువంతుల మెజారిటీ పాలక కూటమికి లేదు. అయినా కనీసం మాటమాత్రంగా సంప్రదింపులు జరపని అపర ప్రజాస్వామిక వాదులతో కూడిన ఎన్‌డిఏ పక్షాల కారణంగా నారీశక్తి ముసుగులో ప్రవేశపెట్టిన రాజ్యాంగసవరణ బిల్లు వీగిపోయింది.నారీ బిల్లు వీగిపోయిందని కొన్ని మీడియా సంస్థలు శీర్షికలు పెట్టాయి. మహిళల రిజర్వేషన్ బిల్లు చట్టమై గజెట్ నోటిఫికేషన్ కూడా విడుదల అయింది. ఓడిపోయింది మోడీ మరియు మద్దతు ఇచ్చిన ఆత్మాహుతి దళానికి చెందిన చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్‌మోహనరెడ్డి బిల్లు మాత్రమే. కిందపడ్డా నాదే పైచేయి అన్నట్లు జగన్‌మోహనరెడ్డి మాట్లాడుతున్నారు.బిల్లును ఓడించిన పార్టీలు తాము ఏమి సాధించామో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు. మోడీకి మద్దతు ఇచ్చి వ్రతం చెడినా ఫలం దగ్గని ఆ పెద్దమనిషి తానేమి సాధించారో చెప్పాలి. పచ్చి అబద్దాలతో ప్రకటన చేశారు. కేంద్రం ప్రతిపాదించిన 50శాతం పెంపుదలను ఆమోదించి ఉంటే అన్నారు. బిల్లులో అలాంటి పదజాలం ఉందో లేదో కూడా సరిచూసుకోకుండా జనాన్ని, తన గణాలను తప్పుదారి పట్టించారు. బిల్లును ఓడించారంటూ బుడిబుడి రాగాలు తీస్తున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలతో కలసి వైసిపి నాయకులు కూడా సామూహిక రోదన కార్యక్రమాల్లో పాల్గొని ఉంటే జగన్ వ్రతం సంపూర్ణం అయి ఉండేది.దీన్లో కూడా ఎటూ కాకుండా పోయారు.నిడదవోలులో మూడు పార్టీల కూటమి దుకాణం పెడితే దానికి దగ్గరలో అయినా మోడీ ఓదార్పు యాత్రను జగన్ చేపట్టి ఉంటే సార్ధకనామధేయుడై ఉండేవారు. దక్షిణాది, కుటుంబనియంత్రణ పాటించిన ఇతర రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అడ్డుకోవటమే ప్రతిపక్షాలు సాధించిన అంశం. ఇది కూడా అర్ధంగాకపోతే ఎక్కడైనా చికిత్సకు చేర్చటం మంచిది.

ఎప్పటికెయ్యది అప్పటికా మాటలాడి తప్పించుకోవటం, మెప్పు పొందటంలో దేశంలో చంద్రబాబు నాయుడిని మించిన వారు లేరని చెప్పవచ్చు. ఎదుటివారికి కన్ను కొడుతూ వేరే వారితో సంబంధాలు నెరపటంలో దిట్ట. నిడదవోలు ప్రసంగంలో యుపిఏ పాలనలో మహిళా రిజర్వేషన్ గురించి పట్టించుకోలేదని చెప్పారు, సరే, 2014 నుంచి 2023వరకు తొమ్మిదేండ్లు నరేంద్రమోడీ ఏం చేశారన్న ఒక్క ముక్క నోటి నుంచి రాలేదు.రిజర్వేషన్ల బిల్లు చట్టంగా మారిన తరువాత కూడా గురువారం రాత్రి వరకు నోటిఫికేషన్ జారీ చేయని నిర్వాకం గురించి ప్రశ్నించలేదు. ‘‘నోటిఫికేషన్’’ ప్రాధాన్యత ఏమిటో అమరావతి గురించి చూసిన తరువాత చంద్రబాబుకు చెప్పాల్సిన పనిలేదు.తెలుగుదేశం ఉప్పు తిని విశ్వాసంగా ఉన్నవారు అనేక మంది ఉన్నారు. వారిలో జర్నలిస్టు ఆర్‌కె జగమెరిగిన బ్రాహ్మణుడు. ఏం చేద్దాం బ్రదర్ అని చంద్రబాబు అడిగి ఉంటే ఏ సలహా చెప్పేవారో ఆదివారం నాటి కొత్త పలుకు చూసిన తరువాత అర్ధం అవుతుంది.‘‘ కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని స్థితి ’’ అని రాశారు. చంద్రబాబు నాయుడిని చూసి జగన్‌మోహనరెడ్డి సానుభూతి చూపాల్సిన దుస్థితి. అవున్లే బాబుకే తెలియకపోతే దేనికైనా మద్దతు అని ప్రకటించిన వైసిపి నేతలను కనీసం ఈ విషయంలో అయినా తండ్రీ కొడుకులు ఓదార్చి ఉండాల్సింది. తనతో సంప్రదించకుండా మోడీ ఏపనీ చేయరనే ధీమాతో ఉన్న చంద్రబాబు ‘‘కేంద్రమంత్రులకు ఫోన్లు చేసి అన్ని రాష్ట్రాలలో 50శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు ’’ అని ఆర్‌కె ముక్తాయించారు. ఆ ముక్క అసలు బిల్లులో పెట్టలేదని తన పత్రికలోనే రాసిన విషయం తెలియదని అనుకోవాలా ? చంద్రబాబుకు సైతం తెలియదని రాయటం వెనుక ఉన్న అంతరంగం ఏమిటి ? తెలిసి ఉంటే బాబుగారు జాగ్రత్తపడి ఉండేవారు అని భజన చేయటం కావచ్చు.లేకపోతే మీ మద్దతు తీసుకోవటం తప్ప మీరంటే మోడీకి లెక్కలేదు అని ఇరుకున పెట్టటానికి రాసి ఉండవచ్చు. తెనాలి రామకృష్ణ సినిమాలో తాను నియోగినని ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోవచ్చన్న సంభాషణను గుర్తుకు తెచ్చుకోవాలి. కలానికి, కత్తికి రెండు రకాల పదను, ప్రయోజనం దాగి ఉంటుంది.ఆర్‌కె ఏ లక్ష్యంతో రాసినప్పటికీ అది ప్రచురితంగాక ముందు మోడీని బలపరిచిన తెలుగుదేశం, జనసేన వీరాభిమానులందరూ చదివిన తరువాత తమ నేత పలుకుబడిని చూసి నీరులేని బావులను చూసుకొని ఉండి ఉండాలి. ఆత్మగౌరవం, అన్న ఎన్‌టిఆర్ అని జపం చేసే వారందరూ ఆర్‌కె వ్యాఖ్యానం చదివిన తరువాత కూడా మామూలుగానే భజన కొనసాగిస్తుంటే చంద్రబాబు నాయుడి మాదిరి ‘‘స్థితప్రజ్ఞత ’’ సంతరించుకొని ఉండాలి.చంద్రబాబు నాయుడు కూడా బ్యూరోక్రాట్ మాదిరి వ్యవహరించారని ప్రవచించిన ఆర్‌కెకు అంతకు మించిన పెద్ద బ్యూరోక్రాట్ మోడీ గురించి తెలియదనుకోవాలా ? తమను బలపరచటం తప్ప బాబుకు మరోదారి లేదన్నదే మోడీ ధీమా ! గతంలో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ పక్షం మొత్తాన్ని మింగివేసిన మోడీకి ఇప్పుడు తెలుగుదేశం పార్లమెంటరీ పక్షాన్ని స్వాహా చేయటం చిటికెలో పని. చంద్రబాబు అండ్‌కోకు మోడీ ఏం చేసినా బలపరచటం తప్ప మరో మార్గం లేదు. అందుకే అన్నీ తెలిసి రాజ్యాంగసవరణ బిల్లును బలపరచి తన కాళ్లను తానే నరుక్కొనేందుకు కూడా సిద్ధపడక తప్పలేదు.





భవిష్యత్‌లో కూడా జనాభా ప్రాతిపదికన అది 2011 అయినా 2027 లెక్కల ప్రకారమైనా లోక్‌సభ సీట్లను కేటాయించాలని చూస్తే మరోసారి ఇదే సమస్య పునరావృతం అవుతుంది.కుటుంబనియంత్రణ పథకాన్ని అమలు చేసిన తరువాత 1961 71 జనాభాలెక్కల్లో వెల్లడైన వ్యత్యాసాన్ని గమనించి ఇందిరాగాంధీ ముందు చూపుతో రాజ్యాంగ సవరణద్వారా 25 సంవత్సరాల పాటు లోక్‌సభ సీట్ల పెంపుదలను స్థంభింప చేశారు. ఎందుకంటే హిందీని బలవంతంగా రుద్దేందుకు చేసి మూర్ఖపు చర్యతో అంతకు ముందు తమిళనాట తలెత్తిన నిరసన ఏమిటో ఆమెకు అవగతం అయింది.తరువాత వాజ్‌పాయి కూడా ఇతర పార్టీల మద్దతు మీద ఆధారపడిన కారణంగా ఆ కందిరీగల తుట్టెను కదిపేందుకు సాహసించలేదు. మరోసారి పాతిక సంవత్సరాల స్థంభన విధించారు.తన రూటే సపరేటు(ఇతరుల మార్గంలో నడవను) అన్నట్లుగా మోడీ వ్యవహరించారు.ఇరాన్‌తో వ్యవహారంలో జిగినీ దోస్తు డోనాల్డ్ ట్రంప్ అతితెలివి తీరును చూస్తున్నాం.బిజెపి నేతలు కూడా అదే చేశారు. మహిళల రిజర్వేషన్ బిల్లు చట్టరూపం దాల్చింది.దాన్ని ఎవరూ మార్చలేరు. అయినా సవరణ బిల్లు పేరుతో కొన్ని రాష్ట్రాలకు అన్యాయం, కొన్నింటికి విపరీత లబ్ధికలిగే పద్దతిలో సంఖ్య పెంచి జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లంకెపెట్టటమే అసలు వివాదానికి కారణమైంది. మహిళల పేరు చెప్పి భావోద్వేగపూరిత బెదిరింపులకు(ఎమోషనల్ బ్లాక్‌మెయిల్)పూనుకున్నారు. మీరు గనుక మేం చెప్పినట్లు ఆమోదించకపోతే మాకే లాభం అన్నారంటే• అర్ధం ఏమిటి ? మీ గురించి వ్యతిరేకతను రెచ్చగొడతాం అని చెప్పటమే.చిత్తశుద్ది ఉన్నవారెవరైనా అలాంటి పరిస్థితే వస్తుందనుకుంటే వేరే పదజాలాన్ని ఉపయోగిస్తారు. పెంచిన 50శాతం సీట్లను రాష్ట్రాలకు ఇప్పుడున్న సీట్ల దామాషా ప్రకారం కేటాయిస్తామంటే గుడ్డిలో మెల్లమాదిరి అన్ని పార్టీలూ అంగీకరించి ఉండేవి.

అసలు రాజ్యాంగ సవరణ ప్రతిపాదన లేక ముందు అమిత్‌షా మొదలు బిజెపి గల్లీ లీడరు వరకు అన్ని రాష్ట్రాలకు అలాగే పంచుతామని చెప్పారు. తీరా బిల్లులో ఆ ప్రస్తావనే లేదు.రెండు రోజులు పాటు పార్లమెంటులోపలా వెలుపలా ప్రభుత్వ ప్రతిపాదనతో కొన్ని రాష్ట్రాలకు గలిగే నష్టం, లబ్ది గురించి వివరంగా చర్చ జరిగింది. అయినప్పటికీ ఎలాంటి మార్పులు, చేర్పులు చేయకుండా సరిగ్గా ఓటింగ్‌కు వెళ్లే ముందు(తొలుత సాయంత్రం నాలుగు అన్నారు, తరువాత ఆరు, మరోసారి ఏడు అన్నారు) అమిత్‌షా ప్రతిపక్షాలను తీవ్రంగా దుయ్యబట్టి మీరు గనుక మా షరతుకు అంగీకరిస్తే 50శాతం చేరుస్తామని అన్నారు. అంతకు ముందు బిజెపి నేతలు ఇరవై నాలుగు గంటలపాటు అలాంటి లీకులు ఇచ్చారు, చివరికి తమ ప్రభుత్వానికి ఆక్సిజన్ అందిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎంపీలకు అదే చెప్పారు.అయినా బిల్లులో ఎలాంటి మార్పులు చేయకుండా నాటకమాడారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు 2023 నుంచి గజెట్ నోటిఫికేషన్ జారీ చేయకుండా గురువారం రాత్రి ప్రకటించారు. స్వంత మిత్రులనే తప్పుదారి పట్టించి మోసం చేసిన బిజెపి మంత్రుల మాటలను ఎవరు నమ్ముతారు.చివరికి అదే జరిగింది.బిల్లు ఓడిపోయింది. అలాంటి పరిణామం జరుగుతుందని ముందే తెలుసుగనుకనే వారు ప్రతిపక్షాల మీద దుమ్మెత్తి పోసే నినాదాలతో కూడిన ప్లకార్డులను సిద్దం చేసుకొని పార్లమెంటు ప్రాంగణంలో దాచబట్టే వెంటనే నిరసనపేరుతో వీధుల్లో ఊరేగారు. ఇప్పటికైనా నియోజకవర్గాల పునర్విభజన రాష్ట్రాలకు వదలివేసి 543 స్థానాల్లో 33శాతం రిజర్వేషన్ అమలుకు పూనుకోవాలి.2023 చట్టంలో తదుపరి జనాభా లెక్కల తరువాత అమలు అని లంకె పెట్టినందున దాన్ని సవరించేందుకు ఇప్పుడు జరుగుతున్న జనాభాలెక్కల ప్రాతిపదికన పార్లమెంటు సీట్ల సంఖ్యను మార్చకుండా పునర్విభజన చేసేందుకు చట్టసవరణ చేయాలి.అప్పుడు ఎవరికీ ఇబ్బంది ఉండదు. మహిళలూ క్షమించండి అంటూ ప్రకటించిన మోడీ చిత్తశుద్ధికి ఇప్పుడు పరీక్ష ఎదురుకానుంది, వచ్చే పార్లమెంటు ఎన్నికలకు చాలా ముందుగానే జనసంఖ్య ఎక్కడ ఎంత అనేది స్పష్టం అవుతుంది గనుక దానికి అనుగుణంగా లోక్‌సభ, రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు ఎలాంటి ఆటంకం ఉండదు.

ఇక నరేంద్రమోడీ క్షమాపణల చిత్తశుద్ధి బండారం గురించి చెప్పుకోకపోతే సంపూర్ణం కాదు. ఏడాది పాటు ఢిల్లీ శివార్లలో సాగిన రైతాంగ పోరాటానికి తలొగ్గిన నరేంద్రమోడీ మూడు సాగు చట్టాలను వెనక్కు తీసుకొని క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.ఆ ఉద్యమం ముందుకు తెచ్చిన అంశాలలో ఒకటి కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు ఆ డిమాండ్‌ను ముందుకు తెచ్చినప్పటికీ తాను ప్రధాని పదవి స్వీకరించిన తరువాత మిగతా వాగ్దానాల మాదిరే దాన్ని కూడా విస్మరించారు.అయితే రైతుల ఆందోళనను చల్లార్చేందుకు మద్దతుధరల చట్టబద్ధత పరిశీలన పేరుతో 2021నవంబరు 19న ఒక కమిటీని ప్రకటించారు.దానికి 2022 జూలై 22న సభ్యులను ఎంపిక చేశారు.త్వరలో నాలుగో వార్షికోత్సవం జరుపుకోనుంది.అసలా కమిటీ ఏమి చేస్తున్నదో, సమావేశాల పేరుతో కాలక్షేపం, టిఏ, డిఏలు తీసుకుంటున్నది తప్ప చేసిందేమీ లేదు. జరిగిన ప్రతి సమావేశమూ అసంపూర్ణమే, 35 ఉపసంఘాల సమావేశాలు జరిగాయి.చివరి సమావేశం చాలా కాలం తరువాత ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగింది. కమిటీలో ఉన్న అధికారగణ సభ్యులు మార్కెట్ కమిటీల వెలుపల జరిగే లావాదేవీలలో కనీస మద్దతు ధరలను అమలు జరపటానికి విముఖత చూపటంతో ఇతర కమిటీ సభ్యులు తీవ్రంగా విబేధించినట్లు నిర్ధారణగాని వార్తలు. కనీస మద్దతు ధర ఎక్కడైనా రైతులకు దక్కాల్సిందేనని ఐదుగురు సభ్యులు కమిటీ ఛైర్మన్ మీద వత్తిడి తెచ్చినప్పటికీ ఎలాంటి నిర్ణయమూ జరగలేదు. నివేదిక ఇవ్వాలని మోడీ సర్కార్ అడగలేదు, అసలా కమిటీకి ఒక నిర్ణీత గడువును కూడా నిర్ణయించలేదు.రైతుల్లో మహిళలు కూడా ఉన్న సంగతి తెలిసిందే.రిజర్వేషన్లు, కనీస మద్దతు ధరలకు పోటీ పెట్టాల్సిన అవసరం లేదు. చట్టసభల్లో రిజర్వేషన్లతో వారి ప్రాతినిధ్యం పెరుగుతుంది తప్ప ఆర్థికంగా ఒరిగేదేమీ లేదు. అదే పంటల కనీస మద్దతు ధరలకు హామీ ఇస్తే కోట్లాది మంది మహిళా రైతుల జీవితాలు కాస్త మెరుగుపడతాయి.ఈ విషయంలో చిత్తశుద్దిలేని మోడీ సర్కార్ ఇపుడు చట్టసభల రిజర్వేషన్లను ఎలా అమలు జరుపుతుందో చూడాల్సి ఉంది.



**ఎం. కోటేశ్వరరావు**
**8331013288**

# గ్రామాల్లో శివాజీ విగ్రహాలు



తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన శివాజీ మహారాజు విగ్రహాలు ఇటీవల అత్యధిక సంఖ్యలో వెలుస్తున్న దృశ్యం కేవలం ఒక సాంస్కృతిక ఉద్యమం కాదు. అది ఒక లోతైన రాజకీయసామాజిక మార్పిడి - హిందూ ధర్మ సమాజ రక్షణ అనే నేపథ్యంలో దేశభక్తిని తన లక్ష్యంగా చూపించి, వాస్తవంలో హిందూ కాషాయీకరణను గ్రామ స్థాయిలో నాటుతున్న వ్యూహాత్మక ప్రయత్నం. గతంలో స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల విగ్రహాలు ఏకైక గ్రామీణ చిహ్నాలుగా ఉండేవి. ఇప్పుడు ఆ స్థానాన్ని శివాజీ ఆక్రమిస్తున్నారు. ఈ మార్పు లోతును అర్థం చేసుకోవాలంటే, దాని వెనుక ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు, బీజేపీ రాజకీయ లాభాలు, సినిమా సాధనం వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించాలి.

గత కాలంలో గ్రామాల్లో భగత్ సింగ్, జవహర్‌లాల్ నెహ్రూ, డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరా గాంధీ, స్వామి వివేకానందల విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠితమవుతుండేవి. ఇవి భారత స్వాతంత్ర్య పోరాటం, సమాజ సంస్కరణ, లౌకికత్వం, ఐక్యత వంటి విలువలను ప్రతిబింబించేవి. ఈ విగ్రహాలు ఏ ఒక్క మతం లేదా సంప్రదాయానికి పరిమితం కాకుండా, మొత్తం జాతిని ఒక్కటి చేసే చిహ్నాలుగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని శివాజీ విగ్రహాలు ఆక్రమించడం యాదృచ్ఛికం కాదు. ఇది ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలు గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న చురుకైన కార్యక్రమాలు, హిందూ ధార్మిక మహాసభలతో ముడిపడి ఉంది. ప్రతి గ్రామంలో అట్టహాసంగా వేడుకలు, ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ఈ విగ్రహాలను కేవలం చారిత్రక వ్యక్తి కాకుండా, “హిందూ సమాజ రక్షకుడు”గా స్థాపించడం జరుగుతోంది.

ఈ ప్రక్రియకు ఇటీవలి కాలంలో ఒక బలమైన సాంస్కృతిక ఆయుధం లభించింది - ‘చావా’ చిత్రం. గత ఏడాది విడుదలైన ఈ సినిమా శివాజీ తనయుడు శంభాజీ మహారాజు వీరత్వం, ధైర్యం, హిందూ సమాజ రక్షణను కేంద్రంగా చిత్రీకరించి భారతీయ ప్రజల మనసుల్లో గాఢంగా నాటుకుపోయింది. కానీ ఇది ఒక్కటే కాదు. ‘కాశ్మీర్ ఫైల్స్’ (2022), ‘ది కేరళ స్టోరీ’ (2023) వంటి చిత్రాలు కూడా ఇదే వ్యూహంలో భాగమయ్యాయి. కాశ్మీర్ ఫైల్స్ కాశ్మీరీ పండిట్ల బాధలను గ్రాఫిక్‌గా చూపి ముస్లింలను సాధారణీకరించి హింసాత్మకులు, ద్రోహులుగా చిత్రీకరించింది. కేరళ స్టోరీ ‘లవ్ జిహాద్’ అనే వివాదాస్పద థీరీని ఆధారం చేసుకొని ముస్లిం యువకులను హిందూక్రిస్టియన్ అమ్మాయిలను ఆకర్షించి ఉగ్రవాదంలోకి నెట్టేవారిగా చూపి సామాజిక ధ్రువీకరణను రెచ్చగొట్టింది. ఈ చిత్రాలన్నింటినీ భారతీయ జనతా పార్టీ సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. సినిమా ద్వారా సృష్టించిన భావోద్వేగాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం బీజేపీ వ్యూహంలో కొత్త కాదు. కానీ ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఈ చిత్రాలు దేశభక్తిని కాకుండా, హిందూ ధర్మ రక్షణను ప్రధాన థీమ్‌గా ఎత్తి చూపి బీజేపీఆర్‌ఎస్‌ఎస్ కలయిక ద్వారా జరుగుతున్న “కాషాయీకరణ” ప్రక్రియకు బలం చేకూరుస్తున్నాయి.

ఈ వ్యూహం లోతైన అర్థం ఏమిటి? ఇది రాజకీయ లబ్ధి కోసం చేసే లెక్కలు. గ్రామ స్థాయిలో హిందూ ఐక్యతను సృష్టించడం ద్వారా బీజేపీ తన ఓటు బ్యాంకును విస్తరించుకోవాలని చూస్తోంది. దేశభక్తి అనే ఉదాత్తమైన భావనను హిందూ ధర్మ సంరక్షణతో ముడిపెట్టడం ద్వారా, మతపరమైన ధ్రువీకరణను ప్రోత్సహిస్తుంది. ఇది భారతదేశం యొక్క లౌకిక స్వభావాన్ని, సమగ్ర జాతీయతను క్రమంగా కుంచించుతుంది. గతంలో జాతీయ నాయకుల విగ్రహాలు స్వాతంత్ర్య సమరం, సామాజిక న్యాయం, మతనిరపేక్షత వంటి విలువలను ప్రతిబింబించాయి. వాటిని భర్తీ చేస్తున్న శివాజీ విగ్రహాలు మాత్రం ఒక నిర్దిష్ట చారిత్రక సందర్భంలోని మరాఠా యోధుడిని, మొఘల్ సామ్రాజ్యంతో (అంటే ముస్లిం పాలనతో) జరిగిన సంఘర్షణను హిందూముస్లిం దృష్టికోణంలో చూపించడం ద్వారా సమాజంలో ఇప్పటికే ఉన్న విభేదాలను మరింత లోతుగా చేస్తాయి.

ఆర్‌ఎస్‌ఎస్ దీర్ఘకాలిక సాంస్కృతిక ప్రాజెక్ట్ ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామాల్లో ధార్మిక మహాసభలు, కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా హిందూ సమాజాన్ని ఒక రాజకీయ బ్లాక్‌గా మార్చడం జరుగుతోంది. బీజేపీ దీన్ని ఎన్నికల లాభంగా మార్చుకోవడం సహజం. కానీ ఈ ప్రక్రియ దేశం మొత్తం సామాజిక సామరస్యానికి, లౌకిక రాజ్యాంగ విలువలకు ఎంత పెద్ద సవాలుగా మారుతుందో గుర్తించాలి. జాతీయ నాయకుల విగ్రహాలు ఏకత్వాన్ని నిర్మించాయి. శివాజీ విగ్రహాలు మాత్రం ఒక నిర్దిష్ట ధార్మిక గుర్తింపును బలపరుస్తాయి. ఇది భారతదేశం యొక్క వైవిధ్యభరితమైన సమాజాన్ని ఒక ఏకపక్ష హిందూ దృక్పథంతో చూడడానికి దారి తీస్తుంది.

ఈ నేపథ్యంలో ఒక విషయం స్పష్టం - దేశభక్తి నిజమైనది కావాలంటే అది అన్ని వర్గాలను, అన్ని మతాలను కలుపుకొని ఉండాలి. హిందూ కాషాయీకరణ ద్వారా రాజకీయ లాభాలు పొందడం స్వల్పకాలిక విజయం కావచ్చు, కానీ దీర్ఘకాలికంగా దేశ ఐక్యత, సామాజిక స్థిరత్వానికి హాని చేస్తుంది. గ్రామాల్లో శివాజీ విగ్రహాలు ఎంత భారీగా వెలుస్తున్నాయో, అంతగా మనం ఆలోచించాలి - ఇది నిజంగా దేశాన్ని బలపరుస్తుందా, లేక ఒక నిర్దిష్ట రాజకీయ ఎజెండాను గ్రామ స్థాయి నుంచి బలపరుస్తుందా? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడం భారతీయ ప్రజాస్వామ్యం యొక్క భవిష్యత్తుకు కీలకం.



(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

# జాతీయం-అంతర్జాతీయం

## ప్రధాని మోడీపై ఈసీకి 700 మంది కంప్లయింట్..!



**హైదరాబాద్ వుదయం డెస్క్**

పార్లమెంట్ లో మహిళా కోటా బిల్లు వీగిపోయిన తర్వాత ప్రధాని మోడీ జాతి నుద్దేశించిన చేసిన ప్రసంగం వివాదాస్పదంగా మారింది. ప్రధాని ప్రసంగం ఎన్నికల నియమావళిని ఉల్లఘించడమే అని 700 మంది కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లో ఉండగా..

అధికారిక మీడియాలో ప్రధాని మోడీ ప్రసంగించడం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుంది.. చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిందని ఆరోపిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ 700 మందికి పైగా పౌరులు ఈసీకి లెటర్ రాశారు. ఏప్రిల్ 23న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లలో ఎన్నికలు జరగనున్నాయి.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు అమలులో ఉండగా దూరదర్శన్, సంసద్ టీవీ, ఆల్ ఇండియా రేడియో వంటి అధికారిక మీడియాలో మోడీ ప్రసంగం చేయడం ఎనికల ప్రచారం కిందకే వస్తుందని తమ ఫిర్యాదులో ఈసీకి తెలిపారు.

## తమ దౌత్య ప్రతినిధి బృందం పాక్‌కు వెళ్లలేదు: ఇరాన్




**హైదరాబాద్: వుదయం డెస్క్**

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే మొదటి దఫా చర్చల్లో భాగంగా యూఎస్ ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ బృందం, ఇరాన్ ప్రతినిధుల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. గంటలకు పైగా సాగిన చర్చల్లో అంతిమ ఫలితం తెలలేదు.

ఇరువురి డిమాండ్లలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శాంతి చర్చలు విఫలమైయ్యాయి. చర్చల విఫలానికి కారణం మిరంటే మీరు అని రెండు దేశాలు దుమ్మెత్తి పోసుకున్నాయి. తాజాగా ఇరాన్‌యూఎస్‌ల మధ్య రెండు విడత చర్చలపై సందిగ్ధత నెలకొంది. చర్చల కోసం తమ ప్రతినిధులెవ్వరు ఇస్లామాబాద్‌కు వెళ్లలేదని ఇరాన్ పేర్కొంది. ఈ అంశంపై ఎలాంటి వార్తలు వచ్చినా అవి అవాస్తమని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. ''ఇప్పటివరకు ఏ ఇరాన్ దౌత్య ప్రతినిధి బృందంఅది ప్రాథమిక బృందమైనా, ద్వితీయ బృందమైనా, లేదా తొలి మిషన్ అయినా, తదుపరి మిషన్ అయినాపాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్లలేదు. ఎక్స్ వేదికగా పేర్కొందిగత వారం పాక్ వేదికగా జరిగిన మొదటి విడత శాంతి చర్చలు విఫలమైయ్యాయి. యుద్ధ నష్టానికి పరిహారంగా హర్మూజ్ గుండా నౌకల రాకపోకలపై టోల్ ఫీజు వసూలు చేస్తామని.

ఇరాన్ పట్టుబట్టింది. ఆ డబ్బుతో ఇరాన్ పునర్ నిర్మాణానికి వినియోగిస్తామని ఇరాన్ పేర్కొంది. అంతేకాకుండా లెబనాన్ కూడా కాల్పుల విరమణ ఒప్పందంలోకి వస్తోందని, భవిష్యత్‌లో ఇజ్రాయిల్అమెరికా పశ్చిమాసియాపై దండెత్తకుండా తగిన హామీ ఇవ్వాలని పేర్కొంది. కానీ అందుకు ట్రంప్ ససేమీరా అంటూ.. ఇరాన్ సహజ వనరులపై కన్నెశాడు.

ఆ దేశంలో నిల్వ ఉన్నా యురేనియం సంపదను అమెరికా స్వాధీనం చేసుకుంటుందని మొండిపట్టారు.

ఓవైపు చర్చలంటూనే ఇరాన్ ఓడరేవులపై దాడులకు తెగబడింది అమెరికా. యూఎస్ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలను ఖండిస్తూ ఇరాన్ చర్చలకు దూరంగా ఉంటుంది.

## దళితులకు 15 రోజుల్లో అధికారిక క్షమాపణలు



**ఖాట్మండు**

: నేపాల్ కొత్త ప్రభుత్వం, ప్రధానమంత్రి బాలేంద్ర షా 100పాయింట్ల సంస్కరణల ఎజెండాలో భాగంగా, దళితులకు చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలకు 15 రోజులలోపు ''అధికారిక ప్రభుత్వ క్షమాపణ'' జారీ చేస్తుందని ప్రకటించింది. తరతరాలుగా కొనసాగుతున్న కుల ఆధారిత వివక్ష, బహిష్కరణ, అవకాశాల నిరాకరణకు ఇది ఒక చారిత్రాత్మక అంగీకారమని పలువురు అభివర్ణించారు. అయితే ఈ క్షమాపణతో పాటు సామాజిక న్యాయం, సమ్మిళిత పునరుద్ధరణ, చారిత్రక సయోధ్యకు సంబంధించిన చర్యలు కూడా చేపట్టాలని పలువురు కోరుతున్నారు. నేపాల్ ప్రభుత్వం విడుదల చేసిన సంస్కరణల నివేదికలో '' ప్రభుత్వ, సమాజం , విధాన నిర్మాణాల ద్వారా దళితులు, చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలపై జరిగిన అన్యాయం, వివక్ష, అవకాశాల నిరాకరణను మేము అధికారికంగా అంగీకరిస్తాము, సామాజిక న్యాయం, సమ్మిళిత పునరుద్ధరణ, చారిత్రక సయోధ్యకు పునాదిని సిద్ధం చేస్తాము.''

అని పేర్కొంది. నేపాల్ జనాభాలో దళితులు సుమారు 1314 శాతం ఉన్నారు, అయితే రాజ్యాంగ హక్కులు ,కుల వివక్షత , అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టాలు ఉన్నప్పటికీ, వారు అనేక అవమానాలను, బహిష్కరణలను ఎదుర్కొంటున్నారు. దాదాపు 42 శాతం దళితులు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని, అక్షరాస్యత జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, కీలక సంస్థలలో ప్రాతినిధ్యం అసమానంగా తక్కువగా ఉందని ప్రభుత్వం తెలిపింది.

బైతాడిలోని దళిత సొసైటీ డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు సరస్వతి నేపాలీ, తాను చిన్నతనంలో దళిత్ కావడంతో తన సహవిద్యార్థులతో ఒకే కుండ నుండి నీరు తాగడానికి అనుమతించలేదని, నీటి కోసం ఇంటికి నడవాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు.




## చర్చలపై అనిశ్చితి నో అన్న ఇరాన్

**అమెరికా :**

ఆధీనంలో ఇరాన్ కార్గో నౌక మండిపడ్డ టెహ్రాన్ ప్రతీకార దాడులు తప్పవని హెచ్చరిక ఇరాన్‌లో ఇప్పటివరకు 3375 మంది మృతిఇస్లామాబాద్‌కు అమెరికా ప్రతినిధి బృందొం భగ్గుమన్న చమురు ధరలు

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించిన అమెరికా నౌకాదళం తమ దేశానికి చెందిన ఓ కార్గో నౌకపై కాల్పులు జరిపి దానిని స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ మండిపడింది. ప్రతీకార దాడులు చేస్తామని హెచ్చరించింది. నౌకలోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉన్నారని రూఢ చేసుకున్న తర్వాత దాడులకు దిగుతామని తెలిపింది. ఇరాన్ నౌకను అమెరికా స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో పాకిస్తాన్‌లో ఆ రెండు దేశాల మధ్య జరగాల్సిన రెండో విడత చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సీనియర్ అధికారులతో కూడిన బృందం చర్చల నిమిత్తం ఇస్లామాబాద్ చేరుకుంది. అయితే చర్చలకు హాజరయ్యే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం రేపటితో ముగుస్తున్న తరుణంలో చోటుచేసుకున్న తాజా పరిణామాలు పశ్చిమాసియాలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అమెరికా దురాక్రమణపై స్పందిస్తాం : ఐఆర్‌జీ సీగల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో తన నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ భగ్గుమంది. అమెరికా దళాలపై 'అవసరమైన చర్యలు' తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా దళాల దురాక్రమణపై నిర్ణయాత్మ కంగా స్పందించేం దుకు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సిద్ధంగా ఉన్నదని తస్నిమ్ వార్తా సంస్థ తెలియజేసింది. నౌకలో సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఉండడంతో ఇరాన్ ఆచితూచి అడుగులు వేస్తోంది. వారు సురక్షితంగా ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత ఉగ్రవాద అమెరికా సైన్యంపై ఐఆర్‌జీసీ అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆ వార్తా సంస్థ తెలిపింది. ఇలాంటి పరిస్థితులలో రెండో విడత చర్చలకు అవకాశమే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. ఇరాన్ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో గడువులు, అల్టిమేటంలు విధించడంపై తమకు నమ్మకం లేదని ఆయన చెప్పారు. మరోవైపు...చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్నప్పటికీ పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నీవే...కాదు నీవేకాల్పుల విరమణ ఒప్పందం గడువు రేపటితో ముగుస్తున్న నేపథ్యంలో దాని ఉల్లంఘనలపై ఇరాన్, అమెరికా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. 'హోర్ముజ్‌పై బుల్లెట్ దాడి చేయాలని ఇరాన్ నిర్ణయించుకుంది. ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోంది. మేము న్యాయబద్ధమైన, సహేతుకమైన ఒప్పందాన్ని ప్రతిపాదించాం. వారు దానిని అంగీకరిస్తారనే నమ్మకం ఉంది. అలా జరగని పక్షంలో ఇరాన్‌లో ప్రతి విద్యుత్ ప్లాంటును, ప్రతి బ్రిడ్జిని పేల్చివేస్తాం' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆరోపణలు చేశారు. ట్రంప్ ప్రకటనలో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి... కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించింది. రెండోది...పెద్ద ఎత్తున సైనిక చర్యకు అమెరికా సిద్ధంగా ఉంది. కాగా ట్రంప్ ప్రకటనపై ఇరాన్ దీటుగా స్పందించింది. ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై ఓ ప్రకటన చేస్తూ ఇరాన్ ఓడరేవుల దిగ్బంధమే కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు ఉదాహరణ అని తెలిపారు. అమెరికా చర్య చట్టవిరుద్ధమని, అది ఐరాస ఛార్టర్‌కు వ్యతిరేకంగా ఉన్నదని విమర్శించారు.క్షేత్ర స్థాయిలో పరిస్థితి చేయి దాటిపోతున్న తరుణంలో ఈ సందేశాలు వెలువడ్డాయి. హోర్ముజ్‌లో నౌకలను అమెరికా దిగ్బంధించినందునే జలసంధిని మూసేశానని ఇరాన్ తెలిపింది. అమెరికా, ఇరాన్ మధ్య ఇస్లామాబాద్‌లో 21 గంటల పాటు జరిగిన సుదీర్ఘ సంప్రదింపులలో కేవలం పరిమిత అవగాహన మాత్రమే సాధ్యపడింది. ఇరాన్ అనేక రాయితీలు కోరడం, అమెరికా పలు డిమాండ్లను ముందుకు తేవడంతో చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఇరాన్‌పై మరింత ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా హోర్ముజ్ దిగ్బంధనం ఎత్తుగడ పన్నింది. అయితే అది ఫలించకపోగా ప్రతికూల పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓడరేవుల దిగ్బంధం కొనసాగినంత కాలం పాకిస్తాన్‌కు ప్రతినిధి బృందాన్ని పంపేదే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. 'హోర్ముజ్‌ను తెరిస్తే..ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం కొనసాగితే మేము తప్ప అన్ని దేశాలు వ్యాపారం చేసుకుంటాయి'.

అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనపై మండిపడిన ఇరాన్ చర్చల బృందం సభ్యుడు, రాజకీయ విశ్లేషకుడు మహమ్మద్ మరాండీ ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు. 'ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. యూఏఈ, రైన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్‌లను వెంటనే విడిచిపొండి. ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగి అన్నింటినీ ధ్వంసం చేస్తుంది' అని తెలిపారు.ఇరాన్ నౌకపై అనేక రౌండ్ల కాల్పులు... స్వాధీనంగల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం ఆదేశాలను ఇరాన్ నౌక ఉల్లంఘించిందని, అందుకే తమ దళాలు దానిపై కాల్పులు జరిపి ఇంజిన్ గదికి నష్టం కలిగించాయని, ఆ తర్వాత మెరైన్లు నౌకను స్వాధీనం చేసుకున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. హోర్ముజ్ జలసంధి సమీపంలో ఈ ఘటన జరిగింది.

కాగా ఇరాన్ పతాకంతో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను దాటేందుకు ప్రయత్నించిన నౌకకు చెందిన ఇంజిన్ గదిపై అనేక రౌండ్లు కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది.భగ్గుమంటున్న చమురు ధరలుహోర్ముజ్ జలసంధిని ఇరాన్ తిరిగి మూసివేయడంతో అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ఏడు శాతం పెరిగి 96.88 డాలర్లకు చేరింది. ఇరాన్ కార్గో నౌకను అమెరికా స్వాధీనం చేసుకున్న తర్వాత శాంతి ఒప్పందానికి తలుపులు దాదాపుగా మూసుకుపోయిన నేపథ్యంలో సోమవారం చమురు ధరలు మరింతగా పెరిగాయి..

శుక్రవారం నుంచి చమురు ధరలు పెరుగుతూనే ఉండడం గమనార్హం. హోర్ముజ్‌ను తెరుస్తున్నామంటూ ఇరాన్ చేసిన ప్రకటనతో దిగివచ్చిన చమురు ధరలు ఇప్పుడు మళ్లీ పెరుగుతున్నాయి. హోర్ముజ్‌పై నియంత్రణను వదులుకోం :ఇరాన్‌హోర్ముజ్ జలసంధిపై నియంత్రణను వదులుకునే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అది తమ నుంచి విడదీయరాని హక్కు అని ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ ఇబ్రహీం అజిజి చెప్పారు. హోర్ముజ్‌లో నౌకల ప్రయాణంపై ఇరాన్ నిర్ణయం తీసుకుంటుం దని, వాటి రవాణాకు అనుమతులు కూడా ఇస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని చట్టంలో పొందుపరుస్తామని పార్లమెంట్ సభ్యుడు కూడా అయిన అజిజి అన్నారు. జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీకి కూడా ఆయన నేతృత్వం వహిస్తున్నారు. అమెరికాతో జరుగుతున్న యుద్ధం ఇరాన్‌కు అత్యంత వ్యూహాత్మక జలసంధిని ఓ కొత్త ఆయుధంగా అందించిందని ఆయన చెప్పారు. శత్రువును ఎదుర్కోవడానికి అది ఓ ఆస్తిగా మారిందని తెలిపారు.అమెరికా యుద్ధ నౌకల్లో సైనికుల ఆకలి కేకలుప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యంగా చెప్పుకునే అమెరికా.. ప్రస్తుతం తన సైనికులకు కడుపునిండా తిండి పెట్టలేని పరిస్థితుల్లో చిక్కుకుందని వార్తలు వెలువడుతున్నాయి. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్, హిందూ మహాసముద్రంలో మోహరించిన యూఎస్ఎస్ అబ్రహం లింకన్, యూఎస్ఎస్ ట్రిపోలీ వంటి భారీ యుద్ధనౌకల్లో ఆహార సంక్షోభం తలెత్తిందని,

సరిపడా ఆహారం అందక వేలాది మంది సైనికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. ఈ నౌకల్లోని సైనికులకు అరకొరగా భోజనం అందుతోందని, ట్రేలు దాదాపు ఖాళీగా ఉంటున్నాయని నివేదికలు వస్తున్నాయి. తాజా పండ్లు, కూరగాయల సరఫరా నిలిచిపోవడంతో, కేవలం ఉడికించిన క్యారెట్లు, ప్రాసెస్ చేసిన మాంసంతోనే వారు సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

ఈ దుస్థితికి సంబంధించిన ఫోటోలు బయటకు రావడంతో సైనికుల వ్యక్తం చేస్తున్నారు. సోషల్ డియా వేదికగా తమ ఆవేదనను వెళ్లగక్కుతూ ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

## డిలిమిటేషన్‌పై బీజేపీ కుట్రలు అడ్డుకున్నాం: మల్లిఖార్జున ఖర్గే



**హైదరాబాద్: వుదయం డెస్క్**

డిలిమిటేషన్ తో కలిపి మహిళ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో బీజేపీ ప్రవేశ పెట్టిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేటి ముగియనుంది. ఈక్రమంలో పార్టీ తరుపున వెలిచారి నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. సదురు బిల్లుపై చర్చించడానికి ఆల్ పార్టీ మీటింగ్‌ను కూడా బీజేపీ తిరస్కరించిందని ఆయన విమర్శించారు. డిలిమిటేషన్ తో పాటు చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును పెట్టి రాజ్యాంగానికి చేటు చేయాలని ప్రమాదకర ఆటలు ఆడుతుందని ఆయన మండిపడ్డారు. జనాభాను విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించడమే దీని అర్థం. ప్రతిపక్షం ఐక్యంగా నిలవగా, ఢిల్లీలోని కాంగ్రెస్ ముందుండి నడిపించిందన్నారు. అలాగే, ఈ బిల్లును ఓడించడానికి డీఎంకే, టీఎంసీ, ఎస్పీ అన్నీ భుజం భుజం కలిపి నిలబడ్డాయని తెలియజేశారు. ఇది ప్రజా వ్యతిరేకమని, దక్షిణాది వ్యతిరేకమని ఆయన అన్నారు.

## ఉచితాలపై పిల్‌పై స్పందించిన సుప్రీం

**హైదరాబాద్: వుదయం డెస్క్**

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రకటించే ఉచిత హామీలపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) పై సుప్రీంకోర్టు స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ), కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో దీనిని జత చేస్తున్నట్లు కోర్టు పేర్కొంది.ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతుందని, ఇది రాష్ట్రాల అప్పులను పెంచి భవిష్యత్తు తరాలపై పెను భారం వేస్తుందని పిటిషనర్ వాదించారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఇచ్చే హామీల వల్ల ప్రభుత్వానికి ఎంత ఖర్చవుతుంది? ఆ నిధులను ఎక్కడి నుంచి సేకరిస్తారు? అనే విషయాలను స్పష్టం చేస్తూ 'ఆర్థిక ప్రభావ ప్రకటన') సమర్పించాలని కోరారునిబంధనలు ఉల్లంఘించే లేదా ఆర్థికంగా సాధ్యం కాని హామీలు ఇచ్చే పార్టీలపై గుర్తింపు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఎన్నికల ప్రజాస్వామ్యంలో సంక్షేమ పథకాలకు, అనవసరమైన ఉచితాలకు మధ్య ఉన్న సన్నని గీతను ఈ విచారణ తేల్చనుంది. ప్రభుత్వాల ఆర్థిక క్రమశిక్షణను కాపాడటమే లక్ష్యంగా ఈ పిటిషన్ దాఖలైంది. కోర్టు విచారణ అనంతరం కేంద్రం , ఎన్నికల సంఘం ఇచ్చే వివరణలు భారత ఎన్నికల వ్యవస్థలో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉంది.

## ఒక యుద్ధం.. ముప్పేట భారం!

**(వుదయం డెస్క్)**

అమెరికాపై ముప్పేట భారం మోపేలా కనిపిస్తోంది. ఈ యుద్ధం కారణంగా జరిగిన నష్టాన్ని భరించాలని ఆ దేశంపై ఒత్తిడి వస్తోంది. ఇప్పటికే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) బెయిలవుట్ ప్యాకేజీ డిమాండు చేయగా గల్ఫ్ దేశాలు ఆ బాటలోనే పయనించేందుకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు తమ దేశంలో జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండు చేస్తోంది. ఇక యుద్ధం నుంచి నిష్క్రమణ మార్గం మరింత వ్యయంతో కూడుకున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే యుద్ధం కోసం భారీగా ఖర్చు పెట్టిన అమెరికా.. ఈ డిమాండ్లతో ఇబ్బంది పడాల్సి వస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. యుద్ధానికి సాయం చేయాల్సిందిగా గల్ఫ్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో అవే తిరిగి సాయం కోరడం సంచలన విషయమే. సాయం కోరిన యూఏఈ ఈ యుద్ధంవల్ల గల్ఫ్ దేశాల్లో ఒకటైన యూఏఈ తీవ్రంగా నష్టపోయింది. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణుల వల్ల దుబాయ్‌లోని ప్రఖ్యాత కట్టడాలతో పాటు, కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రోజూ మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసే 'ఫజైరా ఆయిల్ టెర్మినల్' ధ్వంసమైంది. అంతేకాకుండా అమెజాన్ డేటా సెంటర్లపై దాడులు జరగడంతో బ్యాంకింగ్ సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. ఈ నష్టాలతోపాటు యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో అనిశ్చితి నెలకొనడంతో పునర్నిర్మాణానికి సాయం చేయాల్సిందిగా అమెరికాతో యూఏఈ చర్చలు ప్రారంభించింది.

యూఏఈ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఖలీద్ మహమ్మద్ బలామా.. అమెరికా ఫెడరల్ రిజర్వ్‌తో 'కరెన్సీ స్వాప్' ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నారు. అంటే అమెరికా.. డాలర్లలో రుణం ఇస్తే యూఏఈ తన సొంత కరెన్సీ దిర్హమ్‌లలో తిరిగి చెల్లిస్తుంది. ఇదే సమయంలో, చమురు లావాదేవీల కోసం డాలర్లకు బదులుగా చైనా కరెన్సీ 'యువాన్'వైపు మళ్లుతామని యూఏఈ సంకేతాలిచ్చింది. ఇది అమెరికాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇదే జరిగితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ తన ప్రాముఖ్యతను కోల్పోయే ప్రమాదం ఉంది. భారీగా అవసరంయుద్ధం ముగిశాక పౌర



భవనాలను, ఇంధన వసతులను పునర్నిర్మించాలంటే భారీగా వ్యయం చేయాల్సి ఉంటుంది.సౌదీ అరేబియా 60 బిలియన్ డాలర్లను ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందులో చమురు మౌలిక వసతులను పునరుద్ధరించడానికే 50 బిలియన్ డాలర్లను వ్యయం చేయాలి. ఇరాన్ డిమాండ్అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి గల్ఫ్ దేశాలైన యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఖతార్, జోర్డాన్ యుద్ధంలో పాల్గొన్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. దీనికి పరిహారంగా 270 బిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండు చేస్తోంది. ఇది హర్మూజ్‌లో వసూలు చేసే టోల్‌కు అదనం.

## చర్చలకు 'యురేనియం' అడ్డంకి



**ఇరాన్ వుదయం డెస్క్**

అమెరికా మధ్య మరో దఫా చర్చలు ఇప్పటిలో కాకపోవచ్చు. చర్చల్లో అమెరికా, ఇరాన్ మధ్య పురోగతి లభిస్తేనే కానీ ప్రస్తుత ప్రపంచ సంక్షోభం సమసిపోదు. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతుండడంతో రెండో దఫా చర్చలపై ఇప్పటివరకు తామెలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి సోమవారం స్పష్టం చేయడం ఈ సందర్భంగా ప్రస్తావించడం ముఖ్య అవసరం. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ఇజ్రాయెల్ అమెరికా కూటమి యుద్ధం ప్రారంభించడం వల్ల ఎలాంటి విపత్కర పరిణామాలు ఎదురవుతున్నాయో అమెరికా, ఇజ్రాయెల్‌తోపాటు ప్రపంచ దేశాలన్నీ అనుభవిస్తున్నాయి. హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో అంతర్జాతీయ చమురు రవాణా స్తంభించింది. గ్రీక్, లైబీరియాకు చెందిన చమురు ట్యాంకర్లు వెనక్కు మరలాల్సి వచ్చింది.

## చైనా నుంచి ఇరాన్‌కు క్షిపణి రసాయనాలు!

ఐక్యరాజ్యసమితిలో యూఎస్ మాజీ రాయబారి, రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పతాకంతో ప్రయాణిస్తున్న 'తౌస్కా' అనే వాణిజ్య నౌకను ఇటీవల అమెరికా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో క్షిపణి తయారీలో ఉపయోగించే రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇటీవల హర్మూజ్ జలసంధిలో అమెరికా స్వాధీనం చేసుకొన్న నౌక చైనా నుంచి ఇరాన్‌కు వెళుతోందని నిక్కీ హేలీ పేర్కొన్నారు. క్షిపణి తయారీలో వినియోగించే రసాయనాలను అందులో తరలిస్తున్నట్లు ఆరోపించారు. నౌకను ఆపాలని యూఎస్ దళాలు అనేకసార్లు హెచ్చరించినా, అది పట్టించుకోలేదన్నారు. దీంతో యుద్ధంలో ఇరాన్‌కు చైనా సైనిక సాయం అందిస్తోందనే విషయాన్ని తోసిపుచ్చలేమని వ్యాఖ్యానించారు. అమెరికా తమ వాణిజ్య నౌకను సీజ్ చేయడంపై ఇరాన్ విదేశాంగ శాఖ తీవ్రంగా మండిపడింది. నౌకను, అందులోని సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచింది

**పెద్దపల్లి- భూపాలపల్లి జిల్లాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 21 (వుదయం జిల్లా ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి భారీగా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల,ఇతర జిల్లాల ప్రజలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా సోదరమణులు, యూత్ కాంగ్రెస్ సోదరులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి పోలీస్ శాఖ సిబ్బందికి మరియు డి. ఎస్. బి. వాలంటీర్స్ కు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.వారి సమన్వయం, క్రమశిక్షణ వల్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని అభినందించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర అభినందనీయమని అన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## లక్ష్యంతో 'ఉపాధి' పనులు పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ/ శాయంపేట, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం శాయంపేట మండలం మైలారం గ్రామంలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే విధానాన్ని, మస్టర్ రోల్స్‌ను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.
సౌకర్యాల కల్పన, పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కూలీలతో ముఖాముఖి పని వేళలు, ఎదుర్కొంటున్న సమస్యలపై కూలీలతో నేరుగా మాట్లాడి ఆరా తీశారు. తవ్విన మట్టిని రైతులు పొలాల్లో వాడుకుంటున్న తీరును అధికారులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు తమ ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆమె స్వయంగా కూలీలకు ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, గ్రామ సర్పంచ్ నూనె దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై ఎర్త్ డే పోస్టర్ ఆవిష్కరణ



**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక ఎర్త్ డే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం, కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలలో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
పోస్టర్‌లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు, సందేశాలు, అలాగే సేంద్రీయ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి సూచనలు ప్రతిబింబించాయని, ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిసిడిఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ఏప్రిల్ 21(వుదయం):** హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్థూపం స్థలాన్ని పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హార్టికల్చర్ పిడి నాగయ్య, తహసిల్దార్ కవిత, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 99 రోజుల లక్ష్యాల సాధనకు సమన్వయమే కీలకం: కలెక్టర్ సత్య శారద



**వరంగల్ స్టాపర్ ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):** ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సంక్షేమ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్, హైస్కూల్ అభివృద్ధి పిల్లలకి చదువుతో పాటు ఆటలపై ఆసక్తి, వక్తృత్వ వ్యాసం, పాటలపోటీలు కూడా, పర్యావరణ పరిరక్షణ లో మేము సైతం అన్నట్లు పిల్లలను చైతన్యం చేసేలా సంక్షేమ వారోత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి కార్యక్రమంలో భాగంగా నిర్ణయించిన 99 రోజుల లక్ష్యాలను కచ్చితంగా సాధించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**శాయంపేట, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున ఆమె శాయంపేట మండలంలోని మైలారం గ్రామం, మండల కేంద్రంలో పర్యటించి పలు విద్యా సంస్థలు, కార్యాలయాలను తనిఖీ చేశారు.

**క్షేత్రస్థాయి పరిశీలన -**
అంగన్వాడీ కేంద్రాల తనిఖీ: మైలారం అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ అభియాన్' యాప్‌లో నమోదైన వివరాలను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. చిన్నారుల అభ్యాస సామర్థ్యాన్ని పరీక్షించేందుకు వారితో ఆంగ్ల పద్యాలను చదివించారు. పాఠశాలల్లో సౌకర్యాలు,
మండల పరిషత్ పాఠశాలలో టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్లకు రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. శాయంపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటగది, స్టోర్ రూమ్, వస్తువుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ, వేసవి సెలవులను సృజనాత్మక పనులకు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ పారిశుధ్యం, మైలారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బ్లీచింగ్ పౌడర్ నిల్వలు, పారిశుధ్య నిర్వహణను సమీక్షించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ,
జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి**
**రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం.సేకరణ లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**కోదాడ ఏప్రిల్ 21(వుదయం):** జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు.
గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసె లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌలిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్పలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.
ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు.
కార్యక్రమములు ఆర్డిఓ సూర్యానారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి**
**విజయం తర్వాత ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలి**
**జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, వుదయం బ్యూరో ఏప్రిల్ 21** ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. విజయం సాధించిన వారిలో మేధస్సు, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కష్టపడే స్వభావమనే మూడు ముఖ్య లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని ప్రోత్సహించారు. ప్రతి విద్యార్థిని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, వాటి సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవిబాబు, కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఆర్జేసీ, స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, అంబేద్కర్ కళాశాల, మోడల్ కాలేజీ ఎస్ఓలు, అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్' : మంత్రి సీతక్క

**నిధుల దుర్వినియోగం చేస్తే అధికారులపై కఠిన చర్యలు**
**మహిళా సంఘాలకు రూ. 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు**
**జూన్ 2 నుంచి కొత్త పెన్షన్ల మంజూరు**
**మల్లూరు, మంగపేట ప్రజా దర్బార్లకు విశేష స్పందన**

**మంగపేట/ములుగు, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** ప్రజల ముంగిటకే పాలనను అందిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడమే 'ప్రజా దర్బార్' ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం రోజున మంగపేట మండలం మల్లూరు, మంగపేట కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజల నుండి మంత్రి వినతులను స్వీకరించారు.
పారదర్శక పాలన నిధుల రక్షణ: గ్రామ పంచాయతీ నిధులు ప్రతి పైసా గ్రామ సభ ఆమోదంతోనే ఖర్చు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నిధులు దుర్వినియోగం చేస్తే అధికారులను సస్పెండ్ చేయడమే కాకుండా, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీరు, విద్యుత్ బిల్లులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే రూ. 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు, కొత్త పెన్షన్లు జూన్ 2వ తేదీ నుంచి అర్హులైన వారందరికీ నూతన పెన్షన్లు మంజూరు చేస్తారు. ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పోడు భూములు, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పోడు భూముల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.
తాగునీటి సరఫరా, వేసవి నేపథ్యంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, ముఖ్యంగా గుత్తి కోయ ఆవాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సుమారు రూ. 70కోట్ల అంచనా వ్యయంతో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేస్తామని, గోదావరి పరివాహక ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా తెలియజేస్తామని, కలెక్టరేట్ లో ఇందుకోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది మహిళలకు మంత్రి ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.

## యాసంగి ధాన్యం సేకరణపై సమీక్ష

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు:**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్లగొండ, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :** నల్లగొండలోని ఇందిరా భవన్ (మంత్రి క్యాంప్ కార్యాలయం)లో యాసంగి వరి ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు జరపాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి జరిగిన ఈ సమావేశంలో మంత్రి పలు కీలక సూచనలు చేశారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తక్షణమే అవసరమైనన్ని లారీలను సమకూర్చాలని, కేంద్రాల్లో రాత్రి-పగలు తేడా లేకుండా లైటింగ్ ఏర్పాటు చేసి, సేకరించిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.ధాన్యం అధికంగా వచ్చే గ్రామాలను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు లారీలను సిద్ధంగా ఉంచాలని, రైతులు రోడ్లపై ధాన్యం పోయాల్సిన పరిస్థితి రాకుండా అవసరమైతే పాఠశాలలు, ఫంక్షన్ హాళ్ల వద్ద కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు నిర్ణీత సమయంలో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సుమారు 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రాజకీయ వ్యాఖ్యలు**
సమీక్ష అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మరియు ఆ పార్టీ అధినేతపై విమర్శలు చేశారు. రాష్ట్రంలో 2039 వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే బలహీనపడిందని, తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని పేర్కొన్నారు.ఆ పార్టీ లోపల కుటుంబ స్థాయిలో విభేదాలు ఉన్నాయని, కేసీఆర్ నిరాశతో మాట్లాడుతున్నారని విమర్శించారు. గత పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, దళితులకు, పేదలకు న్యాయం జరగలేదని ప్రశ్నించారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు.

## బడిని గుడితో సమానంగా చూస్తాను

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**151 మందికి రూ.24.5 లక్షల ప్రోత్సాహకాలు**




**చండూరు ,మునుగోడు, ఏప్రిల్ 21 (వుదయం):** ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు మరోసారి ఆదర్శంగా నిలిచారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం (202526)లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 151 మంది విద్యార్థులకు మొత్తం రూ.24,50,000 నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ప్రథమ స్థానం పొందిన వారికి
రూ.25,000, ద్వితీయ స్థానం వారికి రూ.15,000, తృతీయ స్థానం వారికి రూ.10,000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేశారు.
ఈ సందర్భంగా లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ ద్వారా గతంలోనూ పేద విద్యార్థులకు విస్తృతంగా సహాయం అందించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.
ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అన్నారు. "నేను బడిని గుడితో సమానంగా చూస్తాను. మానవసేవే మాధవసేవ" అని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు తీసుకొస్తున్నామని ఆయన తెలిపారు.గతంలో 10వతరగతి విద్యార్థులకు కూడా నగదు బహుమతులు అందించిన ఫౌండేషన్, ఈసారి ఇంటర్ విద్యార్థులకు సహాయం విస్తరించడం ద్వారా ప్రభుత్వ
విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతోంది. కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ,కౌన్సిలర్లు,సర్పంచులు, విద్యార్థులుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి – జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):** జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఏటీఎంలు మరియు సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు .
రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు..
నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు, తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.
కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## విద్యార్థుల్లో సృజనాత్మక వెలికితీతకే పోటీలు

**పకడ్బందీగా సంక్షేమ వారోత్సవాలు అమలు**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో విద్యార్థులకు వివిధ పోటీలు**
**ఆకట్టుకున్న చిత్రలేఖనం, డిబేట్ ఇతర పోటీలు**
**విజేతలకు బహుమతుల అందజేత**




**రాజన్న సిరిసిల్ల జిల్లా, వుదయం**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీతకే పోటీలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పీఎం శ్రీ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి.. అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ఇప్పటి దాకా చేసిన పనులు వివరిస్తూ.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, అవగాహన కల్పించామని, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అమలు, గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించామని వివరించారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కిచెన్, స్కూల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని పేర్కొన్నారు. టాలెంట్ హంట్ లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి.. వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. అన్ని విద్యాలయాలకు కావాల్సిన మరమ్మత్తుల వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, అన్ని విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేస్తుందని వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు దిన పత్రికలు, కథల పుస్తకాలు చదవాలని సూచించారు. ఆటలు లేదా ఏదైనా ఒక రంగంలో బాగా సాధన చేసి.. రాణించాలని పేర్కొన్నారు. పరిసరాల పై అవగాహన ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని సూచించారు. విలువైన సమయం వృథా చేయవద్దని వివరించారు. విద్యార్థులు అందరూ ఏ నేపథ్యం నుంచి వచ్చినా కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, గురుకులాల డీసీఓ థెరిస్సా, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సిలివేరి లావణ్య, ప్రిన్సిపాల్ బీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 25న జాబ్ మేళా : జిల్లా ఉపాధి అధికారి

**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)**
జిల్లా లోని నిరుద్యోగ యువకులకు మెడ్ ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 25న శనివారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ కంపెనీలో 40 ఫార్మాసిస్టు , 50 ఆడిట్ అసిస్టెంట్, 20 1 సెక్యూరిటీ గార్డు పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 25న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో Room No. 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు..

## పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ



**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బీఎల్ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు కొత్తగా అర్హత పొందిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం మరణించిన వారు డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు అలాగే ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువు లోగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువ ఓటర్లను ప్రోత్సహించాలని సూచించారు బీఎల్ఓ లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా కృషి చేయాలని జిల్లాలో 100శాతం ఓటరు నమోదు కావాలని సంబంధిత అధికారులను బిఎల్ఓ లను ఆదేశించారు ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ తహసీల్దార్లు పాల్గొన్నారు

### బాల్యవివాహాలపై
## అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్**




**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**
అక్షయ తృతీయ పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూల నకు తీసుకోవలసిన చర్యలపై మంగళవారం జనకాపూర్‌లోని బాల రక్ష భవన్‌లో జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, బాల రక్ష భవన్ సిబ్బంది మరియు షూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, అక్షయ తృతీయ శుభ ముహూర్తాల సందర్భంగా బాల్యవివాహాలు జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున సంబంధిత అధికారులు తమ తమ ప్రాజెక్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో రహస్య సమాచారం సేకరణతో పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కమ్యూనిటీ ఇన్వాల్వ్మెంట్ పెంచాలని తెలిపారు. అదేవిధంగా, బాల్యవివాహాలు జరిగితే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు మరియు బాలల మానసిక, శారీరక ఆరోగ్యంపై పడే ప్రభావాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసి, సమగ్రంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ బూర్ల మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పెంటు బాయి, లైలా, షూర్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త బండి సంతోష్ కుమార్ బాల రక్ష భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలతోనే పిల్లల సమగ్ర అభివృద్ధి



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):**
చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాలే సరైన వేదికలని, ప్రైవేటు పాఠశాలల మోజులో పడి పిల్లల భవిష్యత్తును భారంగా మార్చవద్దని ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మపురి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ నాలుగవ కేంద్రంలో టీచర్ జే.మాధవీలత ఆధ్వర్యం లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తాను కూడా అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేసుకు న్నారు. అంగన్‌వాడీల్లో శిక్షణ పొందిన టీచర్లు పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారాన్ని అందిస్తారని, ఇది వారి మెదడు అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజల సేవకే తాము అంకితభావంతో పనిచేస్తు న్నామని అన్నారు. నాలుగవ అంగన్‌వాడీ సెంటర్ సౌకర్యార్థం తన స్వంత ఖర్చుతో రెండు ఫ్యాన్లను అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.తాను కూడా అంగన్‌వాడీ విద్యార్థినేనని గర్వంగా చెబుతానన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వాణిశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కరెంటు, తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రీస్కూల్ పిల్లల కోసం మెదడు అభివృద్ధికి తోడ్పడే అత్యాధునిక లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తోందని, తల్లులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు.రామన్న,కౌన్సిలర్ ముదుసుల.ప్రశాంత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు లు కనకతార, సరిత, హరీష్, ఏఎన్ఎం రాణి, ఏసీడీపీఓ మౌనిక, సూపర్వైజర్లు నీలిమ, కుసుమ, శైలజ, లత, ఆండాలు, స్వప్న, ఆశా కార్యకర్తలు, బాలింతలు, పాల్గొన్నారు.

## నూతన ఆర్డీఓగా పి. జగదీశ్వర్ రావు



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి:**
ఆదిలాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. జగదీశ్వర్ రావు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆర్డీఓకు సూచించారు. ప్రజలకు త్వరితగతిన, మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికై కృషి

**-మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత - శ్రీనివాస్**



**మంచిర్యాల, రామకృష్ణాపూర్, (వుదయం ప్రతినిధి)**
మున్సిపాలిటీలోని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని క్యాతనపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత శ్రీనివాస్ అన్నారు.మున్సిపాలిటీలో 10 వ వార్డ్ కౌన్సిలర్ వీణంక శ్రీనివాస్, 21 వ వార్డ్ కౌన్సిలర్ బబ్బెర స్వర్ణలత లతో కలిసి 22 వ వార్డులో సైతం డ్రైనేజీ వ్యవస్థల శుభ్రపరిచే కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత మాట్లాడుతూ.... వార్డుల్లోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాలువలు, డ్రైనేజీలు శుభ్రపరుస్తున్నామని, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ హాజరయ్యారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన వాతావరణము కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజల ఆరోగ్యమే మొదటి ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

## ప్యాడీ సెంటర్ ను పరిశీలించిన సివిల్ సప్లై కమిషనర్





**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి & కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్మెంట్ సెంటర్, గోకుల్ తాండా పీపీసీ (ఐకెపి) లను మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ప్యాడీ కొనుగోలు కేంద్రాల పని తీరును పరిశీలించారు. ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఓపిఎంఎస్ టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, డీఎం (సివిల్ సప్లైస్), డిఆర్డీవో, డీసీవో, డీఎల్ఎంఓ, ఏడి (మార్కెటింగ్), ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు జాగ్రతలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ :హరిత**



**కాగజ్ నగర్ ( వుదయం ప్రతినిధి )**
ఉపాది హామీ పనికి వచ్చే కూలీలు ఎండ తీవ్రత పట్లా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ మంగలంలోని చింతగూడ గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాది హామీ పని ప్రదేశాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారి, ఈ జి ఎస్, ఎ పి ఓ తో కలిసి కలెక్టర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో ఎంత మంది ఉపాది , హామీ కూలీలు వున్నారు.వారిలో ఎంత మంది కూలీలు ఉపాది పనికి హాజరౌతున్నారు, మిగత వారు రాక పోవడానికి గల కారణాలను ఈ జి ఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కూలికి పని కల్పించాలన్నారు. పని ప్రదేశంలో త్రాగు నీరు, నీడా, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తప్పని సరిగా అందుబాటులో వుండాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాది హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత వారం నుండి రోజు రోజు ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయని వేడి గాలుల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. అనంతరం ఉపాది కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమములో అధికారులు, ఈ జి ఎస్ సిబ్బంది ఉపాది హామి కూలీలు, పాల్గొన్నారు.

## జనగణన బాధ్యతాయుతంగా చేపట్టాలి

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**
జనగణన 2027లో వివరాలను తప్పులు లేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలన్నారు. డిజిటల్ సర్వేపై అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. గత సర్వేల్లో పాల్గొన్న సిబ్బంది అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని తెలిపారు. రెండవ దశ ఫిబ్రవరి 2027లో వ్యక్తులవారీగా సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. అధికారులు ప్రతి కుటుంబం వివరాలు పక్కగా సేకరించి నమోదు చేయాలని సూచించారు. అందరు వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. జనగణను సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు బాధ్యత విధంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తూ సర్వే పూర్తి చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ఇద్దరి అంశాలపై పలు సూచనలు చేశారు. తహసీల్దార్ నవీన్ కుమార్, శిక్షకులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన




**నిజామాబాద్, వుదయం ప్రతినిధి:**
మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. నార్కోటిక్స్ బ్యూరో నిజామాబాద్ జోన్ ఏసీపీ సోమనాథం, ఏ.సీ.పీ ప్రకాష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఐఈఓ రవికుమార్, ఎం.వీ.ఐ శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కో ఆప్షన్ సభ్యులుగా
## నలుగురు నియామకం



**కోరుట్ల (వుదయం ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు తేదీ 21 4 2026 మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో నూతన కో ఆప్షన్ సభ్యులుగా గుండోజి శ్రీనివాస్ సంఘ మాలతి బొద్దూరి సతీష్ కుమార్ అస్మ శాఇస్తా అను నలుగురిని కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించుకొని పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు తీర్మానించడమైనది మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ అహద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహబూబ్‌నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## పేటలో ఏసీబీ దాడులు

◆ వివిధ కార్యాలయాల అధికారులలో గుబులు

నారాయణపేట, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎన్నడూ లేని విధంగా ఏసీబీ అధికారులు మంగళవారం ఉన్నత స్థాయి అధికారి అయిన ఆర్డీఓ 25 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఆర్డీఓ రామచంద్రనాయక్ ఒక్క బర్త్ సర్టిఫికెట్ కోసం ఐదు వేల రూపాయలు చొప్పున 5 సర్టిఫికెట్లకు 25వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

ఈ విషయం జిల్లా మొత్తం వ్యాపించడంతో వివిధ కార్యాలయాలలో పని చేస్తున్న అధికారులలో ఒక్కసారిగా గుబులు పుట్టింది.

కాగా జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల లో నేటికీ అవినీతి లంచగొండితనం కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వారి పైన కూడా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి అధికారులను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాక వివిధ పనులపై కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్న ప్రజలు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన పనులు కావడం లేదని వాపోతున్నారు. కింది స్థాయి కార్యాలయాలతో పాటు ఉన్నత స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఇదే తంతు కొనసాగుతుందని ఏసీబీ అధికారులు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై దాడులు నిర్వహించి లంచం తీసుకున్న అధికారులను పట్టుకోవాలని వారు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



◆ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

జిల్లా లోని అచ్చంపేట కు సంబంధించిన దేవదారికుంట తండా వద్ద ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా సమీక్షించిన జిల్లా కలెక్టర్, అక్కడికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు కోరారుఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించిన జిల్లా కలెక్టర్, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ₹ 2400 రూపాయలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ సూచించారు.

తేమ శాతం 14 శాతం లోపు ఉండే విధంగా పంటను సిద్ధం చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. తేమ శాతం అధికంగా ఉంటే ధర తగ్గే అవకాశాలు ఉన్నందున, ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మొక్కజొన్న నాణ్యతపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టిసారించారు, అలాగే కేంద్రంలో తూకం, నిల్వ, రవాణా వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, తహసీల్దార్ సైదులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సీఈఓ కొమ్ము ఎల్లయ్య, ఆర్ఐ బలరాం, శివ, పీఏసీఎస్ మల్లేష్, రైతులు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయంలో బహిరంగ వేలంపాట

◆ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి వెల్లడి

తాండూరు, వుదయం ఏప్రిల్ 22:

కొత్తలాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వేలంపాట నిర్వహించిన చైర్మన్ ప్రవీణ్ రెడ్డి పటేల్, దేవాదాయ శాఖ ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు టెంకాయలవేలం ప్రక్రియ:ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు విక్రయించే హక్కును సాధారణంగా దేవాదాయ శాఖ బహిరంగ వేలం లేదా ఈటెండర్ ద్వారా ఒక సంవత్సర కాలానికి కేటాయిస్తుంది.గత వేలం వివరాలు: 202425 సంవత్సరానికి గానూ ఆలయ కమిటీ పర్యవేక్షణలో టెంకాయల విక్రయశాల మరియు పూజా సామాగ్రి దుకాణాలకు వేలం నిర్వహించారు.

నిబంధనలు:

వేలంలో గెలుచుకున్న వ్యక్తులు ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారమే భక్తులకు టెంకాయలను విక్రయించాలి.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు,డైరెక్టర్లు కె సుజాత చెవిటి నరసింహులు,జనగుర్తి రాజు చాకలి రాజు, పొట్టి నాయక్ ,గ్రామ పెద్దలు వెంకట్రామ్ రెడ్డి,మాజీ చైర్మన్ బసిరెడ్డి ,వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ సాయిలు,అరుణ్ ,శంషుద్దీన్ శాంతప్ప,జి లాలయ్యగౌడ్,మాజీసర్పంచ్ సాయిలు ,ఈవో శాంత్ గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## గద్వాలలో కార్మిక శాఖలో అవినీతి ఆరోపణలు!

◆ లేబర్ అధికారిపై దర్యాప్తు కోరుతూ సంఘాల ఆందోళన

గద్వాల, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):



జోగులాంబ గద్వాల జిల్లాలోని కార్మిక శాఖ పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్‌పై వివిధ కార్మిక సంఘాలు ఆరోపణలు గుప్పించాయి. ఆయన వ్యవహార శైలిపై దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు సంఘాల నాయకుల ప్రకారం, 2024 సంవత్సరం నుంచి కార్మికులకు సంబంధించిన మరణ పరిహారం (డెత్ బెనిఫిట్స్) కేసులు, లేబర్ కార్డు పనులు సక్రమంగా నిర్వహించబడడం లేదని ఆరోపించారు. కొంతమంది ప్రాధాన్య వ్యక్తులకు మాత్రమే పనులు చేసి, సాధారణ కార్మికుల అభ్యర్థనలను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఫైళ్లను ముందుకు కదిలించేందుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తం చేశారు అలాగే, అనేక ఫైళ్లు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నా రు. ఈ పరిస్థితి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉండి, కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.కాబట్టి, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి నిజానిజాలు వెలికి తీసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ కార్మిక సంఘాలుఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, పివైఎల్ జిల్లా అధ్యక్షులు బిరెల్లి దానయ్య ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

◆ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

మరికల్, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి):



జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో సంక్షేమ వారోత్సవాలు విజయవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 20 నుండి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మరికల్ పిఎం శ్రీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు అలాగే జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలని , కిచెన్ తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటగది, స్టోర్ రూమ్, రైస్ రూమ్ లో బియ్యం చూసినారు, డైనింగ్ హాల్ తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఫ్యాన్స్ లైట్స్ అన్ని ఉన్నాయ్ ప్రిన్సిపల్ నీ అడిగారు. బిల్డింగ్ మొత్తం తిరిగి పర్యవేక్షించారు. మెనూను తప్పక పాటించి పిల్లలకు సమయానికి ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, ప్రిన్సిపాల్ తాసిల్దార్ పి ఆర్ ఈ ఈ ఎంపీడీవో టీచర్లు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలి



◆ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

విద్యార్థులను ఉపాధ్యాయులు అన్ని రంగాలలో తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిపై ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 19,775 మంది విద్యార్థులు చదువుతున్నారని, మొత్తం 192 ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌ఔట్‌లను తగ్గించి, నమోదు (ఎన్రోల్మెంట్) శాతాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రావీణ్యంతో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, భవిష్యత్తులో ఆధునిక సాంకేతికత, యంత్రాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో చదువుతో పాటు మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని అన్నారు. అపజయాల సమయంలో విద్యార్థులకు అండగా నిలిచి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు.విద్యార్థులకు సోషల్ బిహేవియర్, కుటుంబ విలువలు, ఇతరులతో వ్యవహరించే నైపుణ్యాలపై అవగాహన కల్పించాలని, శారీరక శిక్షలు కాకుండా సరైన మార్గదర్శకంతో వారిని సరిదిద్దాలని పేర్కొన్నారు. టీచర్ తలిస్తే రాయిని కూడా వజ్రంగా మార్చగలరు అంటూ ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు. డిజిటల్ బోర్డులు, డిజిటల్ పాఠ్యపుస్తకాల వినియోగంతో విద్యార్థుల ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 50 శాతం నుంచి 94 శాతం వరకు పెరిగినట్లు వెల్లడించారు. శతశాతం కార్యక్రమాన్ని 8, 9 తరగతులకూ విస్తరించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, పాఠశాలల ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరాల కోసం ప్రత్యేక ఫారమ్ రూపొందించామని, అవసరాలను తెలియజేయాలని సూచించారు. అవసరమైన నిధులను సమీకరించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని, దీనికి ఎన్.ఎం. ఎం. ఎస్ పరీక్షల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ట్రిపుల్ ఐటీ శిక్షణలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే బోధన నిర్వహించిన ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రశంసించారు. గవర్నమెంట్ బాలికల జూనియర్ కాలేజీలో 992 మార్కులు సాధించడం లెక్చరర్ల కృషి ఫలితమని పేర్కొన్నారు.జిల్లా విద్యాధికారి ,ఎ.యం.ఓ సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాలల సమస్యలపై పూర్తి వివరాలు అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు వృత్తిపరమైన కోర్సులపై దృష్టి పెట్టేలాగా ప్రోత్సహించాలని, ఈ సంవత్సరం వోకేషనల్ కోర్సుల్లో 1000 మందికి పైగా విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ఏ టి సి సెంటర్‌లో 340 మందికి అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందుతున్నదని చెప్పారు. పాలిటెక్నిక్ కళాశాలలో మంచి సాంకేతిక విద్యా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు గణితం, సైన్స్ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యా, పారిశ్రామిక పరమైన పర్యటనలకు కోసం ఎస్‌డీఎఫ్ నిధులతో ఒక బస్సు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఈ విద్యా యజ్ఞానికి అందరూ చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఎ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్, సి .యం.ఓ సుధాకర్ రెడ్డి, జగపతి రావు, ఫరూక్ హుస్సేన్, వెంకట నర్సయ్య, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి

◆ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, ఏప్రిల్ 21(వుదయం):

విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో, ఏప్రిల్ 20 నుండి 26 వరకు జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా, రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియు ఎంఈఓలతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా వసతి గృహంలోని స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు మరియు పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, వారి సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి పలు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మానసిక, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు క్విజ్ పోటీలు, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు, వీధి నాటకాలు నిర్వహించాలన్నారు. అలాగే సామాజిక న్యాయం, విద్య, పర్యావరణం అంశాలపై తెలుగు, ఆంగ్ల భాషల్లో చర్చలు, ప్రసంగాలు, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియా యాయుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన పాలనతో ప్రతి ఒక్కరికీ సమన్యాయం

### పోలీస్ కో ఆపరేటివ్ కార్య నిర్వాహక సభ్యులకు




◆ ఎస్పీ స్నేహ మెహ్రా సూచనలు

వికారాబాద్,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):



పారదర్శక మైన పాలనతో కింది స్థాయి నుండి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరికీ సమ న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ కో ఆపరేటివ్ కార్య నిర్వాహక సభ్యులకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ అధ్యక్షతన పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన పురోగతిని, సిబ్బందికి అందించిన రుణ సదుపాయాలను మరియు ఇతర సంక్షేమ ఫలాలను కార్యనిర్వాహక సభ్యులు ఎస్పీ కి వివరించారు.

ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. అహర్నిశలు శాంతిభద్రతల పరిరక్షణలో శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తుందని కొనియాడారు. సిబ్బంది పిల్లల చదువుల కోసం మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేయడం, అత్యవసర పరిస్థితుల్లో సభ్యులకు తక్షణ రుణాలు మంజూరు చేయడం, విధి నిర్వహణలో అకాల మరణం సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించడం వంటి కార్యక్రమాలు అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన సభ్యులకు గౌరవప్రదంగా ఆర్థిక బహుమతులు అందజేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.కార్యనిర్వాహక సభ్యులు ఎప్పటికప్పుడు సమావేశమై సరైన ప్రణాళికలు రూపొందించాలని ఎస్పీ ఆదేశించారు. పారదర్శకమైన పాలనతో క్రింది స్థాయి నుండి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ సభ్యులకు సూచించారు . ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి అండగా నిలవడమే సొసైటీ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ బి. రాములు నాయక్ , ఏఆర్ డీఎస్పీ వీరేశ్ , ఆర్ఐ నాగరాజు , జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. అశోక్ , పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సొసైటీ డైరెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిటీసి, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

◆ సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం లో కార్యకర్తలకు, నాయకులకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు

◆ మహిళా బిల్లు విషయం లో బీజేపీ చేసిన కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లండి -

◆ డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి వుదయం, జిల్లా ప్రతి నిది:

సంగారెడ్డి పట్టణం లోని ఓ ప్రైవేట్ హోటల్ లో మంగళవారం సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి తో పాటు జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ , మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, పఠాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం , పార్టీ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచామని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఇంకా నాయకుల మధ్య సమన్వయం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలను చేపట్టినా, ఆ సందేశాన్ని, స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్ళా ల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంటుందన్నారు. కార్యకర్తల కు సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుండే సన్నద్ధం కావాలి, పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు ఉండొద్దన్నారు. నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమే.. కానీ వర్గ పోరు వల్ల పార్టీ కి నష్టం జరుగుతుందన్నారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ లోనే దాదాపు ఇరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ను రైతు బంధు రూపం లో రైతులకు అందించామన్నారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల లో భవిష్యత్తు లో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నరు. సింగూరు ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 200 కోట్లతో సింగూరు ప్రాజెక్టు ను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని అన్నారు. మహిళా బిల్లు కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సెపరేట్ గా బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. డీలిమిటేషన్ ఉన్నా లేకున్నా మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలునిచ్చారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాం, మన బలాబలాలు , లోపాల పై చర్చించుకోవాలి అన్నారు. ప్రభుత్వం ఉన్నది కాబట్టి అభ్యర్థుల ఎంపిక లో పోటీ ఉందని, మన మధ్యే మనకే పోటీ వల్ల పార్టీ కి నష్ట జరుగుతుందన్నారు. మొన్న పార్లమెంట్ లో జరిగిన పరిణామాల ను, ఎందుకు మహిళా బిల్లు ను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందో , మహిళా బిల్లు విషయం లో బీజేపీ కుట్ర లను సైతం పార్టీ పరంగా చర్చ జరగాలి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70% మంది సర్పంచ్ లు గా గెలిచారన్నారు. నాయకుల మధ్య సమన్వయం ఉం డాలి, అన్ని నియోజకవర్గాల్లో సమన్వయం తో పని చేయా లని పిలుపునిచ్చారు. దేశం లో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రం లో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహ పథకాల పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం రైతు బంధు ను కొనసాగిస్తుంది అని వివరించారు. రాష్ట్రం లో ప్రతీ ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు.వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు.నీలం మధు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రం లో జరిగిన కుల గణన ఆధారంగా వచ్చే ఎన్నికల్లో అన్ని కులాల కు సమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ సునీతా పాటిల్, పిసీసి ప్రధాన కార్యదర్శులు తోపాజి అనంత్ కిషన్, చిన్నా ముదిరాజ్, నాయకులు శశికళా యాదవ్ రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారయణ, కొహీర్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాల ప్రారంభోత్సవం

వనపర్తి, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మర్రికుంట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో క్రికెట్, హాకీ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభించిన కలెక్టర్సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని, అందుకే ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు టాలెంట్ ఫెస్ట్ నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి





మర్రి కుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హాకీ మరియు క్రికెట్ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ఈరోజు నుండి ప్రారంభమై ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి కలెక్టర్ పాఠశాల వంటగదిని పరిశీలించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. వంటగదిలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మెస్ కమిటీకి చెందిన విద్యార్థులు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారా లేదా అన్న విషయంపై విచారణ చేశారు.అలాగే సంక్షేమ వారోత్సవాల భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, పాఠశాల సిబ్బంది, అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి నిత్య కళ్యాణానికి భక్తుల భారీ రద్దీ



**భద్రాచలం,ఏప్రిల్21 (వుదయం ప్రతినిధి):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే నిత్య కళ్యాణం కార్యక్రమానికి ఈరోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్కూల్స్, కాలేజీలకు సెలవులు ఉండటంతో కుటుంబ సమేతంగా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారి దర్శనం పొందారు. నిత్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. స్వామివారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు ప్రత్యేక ఆసక్తి చూపుతుండగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి సదుపాయం, వైద్య శిబిరం, శానిటేషన్ వంటి ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఆదేవిధంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తూ, వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచిత భోజనాన్ని అందిస్తున్నారు. ఈ సేవలకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించడం, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.మొత్తంగా స్వామి వారి నిత్యకళ్యాణం భక్తుల ఆనందభాష్పాలతో, భక్తి పరవశంతో విజయవంతంగా కొనసాగుతోంది.

# తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం



**డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ**
**నల్గొండ ఏప్రిల్21 (వుదయం ప్రతినిధి):**

నల్గొండ పట్టణంలోని ఎన్ జీ కళాశాలలో తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ అన్నారు. సోమవారం ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమ్మర్ సెలవుల్లో విద్యార్థులకు యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్గనైజర్ ఫిరోజ్, అనికెట్ గుప్తా రఫీ మాట్లాడుతూ... విశాలమైన ప్రదేశంలో అందమైన బొమ్మలతోపాటు బ్రేక్ డ్యాన్స్, స్కార్పి యోస్, ఎయిర్ బౌన్సర్, మహారాజా ట్రైన్, మేరీ కోలంబస్, తోపాటు ఫుడ్ కోర్ట్ షాపింగ్ లాంటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో నల్గొండ పట్టణ ప్రజలు చిన్నారులు, పెద్దలు, యువతి,యువకులు అందమైన ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు మామిడి క్రాంతి కుమార్, మహ్మద్ మహబూబ్ అలీ, కౌసర్, ఖయ్యూం బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు బిల్లులు ఇవ్వాలి
## 23న ఎంపీడీవో కార్యాలయం ముందు భారీ ధర్నా



**నల్గొండ జిల్లా ఏప్రిల్ 21 (వుదయం వార్త ప్రతినిధి):**

ఉపాధి హామీ పనుల్లో పెండింగ్లో ఉన్న కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ మండలం దండెంపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆమె కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలతో పథకాన్ని బలహీనపరిచిందని, నిధుల వాటాలో మార్పులతో రాష్ట్రాలపై భారాన్ని మోపడం వల్ల పథకం అమలులో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి నుండి పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 23న గురువారం నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోలి నరసింహ, చింత లింగయ్య, మేద గోపాల్, మేక మల్లమ్మ, ఎల్లమ్మ, పిట్టల వెంకటమ్మ, పల్లెబోయిన జయమ్మ, మంగమ్మ, గండమల్ల రాములు, చింత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అక్రమ రవాణా నివారణకు అందరు కృషి చేయాలి
## సిడిపిఓ మెహరున్నిసా



**అవగాహనా కార్యక్రమాల ద్వారా సాధ్యం అవుతుంది ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్**
**ఖమ్మం ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):**

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సత్తుపల్లి , ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ కి మానవ అక్రమ రవాణా పై రెండు రోజుల శిక్షణ ను స్థానిక వేంసూరు మండలం, వేంసూరు రైతు వేదికలో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన చేసిన సిడిపిఓ మెహరున్నిసా బేగం మాట్లాడుతూ....మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే మూడవ అతి పెద్ద నేరంగా ఉందని , సమాజం లో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్న అంగన్వాడీ టీచర్స్ అందరికి అవగాహనా కల్పించాలని ముఖ్యంగా యుక్త వయసు బాలికలు ప్రేమ పెళ్లి, ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని . జీవితం పై ఎలాంటి అవగాహనా లేక పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నారని. అక్కడ ఎన్నో బాధలు అనుభవించి, వ్యాధులబారిన పడి చివరికి చనిపోతున్నారని. కాబట్టి వారికి ఈ సమస్యలపై అవగాహనా కల్పించాలన్నారు. ఏదైన ఆపద, సమస్యలు ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులను గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 100, 1098, 1930 లను సంప్రదించాలని సూచించారు. సురేష్ కుమార్ ప్రజ్వల కోఆర్డినేటర్ : ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆడపిల్లల మహిళల రక్షణ కొరకు స్థాపించబడిందని . పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 32500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపడి పునరావాసం కల్పించడం జరిగిందని. ఇందులో పిల్లల మహిళల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా రిపోర్ట్ చేయడం, ఈ శిక్షణలో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, లైంగిక వ్యాపారంలో మోసపోతున్న అమ్మాయిల పరిస్థితులు ఎలా ఉన్నాయో అలాంటి వాటిని ఆపు చిత్రం ద్వారా, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, గ్రూప్ చర్చల ద్వారా నిర్వహించడం జరిగిందని అక్రమ రవాణాకు లేదా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అయినప్పుడు భయపడకుండా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లో గాని లేదా 100, 1930 టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు భవాని వసంత రాణి కమల మరియు ప్రజ్వల సిబ్బంది భూపాల్ మరియు వేంసూర్ మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# శాఖాహార ర్యాలీని విజయవంతం చేయండి

**పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ**
**దమ్మపేట ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి ):**


మందలపల్లి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో మందలపల్లి లోగల శ్రీ బాలాజీ పిరమిడ్ ధ్యాన మందిరం నందు ఏప్రిల్ 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు 7 రోజుల జ్ఞాన సప్తాహం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, కోటి పూజలకు, కోటి స్తోత్రములకు, కోటి జపాలకు సమానమైనది ధ్యానం అన్నారు. సర్వరోగ నివారిణి, సత్యజ్ఞాన ప్రసాదిని, సకల బోగకారిణి అని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, నిత్య




జాగరూకత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, బుద్ధిసూక్ష్మత, అంతర్గత పరివర్తన ద్వారా సరైన ఆధ్యాత్మిక అవగాహన, ఆత్మజ్ఞానం లభిస్తాయి అని తెలియజేశారు. ఏప్రిల్ 22వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి దమ్మపేట శివాలయం వద్ద ప్రారంభం అయ్యే శాఖాహార ర్యాలీలో ప్రజలను పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని లు తెలియజేశారు. ర్యాలీ అనంతరం తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు భూపతిరాజు, ఉపాధ్యక్షులు హనుమంతరావు, జాతీయ శాకాహార మూవ్మెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్ లచే జ్ఞాన సందేశాలు ఇవ్వబడతాయి అని వారు తెలియజేశారు

# అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి వెంకట్ రెడ్డికి సన్మానం

**కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీ నాగరత్నం**
**నల్లగొండ జిల్లా ఏప్రిల్ 21 వుదయం వార్త ప్రతినిధి ):**



నల్లగొండ పట్టణ కేంద్రంలో ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో జరిగిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో ప్రసంగించిన రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...నల్లగొండ ఉమ్మడి జిల్లా నుండి సూర్యాపేట జిల్లా బోనగిరి జిల్లా నుండి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను సంబోధిస్తూ భవిష్యత్ కాలంలో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని వారిని సన్మానించి వారిని ఉద్దేశిస్తూ మంత్రి మాట్లాడుతూ...కష్టానికి మారుపేరు వడ్డెరులు చిన్న చిన్న కాంట్రాక్టు పనులతో పాటు నిరంతరం కష్టపడుతూ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి రావలసిన పెండింగ్ బిల్లు అన్నింటిని విడుదల చేశాం వచ్చే నెలలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టులలో వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం వడ్డెరలకు సంబంధించి ఏ సమస్య ఉన్న వారిని సీఎం దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరిస్తానల్గొండ జిల్లా కేంద్రంలో వడ్డరుల సంక్షేమ సంఘం భవనాన్ని పూర్తి చేయిస్తా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీ నాగరత్నం ప్రతినిధులు కార్పొరేటర్లు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

# పచ్చని భద్రాద్రి వైపు అడుగులు
# రేలా మొక్కలతో ప్రకృతి సోయగం



**భద్రాచలం,ఏప్రిల్21 వుదయం ప్రతినిధి):**

భద్రాచలం శ్రీరామాలయం పరిసర ప్రాంతాలలో "గ్రీన్ భద్రాద్రి" కార్యక్రమం కింద నాటిన రేలా మొక్కలను ప్రముఖ పర్యావరణ ప్రేమికులు డా. గోళ్ల భూపతి రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పెరిగిన మొక్కలు ఇప్పుడు వృక్షాలుగా మారి చూపరులను ఆకట్టుకోవడంతో పాటు, భక్తులకు చల్లని నీడను అందిస్తున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.
ప్రత్యేకంగా ఈ చిత్రంలో కనిపిస్తున్న రేలా చెట్టు గిరిజనులు అత్యంత ప్రేమించే మొక్కగా ప్రసిద్ధి చెందింది. ఋతువుల మార్పును తెలియజేసే ఈ రేలా చెట్టు శుభ సూచకంగా భావించబడుతుండటం విశేషం. ప్రకృతి అందాలను మరింతగా పెంచే ఈ చెట్లు భద్రాచలం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా మారుతున్నాయి.
ఈ సందర్భంగా డా. గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ, 2012 సంవత్సరం నుంచి "గ్రీన్ భద్రాద్రి" సంస్థ నిరంతరంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తోందని తెలిపారు. పొగడ, రేలా, స్పతోడియా, బహునియా, మిల్లింగ్టోనియా, ట్రిపలరస్ వంటి వివిధ రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ భద్రాద్రిని పచ్చని ప్రదేశంగా తీర్చిదిద్దడంలో సభ్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.
అంతేకాకుండా, భవిష్యత్తులో మరింత విస్తృతంగా మొక్కలు నాటడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మొక్కలకు హాని కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ కృష్ణార్జున రావు, స్థానిక భక్తులు, పర్యావరణ మిత్రులు పాల్గొని మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రం పచ్చదనంతో మరింత అందంగా మారాలని అందరూ ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# బెస్ట్ అవైలబుల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు ప్రవేశాలు
## అందుబాటులో 156 సీట్లు : ఐటిడీఏ పీడీ రాహుల్



**భద్రాచలం, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):**

202627 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ పథకం ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో చదువుతున్న గిరిజన పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు కల్పించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ పథకంలో భాగంగా 3వ తరగతికి 78 సీట్లు, 5వ తరగతికి 39 సీట్లు, 8వ తరగతికి 39 సీట్లు కేటాయించబడగా, మొత్తం 156 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారములు సహాయ గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయాలు అయిన దమ్మపేట, భద్రాచలం, ఇల్లందు ప్రాంతాలలో అందుబాటులో ఉంటాయని, అలాగే డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్), ఐటిడీఏ, భద్రాచలం కార్యాలయంలో కూడా పొందవచ్చని తెలిపారు.
దరఖాస్తు సమర్పణలో భాగంగా విద్యార్థి కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా పొందినది) తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు వార్షిక ఆదాయం రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000 లోపు ఉన్నవారు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు.పూర్తి చేసిన దరఖాస్తులను 07 మే 2026 లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడీఏ, భద్రాచలం కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. నిర్ణీత గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని హెచ్చరించారు.ప్రవేశాల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా లాటరీ విధానంలో నిర్వహించబడుతుందని, మే 14, 2026న ఐటిడీఏ కార్యాలయం, భద్రాచలంలో ఈ ఎంపిక ప్రక్రియ జరగనుందని తెలిపారు. ఇంకా బోల్డ్ హెడ్‌లైన్‌లు లేదా చిన్న సబ్ హెడ్‌లైన్‌లతో మరింత స్ట్రాంగ్‌గా కూడా మార్చి ఇస్తాను

# నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**సామాజిక కార్యకర్త**
**కర్నాటి శ్రీహరి డిమాండ్**
**నాంపల్లి, ఏప్రిల్ 21 (వుదయం):**

మండల కేంద్రమైన నాంపల్లిలో తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కర్నాటి శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. హామీలకే పరిమితం.. ఆచరణలో శూన్యం!నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై పాలకపక్ష నేతలు ఇస్తున్న హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని ఆయన విమర్శించారు. 202526 విద్యా సంవత్సరం ముగిసి, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమ



వుతున్నా కళాశాల ఏర్పాటుపై స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హామీలు ఇచ్చే నాయకులు, గెలిచిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విద్యకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల
, ప్రస్తుత జూనియర్ కళాశాల భవనంలోనే తరగతులు నిర్వహించుకునే వెసులుబాటు ఉందని ఆయన సూచించారు.మూడు మండలాలకు ప్రయోజనంనాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే కేవలం స్థానికులకే కాకుండా, పొరుగున ఉన్న మర్రిగూడ, గుర్రంపోడ్ మండలాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. గతేడాది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదని, ఈ ఏడైనా ప్రభుత్వం స్పందించి డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఉన్నత చదువుల కోసం ఎదురుచూస్తున్నాను.

# చెత్త డంప్ యార్డ్ నుంచి గ్రీన్ జోన్‌గా గోదావరి తీర ప్రాంతం

**భద్రాచలం అభివృద్ధికి మైలురాయి**
**– సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట**
**భద్రాచలం, 21 ఏప్రిల్ 2026, వుదయం ప్రతినిధి):**

భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున దశాబ్దాలుగా చెత్త డంపింగ్ యార్డ్‌గా ఉన్న ప్రదేశం ఇప్పుడు గ్రీన్ జోన్‌గా మారుతూ అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తెలిపారు. ఐటిడీఏ పీవో బి. రాహుల్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మద్దతుతో సబ్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ చేపట్టిన సమగ్ర "గ్రీన్ అండ్ క్లీన్" కార్యక్రమం వల్ల ఈ మార్పు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.మంగళవారం సబ్ కలె




క్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గత ఏడాది నుంచి చేపట్టిన పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ 2025 అక్టోబర్, 2026 ఫిబ్రవరి నెలల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి దాదాపు 100 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. అదే సమయంలో అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో 10,000 యూకలిప్టస్ మొక్కలను గ్రామపంచాయతీ సహకారంతో నాటించడం జరిగిందని తెలిపారు.
దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించేందుకు నవంబర్, డిసెంబర్ 2025 నెలల్లో భారీ యంత్రాలను వినియోగించి క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు.మొత్తం మీద, ఒకప్పుడు చెత్త డంపింగ్ యార్డ్‌గా ఉన్న ప్రదేశం ఇప్పుడు ప్రకృతి వనంగా మారుతున్న ఈ మార్పు అభివృద్ధి చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలవనుందని అభిప్రాయపడుతున్నారు.

# కామ్రేడ్ లెనిన్ 156 వ జయంతి.
## సిపిఐ ఎంఎల్ ఆవిబ్రవ దినోత్సవం జయప్రదం చేయండి




**గంగారం ఏప్రిల్ 22(వుదయం):**

మహా ఉపాధ్యాయుడు. కామ్రేడ్ లెలిన్ 150వ జయంతి.సిపిఐ ఎంఎల్
ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగారం మండల కేంద్రంలో మంగళవారం నాడు జెండా ఆవిష్కరణ సదస్సును. జయప్రదం చేయాలని. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న పిలుపునిచ్చారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో పుల్లన్న మాట్లాడుతూ. భారత దేశ విముక్తి ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాల కై వర్గరాయత సమాజ నిర్మాణమే లక్ష్యంగా 1969 లో సిపిఐ ఎంఎల్ పుట్టకొచ్చిందని.
దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో వర్గ రహిత సమాజా నిర్మాణం కోసం భూమి భుక్తి విముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవమే లక్ష్యంగా పోరాడి అనేకమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిందన్నారు. ఏప్రిల్.22 నా సాయంత్రం గంగారం మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ సదస్సును ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని. పుల్లన్న కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటన్న. ఈసం సారయ్య. జగ్గారావు. సువర్ణపాక పుల్లక్క. బాబి. సోమన్న బుచ్చి రాములు. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యోగ వర్గం సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు**
**పిట్టల అర్జున్**
**దమ్మపేట ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్రంలో కార్మిక ఉద్యోగ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మండల కేంద్రమైన దమ్మపేటలో మంగళవారం సిఐటియు మండల కమిటీ సమావేశం సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని నిన్న విద్యుత్ కార్మికులు సమ్మె నిర్వహిస్తే రేపు ఆర్టీసీ కార్మికుల కూడా సమ్మెబాట పట్టుకున్నారని అన్నారు. ఇప్పటికే నెల నెల వేతనాలు అంద లేదని స్కీం వర్కర్లు మున్సిపల్ కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే శరణమని ఒక్కొక్క రంగం సమ్మె బాట పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం లాగానే ఉద్యోగ కార్మికులు సమస్యల పట్ల పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తే
కార్మిక ఉద్యోగ వర్గాలు తగిన సమయంలోరేవంత్ సర్కారు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, కవులూరి రామకృష్ణ,ఈశ్వరమ్మ, రాములమ్మ,విజయలక్ష్మి,యశోద, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**చండూరు, ఏప్రిల్ 21 (వుదయం):**

మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో గుండ్రపల్లి గ్రామ సీనియర్ నాయకుడు కాసాల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తిరుమణి జంగయ్య, ముక్కముల జైకిషన్, భూషిపాక పెద్ద అంజయ్య, భూతరాజు సీతారాములు, దామెర రవి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.
కార్యక్రమంలో భూతరాజు అంజనేయులు, కాసాత్రి పాండురంగారెడ్డి, నరేందర్, నరేష్, శివ, యనయ్య, అంజి, శేఖర్, భిక్షమయ్య,
శ్రీను, మయ్య, వెంకన్న, నాను రంగారెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ జయంతి ఏర్పాట్లు ప్రారంభం



**చండూరు , ఏప్రిల్ 21 (వుదయం):**

రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ జయంతి ఏర్పాట్లు చండూరులో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించి, భగీరథ చిత్రపటాలు, కండువాలను మండలంలోని పలు గ్రామాల ప్రతినిధులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా
జిల్లా కార్యవర్గాన్ని విస్తరించి ఉపాధ్యక్షులుగా నేర్లకంటి సుధాకర్ సగర, పెండెం వెంకటేష్ సగర, కొలుగూరి రామకృష్ణ సగర, ఆలేటి జగన్ సగర, చింతల నిరంజన్ సగర, గంట శ్రీను సగరలను, కార్యదర్శులుగా ఉంగరాల సైదులు సగర, గంట వెంకన్న సగర, నేర్లకంటి శంకరయ్య సగర, బలుగురి లక్ష్మయ్య సగర, కల్లెట్ల రాజు సగర, రాసాల వెంకన్న సగర, పెండ్యాల నాగరాజు సగరలను ఏకగ్రీవంగా నియమించారు. కొత్తగా నియమితులైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈనెల 23న జరగనున్న భగీరథ జయంతిని జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని రవికుమార్ పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు, ర్యాలీలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్, కల్లెట్ల మారయ్య, చంద్రకళ, జోగుడెం సర్పంచ్ ఆలేటి యాదయ్య, కొట్టాల సర్పంచ్ లింగయ్య, తదితరులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం

### రెండింట్లో లివర్ ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?



దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ సమస్య ఉన్నట్లు అంచనా. బయటకు సన్నగా కనిపించినప్పటికీ, అంతర్గతంగా అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోవడం దీనికి ప్రధాన కారణం. అధిక కార్బొహైడ్రేట్లు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి.. ఇవన్నీ లివర్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ పరిస్థితిలో సరైన ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమవుతాయి. లివర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారాల్లో ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం రెండూ శక్తివంతమైన పానీయాలు అని చెప్పవచ్చు. వీటి పోషక విలువలు, ప్రయోజనాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంలో రెండూ కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.ఉసిరి రసం..ఉసిరి రసం లివర్ ఆరోగ్యానికి బలమైన సహాయకారిగా పనిచేస్తుంది. ఇది విటమిన్ సి ని సమృద్ధిగా కలిగి ఉంటుంది. నారింజ కంటే దాదాపు 20 రెట్లు ఎక్కువగా ఆ విటమిన్ ఉంటుంది. అలాగే టానిన్స్ వంటి ప్రత్యేక సమ్మేళనాలు లివర్‌లో హానికర పదార్థాలు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ఉసిరి ఎక్స్‌ట్రాక్ట్ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లను తగ్గించడంలో సహాయ పడుతుంది. ఇక గోధుమ గడ్డి రసాన్ని గ్రీన్ బ్లడ్ గా పిలుస్తారు. ఇందులో సుమారు 70 శాతం క్లోరోఫిల్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని ఆల్కలైన్ స్థితిలో ఉంచడంలో సహాయపడుతుంది. పరిశీలనల ప్రకారం, దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే లివర్ ఎంజైమ్‌ల స్థాయిలను సమతుల్యం చేయవచ్చు. ఇవి లివర్ ఇన్‌ఫ్లమేషన్ (వాపు)కు సూచికలు.గోధుమ గడ్డి రసం..ఉసిరి రసం వల్ల లిపిడ్ నియంత్రణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి లివర్ కణాల నష్టాన్ని తగ్గిస్తుంది. అందుబాటులో సులభంగా లభించటం వల్ల దీన్ని దీర్ఘకాలిక అలవాటుగా మార్చుకోవచ్చు. గోధుమ గడ్డి రసం కణ స్థాయిలో డిటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. క్లోరోఫిల్ అధికంగా ఉండటం వల్ల శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహకరిస్తుంది. అలాగే లివర్ ఎంజైమ్‌లను నియంత్రించి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ ను పెంచి ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. దీనిలోని బయో ఫ్లేవనాయిడ్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.ఏది ఉత్తమం..ఈ రెండింటిలో ఏది మంచిదంటే, ఉసిరి రసం ఫ్యాటీ లివర్ నియంత్రణలో ఎక్కువగా ప్రభావవంతమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా లివర్‌లో కొవ్వు తగ్గించడంలో ఇది కొంత మెరుగైన ఫలితాలు ఇస్తుంది. అయితే మరింత సమగ్ర ప్రయోజనం కోసం, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఉదయం ఖాళీ కడుపుతో 15 మి.లీ ఉసిరి రసం, 15 మి.లీ గోధుమ గడ్డి రసం కలిపి గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకునే ముందు, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. నియమిత ఆహారం, వ్యాయామం, సమతుల జీవనశైలి కలిపి లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## వారాల పాటు ఈ గింజలను తినండి..

చిన్నగా కనిపించే ఒక సూపర్ ఫుడ్ శరీరంలో కేవలం రెండు వారాల్లో మార్పులు తీసుకురాగలదా? అవును, అది చియా గింజల వల్ల సాధ్యమే. పోషక విలువలతో నిండిన ఈ గింజల్లో ఫైబర్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలి లేకుండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. జీర్ణక్రియ మెరుగుపడేందుకు.. అలాగే జీర్ణక్రియ మెరుగుదల విషయంలో చియా గింజలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి ద్రవ్యంలో కరిగే ఫైబర్‌ను అధికంగా కలిగి ఉండటం వల్ల నీటిని పీల్చుకుని జెల్ రూపంలో మారుతాయి. దీంతో మలబద్ధకం తగ్గి, క్రమబద్ధమైన విసర్జనకు సహాయపడుతుంది. అంతేకాకుండా, గట్‌లోని మంచి బ్యాక్టీరియాకు పోషణను అందించి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. అదేవిధంగా హృదయ ఆరోగ్యానికి కూడా చియా గింజలు మేలు చేస్తాయి. వీటిలో ఉన్న ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లు, ద్రవ్యంలో కరిగే ఫైబర్,



యాంటీ ఆక్సిడెంట్లు కలిసి చెడు కొలెస్ట్రాల్ (*ఐ*) స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది.షుగర్ లెవల్స్ తగ్గేందుకు..రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా ఇవి కీలకంగా పనిచేస్తాయి. చియా గింజలలోని ద్రవ్యంలో కరిగే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మది చేస్తుంది. దీంతో కార్బోహైడ్రేట్ల శోషణ ఆలస్యమై, భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ ఒక్కసారిగా పెరగకుండా అడ్డుకుంటుంది. ఇక చియా గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం తీసుకోవడం ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను నీరు లేదా పాలతో కలిపి తీసుకుంటే, వాటి పూర్తి పోషక ప్రయోజనాలను పొందవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

## అధికంగా చెమట పట్టడం

చెమట పట్టడం శరీరం సహజంగా ఉష్ణోగ్రతను నియంత్రించుకునే విధానం. చర్మంలో ఉన్న స్వేద గ్రంథులు చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఇవి శరీరం మొత్తం ఉన్నప్పటికీ నుదురు, చంకలు, అరచేతులు, పాదాలు వంటి భాగాల్లో ఎక్కువగా ఉంటాయి. చెమటలో నీరు మాత్రమే కాకుండా ఉప్పు కూడా ఉంటుంది. చెమట ఆవిరైపోతే చర్మం చల్లబడుతుంది, దీంతో శరీర ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉంటుంది. అయితే చెమట కేవలం చల్లబరచడం మాత్రమే కాదు, అది ఆరోగ్యం గురించి కూడా ముఖ్యమైన సంకేతాలు ఇస్తుంది. చెమటను ఒక సైలెంట్ బయోమార్కర్ గా పరిగణిస్తారు. హార్మోన్ అసమతుల్యతల నుంచి మెటబాలిక్, న్యూరాలజికల్ సమస్యల వరకు అనేక గోప్యమైన ఆరోగ్య సమస్యలను ఇది తెలియజేస్తుంది. మొత్తం శరీరానికి చెమట పడితే..మొత్తం శరీరానికి అధికంగా చెమట పట్టడం (హైపర్‌హైడ్రోసిస్) ఒక హెచ్చరిక సంకేతంగా భావించాలి. చల్లని గదిలో లేదా విశ్రాంతి సమయంలో కూడా చెమట ఎక్కువగా పడితే, అది హైపర్‌థైరాయిడిజం, డయాబెటిస్, ఇన్ఫెక్షన్లు, మెనోపాజ్ లేదా లింఫోమా వంటి వ్యాధుల సూచన అయ్యే చాన్స్ ఉంటుంది. ఇలాంటి చెమట రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తే వైద్యుడిని సంప్రదించడం అవసరం. చేతులు, పాదాలు లేదా ముఖం వంటి నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే చెమట రావడం ఫోకల్ హైపర్‌హైడ్రోసిస్ గా పిలుస్తారు. ఇది సాధారణంగా ప్రమాదకరం కాకపోయినా, మానసిక ఒత్తిడి, ఆందోళనలతో సంబంధం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరిలో హార్మోన్ మార్పులు లేదా కొన్ని మందులు తీసుకోవడం వల్ల కూడా ఇది పెరుగుతుంది. రాత్రిపూట చెమటలు (నైట్ స్వెట్స్) ఒక ముఖ్యమైన సంకేతం. చల్లని వాతావరణంలో కూడా చెమటతో మెళకువ రావడం ట్యూబర్క్యులోసిస్ వంటి ఇన్ఫెక్షన్లు, థైరాయిడ్ సమస్యలు, మెనోపాజ్, లింఫోమా వంటి వ్యాధులను సూచించే అవకాశాలు ఉంటాయి. ఇది బరువు తగ్గడం, అలసట, జ్వరం వంటి లక్షణాలతో ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు.తక్కువ చెమట పడితే..కొంతమందికి చెమట తక్కువగా పడుతుంది (అన్హైడ్రోసిస్). ఇది నరాల దెబ్బతినడం, చర్మ వ్యాధులు లేదా జన్యుపరమైన సమస్యల వల్ల అయ్యే అవకాశాలు ఉంటాయి. చెమట తక్కువగా పడితే శరీరం చల్లబడలేక హీట్ ఎగ్జాస్షన్, హీట్ స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. చెమట చాలా ఉప్పుగా ఉండటం లేదా చర్మంపై తెల్లటి మచ్చలు ఏర్పడటం అధిక ఎలక్ట్రోలైట్ నష్టాన్ని సూచిస్తుంది. ఎక్కువ సేపు చెమట పట్టే వారు సోడియం లోపం (హైపోనాట్రేమియా) ప్రమాదంలో ఉంటారు. చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం (పాల్పిటేషన్స్), ముఖం ఎర్రబడటం వంటి లక్షణాలు హార్మోన్ లేదా రక్తనాళ సమస్యలను సూచిస్తాయి. ఫియోక్రోమోసైటోమా వంటి అరుదైన ట్యూమర్లు లేదా హైపర్‌థైరాయిడిజం ఈ లక్షణాలకు కారణం అవుతాయి. ఇవి సాధారణంగా అధిక రక్తపోటు, తలనొప్పి, బరువు తగ్గడం వంటి లక్షణాలతో కూడి ఉంటాయి. చెమట వాసనలో మార్పులు కూడా అనారోగ్య సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అసాధారణమైన, గట్టిగా ఉండే వాసన మెటబాలిక్ లేదా హార్మోనల్ మార్పులను సూచిస్తుంది. డయాబెటిస్ లేదా కిడ్నీ వ్యాధుల్లో లోహం లేదా అమోనియా వాసనలా అనిపిస్తుంది. కొన్ని మందులు లేదా ఇన్ఫెక్షన్లు కూడా చెమట వాసనను మారుస్తాయి. చెమటను నిర్లక్ష్యం చేయకుండా, దాని విధానంలో మార్పులను గమనించడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.



## వేసవి తాపానికి నిమ్మ రసాలు


వేసవి తాపం నుంచి ఉపశమనం పొందాలంటే రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. అలాంటివాటిలో నిమ్మకాయ ఒకటి. ఇందులో సహజంగా ఉండే సి విటమిన్ శరీరాన్ని సంరక్షించడంలో మేలు చేస్తుంది. నిమ్మకాయతో చేసే వివిధ రకాల జ్యూసులు ఇలా తయారుచేసుకోవచ్చు.పెప్పర్ లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను చొప్పున ఉప్పు, మిరియాల పొడి, చాట్ మసాలా వేసి బాగా కలపాలి. ఇందులో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉండడమే కాకుండా వేసవి తాపం నుండి ఉపశమనం ఇస్తుంది.పుదీనా లెమన్ వాటర్ : ముందుగా పది నుంచి పన్నెండు పుదీనా ఆకులు, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను ఉప్పు మిక్సీజార్‌లో వేసి రుబ్బుకోవాలి. లేదా దంచుకోవచ్చు. ఒక గ్లాసు మంచినీళ్లు తీసుకొని అందులో ఈ పేస్టు, రెండు టీ స్పూన్ల నిమ్మరసం, పావు టీ స్పూను జీలకర్ర పొడి కలిపాలి. రెండు ఐస్ క్యూబ్స్ వేస్తే చల్లగా తాగేయొచ్చు.జీరా లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు టీ స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూన్ చొప్పున ఉప్పు, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. ఈ నీళ్లల్లో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉంటుంది.



## గ్లోకోమా లక్షణాలు ఇవే..

### ముందుగా స్పందించకపోతే శాశ్వత అంధత్వం వచ్చే అవకాశం..

గ్లోకోమా ప్రపంచవ్యాప్తంగా శాశ్వత అంధత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా నిలుస్తోంది. ప్రపంచంలో 80 మిలియన్లకు పైగా ప్రజలను ఇది ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో గ్లోకోమా రోగులలో దాదాపు 90 శాతం మందికి ఇది ఉన్నట్లు కూడా తెలియకపోవడం ఆందోళనకర విషయంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దృష్టి లోపాలలో దాదాపు 80 శాతం వరకు సరైన సమయంలో గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. కానీ లక్షణాలు ఎక్కువగా కనిపించకపోవడం వల్ల చాలామంది తీవ్రమైన దృష్టి నష్టం జరిగిన తర్వాతే వైద్యులను సంప్రదిస్తున్నారు. గ్లోకోమా ఒకే ఒక్క వ్యాధి కాదు. ఇది కళ్లలోని ఆప్టిక్ నర్వ్‌ను (కంటి నుండి మెదడుకు సమాచారాన్ని పంపించే నాడి) ప్రభావితం చేసే వ్యాధుల సమూహం. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం లేదా నాడికి సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల ఈ నాడి క్రమంగా దెబ్బతింటుంది. వయస్సు పెరగడం ఒక ముఖ్యమైన ప్రమాద కారకం అయినప్పటికీ, శిశువులు, పిల్లలు, యువతలో కూడా ఈ వ్యాధి కనిపించే అవకాశం ఉంది. మసక దృష్టి..గ్లోకోమా ప్రారంభ దశలో కనిపించే ముఖ్య హెచ్చరికలలో ఒకటి మసక దృష్టి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల స్పష్టంగా కనిపించకుండా ఉండటం జరుగుతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా కళ్లద్దాలు మార్చుకున్నా మసక దృష్టి తగ్గకపోతే, వెంటనే కంటి నిపుణుడిని సంప్రదించడం అవసరం. ఇంకో ముఖ్య లక్షణం కాంతుల చుట్టూ వలయాలు కనిపించడం. ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్ల చుట్టూ హాలోస్ కనిపించడం గ్లోకోమాకు సంకేతంగా భావించాలి. ఇది కంటి ఒత్తిడిలో మార్పులను సూచిస్తుంది, డ్రైవింగ్ వంటి పనుల్లో ఇబ్బందులను కలిగిస్తుంది. తలనొప్పులు కూడా గ్లోకోమాతో సంబంధం ఉండే అవకాశాలు ఉంటాయి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల తరచుగా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి కొన్నిసార్లు స్వల్పంగా ఉండొచ్చు, కానీ కాలక్రమేణా తీవ్రంగా మారుతుంది. టన్నెల్ విజన్ మార్పు..తలనొప్పితో పాటు దృష్టి మార్పులు లేదా కంటి అసౌకర్యం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని రకాల గ్లోకోమాలో, ముఖ్యంగా యాంగిల్–క్లోజర్ గ్లోకోమాలో, కంటి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఇది గుచ్చినట్లుగా లేదా మంటగా అనిపిస్తుంది. ఇలాంటి తీవ్రమైన నొప్పి ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం అత్యవసరం. వ్యాధి ముందుకు సాగుతున్న కొద్దీ పక్కదృష్టి తగ్గిపోవడం కూడా గమనిస్తారు. దీనిని టన్నెల్ విజన్ అని పిలుస్తారు. దృష్టి పరిధి క్రమంగా కుచించుకుపోతూ చివరికి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.వైద్య పరీక్షలు చేయించుకోవాలి..40 సంవత్సరాల పైబడిన వారు, డయాబెటిస్ ఉన్నవారు, అధిక మైయోపియా ఉన్నవారు లేదా కుటుంబంలో గ్లోకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి ఒత్తిడి కొలత, ఆప్టిక్ నర్వ్ పరీక్షలు వంటి సమగ్ర పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. త్వరగా గుర్తించడం ద్వారా చూపును కాపాడుకోవడం సాధ్యమవుతుంది. భారతదేశంలో అంధత్వాన్ని తగ్గించడానికి సమగ్ర చర్యలు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం, కంటి వైద్య శిబిరాలు, మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ముఖ్యం. అలాగే కటారాక్ట్, గ్లోకోమా, డయాబెటిక్ రెటినోపతి వంటి వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. తక్కువ ఖర్చుతో చికిత్సలు, కళ్లద్దాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల కంటి ఆరోగ్యాన్ని రక్షించవచ్చని నిపుణులు చెబుతున్నారు.



## రోజు 2 లేదా 3 కప్పుల కాఫీ తాగితే డిప్రెషన్ తగ్గుతుంది..

ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్–2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు. ఇటీవల జరిగిన ఒక భారీ స్థాయి అధ్యయనం ప్రకారం, రోజుకు 2–3 కప్పుల కాఫీ తాగడం ఆందోళన (ఆంక్జైటీ), డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. కి చెందిన పరిశోధకులు 4.61 లక్షలకుపైగా ఆరోగ్యవంతుల డేటాను విశ్లేషించారు. వీరిని సగటున 13.4 సంవత్సరాల పాటు పరిశీలించారు. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ఇందులో కాఫీ వినియోగం, మానసిక ఆరోగ్యానికి మధ్య జీ–ఆకార సంబంధం ఉందని తేలింది. అంటే మితమైన మోతాదులో కాఫీ తాగినవారికి అత్యధిక ప్రయోజనం కనిపించినట్లు స్పష్టమైంది.తగ్గిన ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం..రోజుకు 2–3 కప్పుల కాఫీ తాగినవారిలో ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ తాగిన వారిలో కూడా రిస్క్ తక్కువగా ఉంది. అయితే మూడు కప్పుల కంటే ఎక్కువ తాగ డం వల్ల ఇతర అదనపు ప్రయోజనం ఏమీ కనిపించలేదు. అలాగే డీకాఫ్ కాఫీ (కెఫీన్ లేకుండా) తీసుకున్నవారిలో ఈ రక్షణాత్మక ప్రభావం కనిపించలేదు. దీంతో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. పరిశోధకుల ప్రకారం కెఫీన్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంపై ప్రభావం, న్యూరోట్రాన్స్‌మిటర్లపై ప్రభావం వంటి అంశాలు మూడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. భారంగా మారుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు..అయితే ఈ అధ్యయనం కారణ–ఫలిత సంబంధాన్ని పూర్తిగా నిరూపించలేదని కూడా వారు స్పష్టం చేశారు. మెదడు పనితీరును నేరుగా కొలవలేదు. గత దశాబ్దంలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెద్ద భారం అవుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే జీవనశైలి, ఆహార పు అలవాట్లలో మార్పులు వంటి నివారణ చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.



## వీటి విషయంలో ఈ అపోహలు వద్దంటున్నారు!

వేసవి కాలంలో విరివిగా వచ్చే మామిడి పండ్లంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి! అయితే కొంతమంది మాత్రం ఈ పండు తింటే వేడి చేస్తుందని, ఇందులో అధిక చక్కెరలు, కొవ్వు పదార్థాలు ఉంటాయని.. వీటిని పూర్తిగా దూరం పెడతారు.. మరికొంత మంది తినాలనిపించినా ఆ కోరికను అదుపు చేసుకుంటూ చాలా మితంగా తింటుంటారు. మరి, నిజంగానే మామిడి పండు తింటే వేడి చేస్తుందా? వీటిలోని అధిక కొవ్వులు బరువు పెరిగేలా చేస్తాయా? ఇలా చాలామందిలో నెలకొన్న సందేహాలపై నిపుణులేమంటున్నారో తెలుసుకుందాం రండి.. మామిడి పండు తింటే మొటిమలొస్తాయి.. మామిడి పండ్లు వేడి చేస్తాయని, వాటిని తినడం వల్ల శరీరంలో వేడి పెరిగి.. ఫలితంగా మొటిమలొస్తాయని చాలామంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. ఇంకా చెప్పాలంటే వీటిలో పుష్కలంగా ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు.. వంటివన్నీ చర్మ ఆరోగ్యానికి మరింతగా దోహదం చేస్తాయంటున్నారు. అయితే ఇప్పటికే మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలతో బాధపడే వారు వీటిని మరీ ఎక్కువగా తీసుకోకుండా మితంగా తినడం ఉత్తమం అని చెబుతున్నారు. మామిడి పండ్లలో క్యాలరీలు, చక్కెరలు అధిక మొత్తంలో ఉండే మాట వాస్తవమే.. అలాగని దాని అర్థం బరువు పెరుగుతామని కాదు.. మితంగా తీసుకున్నంత వరకు ఈ పండ్లు మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చుతాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా 'ఎ', 'సి' విటమిన్లు.. ఐరన్, పొటాషియం, కాపర్, బయోయాక్టివ్ సమ్మేళనాలు.. వంటివన్నీ శరీరానికి తగిన మోతాదులో వీటి నుంచే అందుతాయట! కాబట్టి వీటిని పక్కన పెట్టి మామిడి పండ్లు తినాలన్న కోరికను చంపుకోకుండా.. మితంగా ఈ పండ్ల రుచిని ఆస్వాదించమంటున్నారు. చాలామందికి ఉండే సందేహం ఇది. అయితే ఇందులోని పోషకాలు సాధారణ వ్యక్తులకు ఎంత అవసరమో.. గర్భిణులకూ అంతే అవసరం! అయితే ఇప్పటికే అధిక బరువు, జెస్టేషనల్ డయాబిటీస్‌తో బాధపడే గర్భిణులు వీటిని అమితంగా కాకుండా మితంగా.. అది కూడా పగటి పూట.. వ్యక్తిగత వైద్యుల సలహా మేరకు తీసుకోవడం మంచిది అంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడం, దాన్ని శక్తిగా మార్చడంలో జీర్ణ వ్యవస్థ ఎంత బిజీగా ఉంటే శరీరంలో అంత వేడి జనిస్తుందంటున్నారు నిపుణులు. అంటే వేళాపాళా లేకుండా ఎప్పుడూ ఏదో ఒకటి నమలడం, అమితంగా ఆహారం తీసుకోకూడదని దీన్ని బట్టి అర్థమవుతుంది. అంతేతప్ప మామిడి పండ్లు తినడానికి, శారీరక వేడికి సంబంధమే లేదంటున్నారు. అయితే వీటిని ఎక్కువగా తీసుకోకుండా ఉండడం ఉత్తమం అంటున్నారు. ఇంకా ఈ విషయంలో సందేహంగా ఉంటే.. మామిడి పండ్లను కాసేపు చల్లటి నీటిలో నానబెట్టి.. ఆపై తీసుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు. మామిడి పండ్లను పూర్తిగా పండిన తర్వాతే ఫ్రిజ్‌లో పెట్టమంటున్నారు నిపుణులు. అప్పుడే అవి మరింత రుచిగా ఉంటాయంటున్నారు. అలాగే ఈ పండ్లకు ఎంత గాలి తగిలితే అవి అంత తాజాగా, రుచిగా ఉంటాయట! కాబట్టి వీటిని ప్లాస్టిక్ కవర్లు, బ్యాగుల్లో అస్సలు నిల్వ చేయకూడదని, తద్వారా అవి త్వరగా పాడైపోతాయని చెబుతున్నారు.



## బీవోఎం లాభం 2,014 కోట్లు




ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీవోఎం) అంచనాలకు మించి రాణించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.2,014 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,493 కోట్ల లాభంతో పోలిస్తే 35 శాతం ఎగబాకినట్టు బ్యాంక్ వెల్లడించింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.7,711 కోట్ల నుంచి రూ.8,693 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.6,731 కోట్ల నుంచి రూ.7,755 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించింది. గత త్రైమాసికంలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.74 శాతం నుంచి 1.45 శాతానికి దిగొచ్చాయని పేర్కొంది.







# వెండి వెలుగులు.. రూ.4,300 పెరిగిన కిలో ధర

న్యూఢిల్లీ: బంగారం, వెండి మళ్లీ పరుగులు పెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు నిలకడగా ఉన్నప్పటికీ దేశీయంగా రిటైలర్లు, స్టాకిస్టులు అధికంగా కొనుగోలు జరపడంతో ధరలు భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.4,300 ఎగబాకి రూ.2,57,300కి చేరుకున్నది.అంతకుముందు ఇది రూ.2.53 లక్షలుగా ఉన్నది. వెండితోపాటు బంగారం కూడా అధికమైంది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 అందుకొని రూ.1.57 లక్షల కు చేరుకున్నది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ వెండి 1.09 డాలర్లు లేదా 1.35 శాతం తగ్గి 79.71 డాలర్లకు పడిపోగా, బంగారం 4,805.09 డాలర్లకు చేరుకున్నది.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటం, పలు దేశాల ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో పసిడికిడిమాండ్ పడిపోయిం దని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్: లీజింగ్ లావాదేవీల్లో స్వల్ప తగ్గుదల!



ఆఫీస్ స్పేస్‌కు పడిపోతున్న డిమాండ్.. దేశంలో వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో నెలకొన్న ప్రతి కూల పరిస్థితులకు అద్దం పడుతున్నది. అమెరికాకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ సోమవారం భారతీయ ఆఫీస్ మార్కెట్‌పై ఓ నివేదికను విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి–మార్చి త్రైమాసికానికిగాను వచ్చిన ఈ రిపోర్టులో హైదరాబాద్ సహా దేశంలోని 7 ప్రధాన నగరాల్లో కార్యాలయ స్థలాల లీజింగ్ 1 శాతం క్షీణించినట్టు తేలింది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యం లో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చే ఆఫీస్ స్పేస్ సైతం గతంతో పోల్చితే 36 శాతం తగ్గుముఖం పట్టినట్టు వెస్టియన్ పేర్కొన్నది. 21.53 మి.చదరపు అడుగులు హైదరాబాద్, ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబై, చెన్నై, బెంగళూరు, పుణె, కోల్‌కతా నగరాల్లో ఈ జనవరి–మార్చిలో 21.53 మిలియన్ చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరిగినట్టు వెస్టియన్ వెల్లడించింది. అంతకుముందు త్రైమాసికంతో చూస్తే ఇది 1 శాతం తక్కువ. అలాగే మార్కెట్‌లోకి ఈ మార్చితో ముగిసిన 3 నెలల కాలంలో కొత్తగా 9.70 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. మునుపటితో పోల్చితే 36 శాతం పతనమైంది. కాగా, ఏడాది ప్రాతిపదికన మాత్రం ఆఫీస్ స్పేస్ లీజింగ్ 20 శాతం, కొత్త సరఫరా 2 శాతం పెరిగినట్టు వెస్టియన్ పేర్కొన్నది. ఈ క్రమంలోనే 'భారతీయ ఆఫీస్ మార్కెట్ ఇప్పటికీ బాగానే ఉన్నది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక–రాజకీయ సవాళ్ల ప్రభావం లేదు' అని వెస్టియన్ సీఈవో శ్రీనివాస రావు అన్నారు.

హైదరాబాద్‌లో..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత దాదాపు పదేండ్లపాటు హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ హాట్‌కేకుల్లా అమ్ముడుపోయింది. అన్ని రంగాల వ్యాపార, పారిశ్రామిక వర్గాలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకొనేందుకు పోటీపడ్డారు. విస్తరణ దిశగా అడుగులు వేశారు. అయితే అప్పటితో పోల్చితే ఇప్పుడు ఆ స్థాయిలో జోరు కనిపించడం లేదు. నిజానికి నాడు మార్కెట్‌లో ప్రతికూల పరిస్థితులున్నా.. వాటిని అధిగమించి అన్ని నగరాల్లోని అవకాశాలను హైదరాబాద్ అందిపుచ్చుకున్నది. కానీ నేడు ఆ రకమైన ఆకర్షణ, వాతావరణం ఇక్కడ లేదన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ, రియల్టీ వర్గాలతోపాటు సర్వత్రా వ్యక్తమవుతుండటం గమనార్హం. మొత్తానికి నిర్మాణ రంగంలో ఈ నిస్తేజం ఇలాగే కొనసాగితే.. అనుబంధ రంగాలూ కునారిల్లడం ఖాయమే అంటున్నారంతా.


# ముందుంది.. డీజిల్ ధరల వాత!



ఇరాన్‌పై అమెరికా – ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా పెరిగాయి. ఉద్రిక్తతలకు ముందు బ్యారెల్ చమురు ధర 70 డాలర్ల లోపు ఉండగా.. ప్రస్తుతం 95 డాలర్ల సమీపంలో ఉంది. ఇటీవల 100 డాలర్లు మించింది కూడా. మన దేశీయ చమురు అవసరాల్లో 85% పైగా దిగుమతులే తీరుస్తున్నందున, అధిక ధరల ప్రభావం ఇప్పటికే కనపడుతోంది. దిగుమతుల బిల్లు పెరుగుతుండటంతో.. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇది అవరోధంగా నిలవొచ్చు. అయితే ముడిచమురు ధర పెరిగినా, పెట్రోల్–డీజిల్ రిటెయిల్ ధరలను ఇప్పటివరకు ప్రభుత్వం పెంచలేదు. ఫలితంగా ఇంధన రిటెయిల్ విక్రయ సంస్థలునష్టపోతున్నాయి. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించినా, ఆ రూపేణ ఈ సంస్థలకు కలిగే ఉపశమనం స్వల్పమే అంటున్నారు. ప్రస్తుత పరిస్థితి మున్ముందూ కొనసాగకపోవచ్చని.. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తయ్యాక (ఈనెల 29).. పెట్రోలు, డీజిల్ ధరలను పెంచొచ్చనే ఆందోళనలు వాహన యజమానుల్లో ఉన్నాయి. తమిళనాడు, పశ్చిమబెంగాల్ లాంటి కీలక రాష్ట్రాల ఎన్నిక పూర్తయ్యేవరకే, పెట్రో ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ అంచనాలే నిజమై పెట్రోలు, డీజిల్ ధరలను ఇంధన రిటెయిల్ సంస్థలు పెంచితే.. నాలుగేళ్ల లోనే ఇది తొలిసారి అవుతుంది. ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరిగి.. ఆర్థిక వ్యవస్థపైనా భారం పడే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని పెట్రోలు బంకుల్లో.. ఒక్కో ట్రక్కుకు ఇంత డీజిల్ మాత్రమే నింపుతామని అనధికారిక పరిమితులు ఉంటున్నాయని ట్రక్కుల యజమానుల సంఘాలు చెబుతున్నాయి. దీంతో తరచు పెట్రోలు బంకుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని.. పైగా క్యూలైన్లు పెద్దగా ఉంటుండటంతో, సరకు రవాణాలో జాప్యం జరుగుతోందని అంటున్నాయి. సరఫరాలు తక్కువగా ఉండటమే ఈ పరిస్థితికి కారణమంటున్నారు. ఎన్నికలయ్యాక డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శైలేంద్ర గుప్తా పేర్కొంటున్నారు. సరఫరాలు లేక ఇప్పటికే 10% ట్రక్కులు నిలిచిపోగా, డీజిల్ ధర పెరిగితే ఈ సంఖ్య 30 శాతానికి చేరొచ్చని అంచనా వేశారు.

# శాంతి చర్చల ఆశలు.. మార్కెట్లకు ఊపిరి!

దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీ లాభాల్లో ట్రేడవుతున్నాయి. మంగళవారం ఉదయం ట్రేడింగ్ స్త్ర) ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య శాంతి చర్చలు జరగవచ్చన్న ఆశలు, అంతర్జాతీయంగా తగ్గుతున్న ముడిచమురు ధరలు లాంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్ ను బలపర్చాయి. దాంతో సూచీలు పరుగులు తీస్తున్నాయి. సెన్సెక్స్ దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలో తొలిసారి 79,000 మార్క్‌ను దాటింది.ట్రేడింగ్ ప్రారంభమైన కాసేపటికే సెన్సెక్స్ 450 పాయింట్ల లాభంతో 79,000 మార్కును దాటింది. నిఫ్టీ కూడా 135 పాయింట్లు పెరిగి 24,500 మార్కును దాటింది. మధ్యాహ్నం 12 గంటలకు సెన్సెక్స్ 650 పాయింట్లకు పైగా లాభంతో 79,200 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా నిఫ్టీ కూడా 175 పాయింట్లకుపైగా లాభంతో 24,542 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. రంగాల వారీగా చూస్తే రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, మెటల్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలో కొనుగోళ్ల జోరు కనిపించింది.అయితే ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ వంటి కొన్ని షేర్లు నష్టాల్లో ఉన్నాయి. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికాతో శాంతి చర్చలకు హాజరయ్యేందుకు ఇరాన్ సుముఖత చూపుతున్నట్లు వచ్చిన నివేదికలు గ్లోబల్ మార్కెట్లకు ఊతమిచ్చాయి. మరోవైపు సోమవారం నాటి ట్రేడింగ్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,059.93 కోట్ల విలువైన షేర్లను అమ్మగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2,966.89 కోట్లను పెట్టుబడిగా పెట్టారు.అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 0.93% తగ్గి ౹94.59కి చేరింది. మార్కెట్‌లో అస్థిరతలు పెరగడం, ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో లాభాల స్వీకరణకు అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ఉండగా.. సోమవారం అమెరికా మార్కెట్‌లు స్వల్ప నష్టాలతో ముగిశాయి.




# సెంట్రల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్‌గా పిచ్చయ్య బాధ్యతలు

ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ హెడ్‌గా జనరల్ మేనేజర్ పిచ్చయ్య ఎం బాధ్యతలు స్వీకరించారు. 1993లో బ్యాంకులో చేరిన ఆయనకు మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని ఏడు రీజియన్ల కార్యకలాపాలను ఆయన పర్యవేక్షించనున్నారు. బ్యాంక్ వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా ఈ జోన్‌లో బ్యాంకింగ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పిచ్చయ్య ఎం తెలిపారు.








## ముంబయిలో క్రికెటర్ యూసుఫ్ పఠాన్ బంధువులపై కేసు నమోదు

క్రికెటర్ యుసుఫ్ పఠాన్‌పై మామ, బావమరిదిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరికొందరిపై కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..ఇటీవల యూసుఫ్ ఖాన్ అనే వ్యక్తి కారులో ప్రయాణిస్తుండగా రోడ్డుపై గుంతలోని నీరు యూసుఫ్ పఠాన్ సమీప బంధువు షోయబ్‌పై పడ్డాయి. దీంతో ఆగ్రహించిన షోయబ్ అతడి బంధువులు యూసుఫ్ ఖాన్‌తో గొడవకు దిగి దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు యూసుఫ్ పఠాన్ మామ ఖలీద్‌తో పాటు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రెండో వన్డేలో బంగ్లా విజయం



న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్న బంగ్లాదేశ్.. తొలి వన్డేలో ఓడినా సోమవారం జరిగిన రెండో మ్యాచ్‌లో మాత్రం సత్తాచాటింది. కివీస్‌ను ఆ జట్టు 6 వికెట్ల తేడాతో చిత్తుచేసి సిరీస్‌ను 1–1తో సమం చేసింది. మొదట బంగ్లా బౌలర్లు పర్యాటక జట్టును 48.4

ఢాకా : సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్న బంగ్లాదేశ్.. తొలి వన్డేలో ఓడినా సోమవారం జరిగిన రెండో మ్యాచ్‌లో మాత్రం సత్తాచాటింది. కివీస్‌ను ఆ జట్టు 6 వికెట్ల తేడాతో చిత్తుచేసి సిరీస్‌ను 1–1తో సమం చేసింది. మొదట బంగ్లా బౌలర్లు పర్యాటక జట్టును 48.4 ఓవర్లలో 198 పరుగులకే కట్టడిచేశారు. నహిద్ రాణా (5/32) తన కెరీర్‌లో రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా షోరిఫుల్ ఇస్లాం (2/32) రాణించాడు.రెండో వన్డేలో బంగ్లా విజయం సొంతగడ్డపై ఓవర్లలో 198 పరుగులకే కట్టడిచేశారు. కివీస్ తరఫున నిక్ కెల్లీ (83) మినహా మిగిలినవారిలో ఒక్క బ్యాటర్ కూడా 20 పరుగుల మార్కును అందుకోలేకపోయారు. స్వల్ప ఛేదనను ఆతిథ్య జట్టు 35.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. తాంజిద్‌హసన్ తమీమ్ (76), నజ్ముల్ హోసేన్ శాంతో (50), తౌహిద్ హృదయ్ (30 నాటౌట్) ఆ జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఇరుజట్ల మధ్య సిరీస్ విజేతను నిర్ణయించే మూడో వన్డే ఈనెల 23న చత్తోగ్రమ్‌లో జరుగుతుంది.

# తిలక్ తడాఖా అజేయ సెంచరీతో చెలరేగిన వర్మ



టైటాన్స్‌పై ముంబయి 99 పరుగులతో గెలుపు
ముంబయి 199/5 గుజరాత్ 100/10

ముంబయి ఇండియన్స్ జూలు విదిల్చింది. గుజరాత్ టైటాన్స్‌పై పంజా విసిరింది. 99 పరుగులతో టైటాన్స్‌పై భారీ విజయం సాధించింది. తిలక్ వర్మ (101 నాటౌట్) అజేయ సెంచరీతో తొలుత 199 పరుగులు చేసిన ముంబయి ఇండియన్స్.. బౌలర్ల విజృంభణతో గుజరాత్ టైటాన్స్‌ను 100 పరుగులకే ఆలౌట్ చేసింది. వరుసగా 4 పరాజయాల తర్వాత ముంబయి ఇండియన్స్ గెలుపు బాట పట్టింది.

అహ్మదాబాద్: తెలుగు తేజం తిలక్ వర్మ (101 నాటౌట్, 45 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) అజేయ సెంచరీతో చెలరేగాడు. పడుతూ లేస్తూ..ఉప్పెనలా విరుచుకుపడిన తిలక్ వర్మ గుజరాత్ టైటాన్స్ బౌలర్లను వేటాడాడు. ఓ దశలో 22 బంతుల్లో 19 పరుగులే చేసిన తిలక్ వర్మ.. 45 బంతుల్లోనే 101 పరుగులతో విశ్వరూపం చూపించాడు. తిలక్ వర్మకు తోడు నమన్ ధిర్ (45, 32 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ముంబయి ఇండియన్స్ తొలుత 199/5 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో గుజరాత్ టైటాన్స్ చేతులెత్తేసింది. బౌలర్లు అశ్వని కుమార్ (4/24), గజాన్‌ఫర్ (2/17), మిచెల్ శాంట్నర్ (2/16) సమిష్టిగా మెరవటంతో టైటాన్స్ 15.5 ఓవర్లలో 100 పరుగులకే కుప్పకూలింది. టైటాన్స్ తరఫున వాషింగ్టన్ సుందర్ (26, 17 బంతుల్లో 5 ఫోర్లు) ఒక్కడే చెప్పుకోదగిన ప్రదర్శన కనబరిచాడు. 99 పరుగుల తేడాతో గెలుపొందిన ముంబయి ఇండియన్స్.. వరుస పరాజయాలకు చెక్ పెడుతూ అదిరే విజయం ఖాతాలో వేసుకుంది. శతక ప్రదర్శన చేసిన తిలక్ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఆరు మ్యాచ్‌ల్లో ముంబయి ఇండియన్స్‌కు ఇది రెండో విజయం కాగా.. గుజరాత్‌కు ఇది మూడో ఓటమి. టైటాన్స్ చతికిలగుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు ఫామ్‌లో ఉండటంతో 200 పరుగుల లక్ష్యం ఊరించింది. కానీ ముంబయి ఇండియన్స్ బౌలర్లు ఇన్నింగ్స్ తొలి బంతి నుంచే వికెట్ల వేట మొదలెట్టారు. ఓపెనర్ సాయి సుదర్శన్ (0) వికెట్‌తో జస్‌ప్రీత్ బుమ్రా వికెట్ల దాహం తీర్చుకుని ముంబయికి అదిరే ఆరంభం అందించాడు. జోశ్ బట్లర్ (5), శుభ్‌మన్ గిల్ (14) నిష్క్రమణతో టైటాన్స్ 40/3తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో వాషింగ్టన్ సుందర్ (26) ఒక్కడే కాసేపు బౌలర్లను ప్రతిఘటించాడు. గ్లెన్ ఫిలిప్స్ (6), రాహుల్ తెవాటియ (8), రషీద్ ఖాన్ (4), మహ్మద్ సిరాజ్ (0) తేలిపోయారు. షారుక్ ఖాన్ (17, 13 బంతుల్లో 1 సిక్స్, 1 ఫోర్) ఓటమి అంతరం కుదించాడు. ముంబయి ఇండియన్స్ పేసర్ అశ్విని కుమార్ నాలుగు వికెట్లు పడగొట్టగా... స్పిన్నర్లు మిచెల్ శాంట్నర్, గజాన్‌ఫర్‌లు మరో నాలుగు వికెట్లు కూల్చారు. దీంతో 15.5 ఓవర్లలో 100 పరుగులకే టైటాన్స్ కథ ముగిసింది.శతక్కొట్టిన తిలక్‌తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్‌కు ఆరంభం కలిసి రాలేదు. 44/3తో పవర్‌ప్లేలో ఆ జట్టు ఇబ్బంది పడింది. ఓపెనర్లు డానీశ్ మాలెవర్(2), క్వింటన్ డికాక్ (13) సహా సూర్య కుమార్ యాదవ్ (15) స్వల్ప స్కోరుకే నిష్క్రమించారు. ఈ స్థితిలో నమన్ ధిర్ (45), తిలక్ వర్మ (101 నాటౌట్) నాల్గో వికెట్‌కు 40 బంతుల్లో 52 పరుగులు జోడించారు. తిలక్ వర్మ పరుగుల వేటలో తడబాటుకు గురయ్యాడు. ఎదుర్కొన్న తొలి 22 బంతుల్లో 19 పరుగులే చేశాడు. కానీ ఇన్నింగ్స్ నడుమ విరామం తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను మార్చివేసింది.

# శ్రీలంక టీ20 కెప్టెన్ దాసున్ శనకపై నిషేధం..



హైదరాబాద్ : పాకిస్తాన్ సూపర్ లీగ్ ను మధ్యలోనే వదిలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు వెళ్లిన శ్రీలంక టీ20 కెప్టెన్ దాసున్ శనకపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కఠిన చర్యలు తీసుకుంది. ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినందుకు అతడిపై ఏడాది పాటు పీఎస్‌ఎల్‌లో ఆడకుండా నిషేధం విధించింది. దీనితో 2027లో జరిగే పీఎస్‌ఎల్ 12వ సీజన్‌లో శనక ఆడే అవకాశం లేకుండా పోయింది. పీఎస్‌ఎల్ 2026 సీజన్‌లో లాహోర్ ఖలందర్స్ తరఫున శనక ఆడుతున్నాడు. ఇదే సమయంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ జట్టులోని సామ్ కరన్ గాయం కారణంగా తప్పుకోవడంతో, అతడి స్థానంలో రూ.2 కోట్లకు శనకను జట్టులోకి తీసుకుంది. దీంతో శనక పీఎస్‌ఎల్ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేసుకుని ఐపీఎల్ లో చేరాడు. ఇటీవల ఇదే తరహాలో జింబాబ్వే పేసర్ బ్లెస్సిం గ్ ముజరబానీపై కూడా ఐపీఎల్ కోసం పీఎస్‌ఎల్‌ను వదిలేశాడనే కారణంతో పీసీబీ రెండేళ్ల నిషేధం విధించడం గమనార్హం.

# ఏజీఎం నిర్వహించండి మాజీ అధ్యక్షుడు అర్షద్ అయూబ్



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అదుపు తప్పిన వ్యవస్థను గాడిలో పెట్టేందుకు వార్షిక సర్వ సభ్య సమావేశం (ఏజీఎం) నిర్వహించాలని ఆ సంస్థ మాజీ అధ్యక్షుడు అర్షద్ అయూబ్, మాజీ కార్యదర్శులు టి. శేషు నారాయణ, కె. జాన్ మనోజ్‌లు కోరారు. ఇటీవల హెచ్‌సీఏలో క్రికెట్ నిర్వహణ, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వటం లేదని మాజీ ఆఫీస్‌బేరర్లు ఆవేదన వ్యక్తం చేశారు. 'హెచ్‌సీఏలో నిబంధనలను గాలికొదిలేయటం చూస్తే ఎంతో బాధగా ఉంది. రూల్స్‌ను పాటించకుండా సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారు. ఈ క్రమంలో క్రికెట్ నష్టపోతుంది. నిబంధనలు పాటించటంపై అడ్మినిస్ట్రేటర్లకు కనీస ధ్యాస లేదు. సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేయకుండా సీజన్‌ను ఎలా ఆరంభిస్తారు? సెలక్టర్లు లేకుండా రాష్ట్ర జట్లను ఏ విధంగా ఎంపిక చేస్తారు?గత సీజన్‌లో సీజన్ మొదలయ్యాక సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు? మ్యాచ్‌లు చూడకుండా జట్లను ఎలా ఎంపిక చేస్తారు. సెలక్షన్ కమిటీ నియామకంపై హెచ్‌సీఏ రాజ్యాంగంలో స్పష్టమైన రూల్స్ ఉన్నాయి. సెలక్షన్ కమిటీ, స్టాండింగ్ కమిటీ సహా టీపీఎల్ వంటి లీగ్‌ల నిర్వహణ నిర్ణయాలను వార్షిక సర్వ సభ్య సమావేశంలోనే తీసుకోవాలి. క్రికెట్, క్రికెటర్లు నష్టపోకుండా ఇప్పుడైనా ఏజీఎం నిర్వహించి.. హెచ్‌సీఏను గాడిలో పెట్టాలని కార్యదర్శి జీవన్‌రెడ్డిని కోరుతున్నాను' అని అర్షద్ అయూబ్ అన్నాడు.

# హ్యాట్రిక్ కొడతారా?

సన్ రైజర్స్ హైదరాబాద్‌ది దూకు దుకు కొలమానాలు లేని విధ్వంసక శైలి. ప్రణాళికబద్ధమైన వ్యూహంతో ముందుకెళ్లే జట్టు ఢిల్లీ క్యాపిటల్స్. ఉప్పల్ స్టేడియంలో ఈ రెండు జట్లు ఢీకొట్టేందుకు సై అంటున్నాయి. వరుస విజయాల ఊపు మీదున్న సన్‌రైజర్స్ హ్యాట్రిక్‌పై కన్నేసింది. సన్‌రైజర్స్ విశ్వరూపం ముంగిట ఢిల్లీ క్యాపిటల్స్ నిలబడగలదా? ఆసక్తికరం. సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ విజయ ఫార్ములా పూర్తి భిన్నం. కానీ ఫలితాల సాధనలో ఇరు జట్ల ప్రయాణం ఒకేలా సాగుతోంది. సన్‌రైజర్స్ ఆరు మ్యాచ్‌ల్లో మూడింట విజయాలు సాధించగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఐదు మ్యాచ్‌ల్లో మూడు విజయాలు ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్19 లీగ్ దశ ద్వితీయార్థంలోకి అడుగు పెడుతుండగా.. బ్యాట్‌తో,బంతితో గాడిలో పడేందుకు జట్లు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా యి. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ నేడు ఉప్పల్ స్టేడి యంలో బరిలోకి దిగుతున్నాయి. ఈ రెండు తలపడిన చివరి ఐదు మ్యాచ్‌ల్లో చెరో రెండు విజయాలు సాధించగా, ఓ మ్యాచ్ లో ఫలితం తేలలేదు. సన్‌రైజర్స్‌కు ఎదురుందా? సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్ తడబడుతూనే అలవోకగా 200 ప్లస్ స్కోర్లు నిలకడగా సాధి స్తోంది. అభిషేక్ శర్మ దంచికొడుతుండగా, ట్రావిశ్ హెడ్ తనదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డాడు. ఇషాన్ కిషన్ గొప్పగా ఆడుతున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ ఈ సీజన్‌లో సరికొత్త బాధ్యతల్లో కనిపిస్తున్నాడు. విధ్వంసక బ్యాటింగ్‌కు చిరునామా క్లాసెన్.. కానీ ఈ సీజన్‌లో బాధ్యతాయుతంగా రాణిస్తున్నాడు. టాప్ ఆర్డర్ కుప్పకూలినా.. విలువైన భాగస్వామ్యాలు నిర్మిస్తూ జట్టును నడిపిస్తున్నాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో 47.16 సగటుతో క్లాసెన్ 283 పరుగులు చేశాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అద్భుతంగా రాణిస్తున్నాడు.



# వుదయం సినిమా

MOVIE TIME

## 'CASTE' మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్



## 'ఎన్టీఆర్‌నీల్' ప్రపంచ వ్యాప్తంగా జూన్ 11,2027న గ్రాండ్ రిలీజ్

### మే20, 2026న ఫస్ట్ గ్లింప్స్



## రామ్ చరణ్, బుచ్చి బాబు సానా 'పెద్ది' 6 రోజుల్లో పూర్తి కానున్న షూటింగ్



## మే 1న 'రాక్షసపురం' చిత్రాన్ని విడుదల చేస్తాం







## 'గేదెల రాజు' సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది







## మే 1న 'ఓ తండ్రి కథ' మూవీ

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.